ద్రౌపదిపోగా వాడు అటులే అడిగెను. ఆమె స్వామిచెప్పినటులే చెప్పెను. వాడు తలవంచెను.

దుర్యోధనుని భార్య భానుమతి. దూర్వాసుడు రాగా ఆమె ఉపచరించెను. ఏమికావలయునని దూర్వాసుడడుగగా భర్త మిగుల ప్రీతిగ నుండవలయు ననెను. దూర్వాసుడు ఒకతైలమునిచ్చి దీనిని నీభర్తకు తలంటుము. మోహముగ నుండును. ఈ తైలము యీప్రక్కను ఆప్రక్కను పడరాదు. ఇది అమోఘము. ఒకబొట్టు క్రిందపడె నేని పాతాళమునకు భేదించుకొని పోవును.ఎవరితలలో పడ్డిన వారికి నీపై ఆశ కలుగును అనెను. ఆమె దుర్యోధనునికి అంటగా ఒకబొట్టు క్రిందపడెను అదిపాతాళమునకు పోయెను. అచట ఎనమండ్రుగురు నాగు లుండిరి.వాసుకిమహాసర్పము. వానితో చేరిన వారు యేడ్గురు. వారితలలో అనూనెబొట్టు పడెను. ఆ మార్గముగ వచ్చి ఆ యెనమం డ్రును భానుమతిని యీడ్వనారంభించిరి. దుర్యోధనునికి భయము. వారిని వేడుకొనెను. వారు వినలేదు. అందరును యీడ్వనారంభించిన నెటుల ఒక్కొకరును ఒక్కొకదిన ము రండి యనెను. ఆనాడు తక్షకుని వంతుగ నుండెను. ఆసంగతి స్వామికి దుర్యోధ నునికి భానుమతికిని తెలియును. ద్రౌపది ఆసంగతిని చెప్పగా వాడు తలవంచెను. ఊరి కిపోదమని తోచెను. చీమమొదలు బ్రహ్మలోకవరకు సకలప్రాణులలో నుండువాడు స్వామి. అతనికి అరహస్యము తెలియదా.

అటుల దుర్యోధనుని భంగపరచెను. దుర్యోధనుడు సంగతి శకునితో చెప్పకొ నలేదు. మామా మొదటిసారి వచ్చిపోయి రెండవసారి వచ్చెనే అది పాంచాలికాదు. కృష్ణుని అనుగ్రహమున వచ్చిన లక్ష్మియే.మామా యెపుడు యుద్ధమునకు పోవుట. శ- ఓరీ పాండవులను జయించుటకు దేవతల వలనైన అగునా. కృష్ణుడొకడున్నాడే. దు- మామా మనవలనకాదా. శ- యుద్ధమునకుముందు భీముడు గదను పట్టుకొని నిలిచి యుండిన చూచుటకు యమునివలన అగునా. వెర్రివాడా. సంగతి నెరుగవా. జరాసం ధుని హిడింబాసురుని బకాసురుని చంపెను. బాణములువేసి చంపెనా. గదతో చంపె ను. అట్టివాడు గదనుమోపి ఒక్కసారి చూచిన నెవరు సహింతురు. దు- మామా వారిని జయించుటకు లేదా. వారిని పట్టుటకు రేమియోచన. భీముని చూచుటకే భయముగ నుండిన నిక ఆయర్జునిని నెటుల చంపనగును.శ- దుర్యోధనా నీవు లెమ్ము, ఆనూర్గురిని అడవికి పంపెదను. సులభమైన ఉపాయము ఉన్నది. ఒక కాసైన శెలవు లేదు. దు- మామా అదేమి ఉపాయము. శ- ధర్మరాజుకు జూదమాడుటలో మిగుల పిచ్చికలదు. ఒకమాట చెప్పినయెడల వచ్చును. నేను పిలిచెదను. ఈపదునాలుగు లోక ములలోను నావలె ఆడువాడు లేడు. ఆమాటలో సర్వస్వమును గ్రహించెదను పరదే శులనుగచేసి అడవికి పంపెదను. దు- మామా పాండవులను పంపుటకు మార్గమేర్పడె

పోయినయెడల వాడు పోవును ప్రాణముతో నుండడు. దు– మామా మంచియోచన.
తగుయేర్పాటుచేసిన బాగుగ నుండునే. శ– దుర్యోధనా ఇది మీతండ్రికి యిష్టముగ
నుండదు. శకునే యిటులచేయనగునా వారును బిడ్డలేకద అనును. నీతండ్రినడిగి ఉత్తరు
వు పొందినయెడల అటుల చేసెదను. దు– మీరును రండి. (ఇరువురును పోయి ధృతరా
ష్ట్రునికి నమస్కరించిరి )

ధృ– ఎవరు. దు– నేనే. ధృ– ఇంకను నెవరు వచ్చిరి శ– నేనే శకుని. ధృ–
ఎచ్చటికి వచ్చితిరి. దు– తండ్రీ నాకు అనుమతి నీయుడు. ధృ– ఎందుకు. దు– నిప్పులో
పడెదను. లేక విషము త్రాగెదను. లేక నీళ్ళలో దూకెదను. ధృ– ఎందుకురా. దు–
యాగమునకు పోతినికదా, ఏమి వైభవము అదియేమి పాంచాలి. దానిమాటలు నగవు
లేమి. నేను బ్రతుకను. ధృ– నీకేమిరా. (తనసంగతి చెప్పుకొనుటకు సిగ్గు అసంగతి
చెప్పక) తండ్రీ నేను పోతిని. సరస్సుండుచోటును లేనియటులను లేనిచోటును ఉండు
నటులను తోచెను. నీట పడితిని. అందరు నవ్విరి. ధృ– వేడుకవ్యాపారము అందరు
నవ్వరా. దు– అందరు నవ్వినది తోచలేదు. భీముడు చూచి బాగుగ నవ్వెను. వానితో
డ అర్జునుడు నవ్వెను. నోరుమూసి నవ్వరాదా గట్టిగనవ్విరి. అదిపోనిమ్మనిన పాంచాలి
నవ్వెను. వారింటి పరచారకులు నాకు పొడివస్త్రము లిచ్చిరి.సహించను. ధృ– ఓరీ మనకు
లేని యైశ్వర్యమా.దు–ఆమాట విడిచిపెట్టుము.కుబేరునికి యమునికి వరుణునికి ఇంద్రునికి
ఆయైశ్వర్యములేదు.ధర్మపుత్రుని ఐశ్వర్యము చూచితిని.అదిమొదలు నాకేమియును నిదుర
పట్టలేదు. తగుయేర్పాటు చేయుము. లేకున్న బ్రతుకను.(ధృతరాష్ట్రుడు అనేక నీతులు
చెప్పినను వానికి రుచించలేదు.) దు– తండ్రీ నేను కొంచము వివేకదృష్ట్యా పోనిమ్ము
పోనిమ్మని చూచితిని. నాకది సరిపడలేదు.కన్నులుండిన మీరటుల చెప్పరు.ధృ– అదియే
మి.దు–నాదేహము మిగుల శుష్కించెను.మీరు చూచిన సహింతురా. దానికి ఒక పరి
హారమొనర్చిరయే భుజించవలయునని తలతురు.నాదేహముయొక్క రంగు మారిపోయినది.
అన్నాహారములు లేవు. ధృ– మనము చెరుపజూచినను వారు వృద్ధికి వచ్చిరి. స్వామియి
చ్చినభాగ్యము. వారికి చెడుపుతలచిన నీసర్వముపోయి కడపటచత్తువు. ఆయైశ్వర్యమును
జూచి దుఃఖింపకుము. నీయున్న దేకదభాగ్యము. అటులచెప్పి సంతోషించరాదా. వారు
అజాతశత్రులు. సర్వప్రాణులకు మిత్రులు. వారికి ద్రోహము తలపరాదు. దు– తోడ
బుట్టినవారా. మాతండ్రియును వారితండ్రియును వేరుకదా. ధృ– తాత ఒకడేకద.
దాని చూచుకొమ్ము. ధృతరాష్ట్రుడిటుల చెప్పినను వానికి యెక్కలేదు. తండ్రీ దీనికి
ఉపాయము చెప్పెదవా లేకున్న యేయుపాయముచేతనైనను మరణమునకు యత్నిం
చెద ననెను. ధృతరాష్ట్రుడు కానిమ్మనెను. నిజము మీరుచూచిన తెలియును అని
శకుని చెప్పెను. హాటము చేయుచున్నాడు. అటులైన వారిని సరిపరచుటకును వారి
యైశ్వర్యమును గ్రహించుటకును సాధ్యమగునా అని ధృతరాష్ట్రుడడుగగా ఒకవిమ

మము. యుద్ధము వలదు. జూదమాడి కొంచెకొంచెముగ గ్రహించి, ఊరువెడల గొట్టె దము. బావగారూ మీరు సమ్మతించిన ఒక నిమిషమున పనియగును అని శకుని చెప్పెను. సరి బాగుగ నేర్పాటు చేయుము. మధ్యలో విడచిన బాగుగ నుండదు అంతయూచేసి ముగింపుము అని ధృతరాష్ట్రుడనెను. నూతనసభాగృహప్రవేశమని యుక్తిపన్నిరి. వారిని రప్పించవలయుననిన జాబువ్రాసినరారు. దూతను బంపినను రారు వారికి కావలసినవారిని విదురుని బంపుద మనుకొనిరి. జూదమాడి ఐశ్వర్యమును గ్రహించి పంపలేరు. వారికి భగవదనుగ్రహమున్నది వారికి కొరత యుండదు వారియెడ అట్టి యత్నము చేసినయెడల వారిని హింసించదు. తిరుగును అని విదురుడు చెప్పెను. భగవన్మాయ. వారు వినలేదు. విదురా! నీవుపోయి వారిని పిలుచుకొని రావలసినదేయని ధృతరాష్ట్రుడనెను. దివ్యరథము లోకూర్చుండి ఇంద్రప్రస్థము చేరిరి. పాండవపక్షపాతి విదురుడు. ఆయన పోగనే ఆర్ఘ్య పాద్యాద్యుపచారములు చేసి యెచ్చటికి వచ్చితిరనిరి. మీ పెద్దతండ్రియు మా అన్నయు చెప్పుమనిరి. పుత్రుడు సభనేర్పరచెను. నీవువచ్చి చూడవలయును. అనేకముగ నీసభవ లెనే యుండును తమ్ములతోను పాంచాలితోను రండి అని చెప్పెను అని విదురుడు చెప్పగా ఇంతేకదా వేరు విశేషమేమియును లేదుకదా యని ధర్మపుత్రుడనెను. విదు రుడు భాగవతోత్తముడు. పాండవపక్షపాతిగాన ఒకమాట. నేనుచెప్పితినని చెప్పకు డు. జూదమాడి చెరుప జూచుచున్నారు. నావలనైనంత చెప్పిచూచితిని వినలేదు. అన్న గురువు. పెద్దవాడు పిలిచి రమ్మనెను. ఎటుల రాకుందును అనెను. ఏన నేమిచేయు దుమని ధర్మపుత్రుడడుగగా అతడు రమ్మనగా రావలదందునా రమ్మందునా. నీవు తెలిసినవాడవు యోచింపుమని విదురుడు అనెను. సరి భయపడి రాననుట మంచిదికాదని వచ్చెద మనిరి. వలదని కుంతి చెప్పెను. నేను వచ్చినది వానికి ముఖ్యక్రోధము. మిమ్ము కాదు నన్ను అవమానింపుటకు కోరెను. పోవలదని పాంచాలి చెప్పెను. పెద్దబ్బ [illegible] బ్బలు చెప్పిరి. దాయాది రానవరాదు భగవత్సంకల్పము ఊరకుండుమని పోయిరి. వీరికని యేర్పరచినచోట దిగిరి. అందరు వచ్చిరి. ఒక స్వామి మాత్రము రాలేదు. వారుండిన యెట్టికార్యము జరుగదు. ఈకార్యము జరిగియే తీరవలయునని స్వామి సంకల్పము. జూదము జరుగవలయును పాండవులకు వనవాసము కలుగవలయును. అనేక దేవకార్య ములు జరుగవలయునని స్వామి సంకల్పము. మరునాడు నూతన గృహప్రవేశమాయెను.

---

## (28) ద్రౌపదీ వస్త్రాపహరణము.

---

విదురుడు నూతనసభాప్రవేశమునకు పాండవులను పిలువగా ధర్మపుత్రుడు విధి బలమని నమ్మి వచ్చిచేరెను. అమరునాడే నూతనసభాప్రవేశము. భీష్మద్రోణులు మొదలు గువారుండగా ఆసభకు ధర్మజాజ భీమార్జున నకులసహదేవులు వచ్చిరి, పితు [illegible]

మునుపే దుష్టచతుష్టయము (దుర్యోధన దుశ్శాసన కర్ణ శకునులు) వాకిట నిలిచియుండిరి. అలంకృత శిరశ్ఛేదముపలె (అనగా గావు యిచ్చుటకుముందు ప్రాణికి స్నానముచేయించి నూతనవస్త్రముగట్టి పుష్పహారము వేయుదురు. అటుల) నేడు జూదమాడి వీరి సర్వస్వమును గ్రహింపబోవుచున్నామని రావలయును రావలయు నని పిలుచుకొని పోయిరి. వీరు యేనాడు చేరిరో ఆనాడు వీరికని యేర్పరచియుంచిన స్థలమున నుండి మరునాడు సభకు పోయిరి. వారు పిలుచుకొని పోగా సభలో ప్రవేశించిరి. నిండినసభ తగుఆసనములలో కూర్చుండబెట్టిరి. ప్రవేశమహోత్సవకార్య మాయెను. భోజనము లాయెను. అందరు కూర్చుండియుండగా ధర్మపుత్రా వేడుకగా ఒక ఆట వేయుదమా అని శకుని అనెను. ఇదేమి పెద్దలుండు సభ, జూదమాడుదమా యని అంత తెగించియడుగుచున్నావు అని ధర్మపుత్రుడు అనవలసియుండెను. భగవత్సంకల్పముచేత శకుని అడుగగనే శకుని యింతకంటెను పనియేమున్నదనెను. సంకేతమున నేర్పరచియుంచిన కాయలను తెచ్చిపెట్టి ఆడవచ్చునా అనిరి. అవశ్యముగ ఆడవలయునా యని ధర్మపుత్రుడనగా అది అందరికి సమ్మతమైనకార్యము. యుధిష్ఠిరా సభ మిగుల అందముగ నున్నది. అందరును చూచుచున్నారు అని శకుని అనెను. శకునీ నేను వచ్చినపుడు ఉత్సవమునకని వచ్చితిని. నీవు ఆటకుపిలుచుచున్నావు రానని ధర్మపుత్రుడనెను. మిగుల సంతోషసమయమని శకునిచెప్పగా రానినయెడల ఆడుటకు రాదనియు ధనములేదనియు అర్థమగునని ధర్మపుత్రుడు సమ్మతించెను. దుర్యోధనునికి బ్రహ్మానందము. మామా సరి. వీరితో యుద్ధము చేయుట అసాధ్యము. జూదమాడుటకు తెలియదు. ప్రియముమాత్రము అధికము జూదమాడుటయందు నావంటివాడుండడని అంటివే మిగులసరి అని దుర్యోధను డనెను. స్వల్పముగ పందెము పెట్టినయెడల సరికాదు రెండుగంటలలోపల సర్వస్వహరణము కావలయును. ఒక ఆటలోపల భూములును ధనాగారములలోనుండు సర్వధనములును కావలయును అని శకుని చెప్పగా ఆడువాడవు నీవు. ఎటుల పందెము పెట్టుమనిన అటుల పెట్టెదను. దాసదాసీజనులను సర్వస్వమును పెట్టెదను. ఐతే అన్నియును వారిది హరించవలయును అటులైన యిచ్చెదనని దుర్యోధను డనెను. అంతధైర్యము లేకుండిన చెప్పుదు నా ఆడగలవాడ నేగాని నాకు ధనములేదు, నీకు ప్రతినిధిగా ఆడెదను. నామాట వినుము. అడుగడుగునకు సందేహింపకుము మామా జాగ్రత యనకుము నీవు అధికముగ పెట్టుము. దానికి సరిగా వానిని పెట్టుచునెదను. వాని సర్వస్వముహరించి వాని అడవికి పంపెదను అని శకుని చెప్పగా దుర్యోధనునికి పరమసంతోషము కలిగెను. మామా కాయలు యెత్తుమనెను. ఆసావా రెడు. పందెము పెట్టువారెవరని ధర్మరాజనగా, యుధిష్ఠిరా పందెము పెట్టునది నేను. నాకొరకు ఆడునది మామ అని దుర్యోధను డనెను. భగవత్ప్రేరణచేత సరి నీవాడిననేమి అతడాడిననేమి. న్యాయముగ ఆడి పందెము పెట్టవలయునని ధర్మరా జనెను. దుర్యోధనునితో చేరిన

అసత్తులకు సంతోషము. భీష్మ ద్రోణ అశ్వత్థామాదులు ఆహా యేమిరాజసూయయాగ
ము మనమందరమును తోడనుండి యనుభవించితిమే అంతయు పోవుకాలము వచ్చెనే
కృష్ణుడు సమీపముననుండ్డి యాగము జరిపెను. ఇపుడు లేక అల్లాడుచటులున్న దేయని
దుఃఖించిరి. వలదని చెప్పుటకు లేదేయని సాధువులు చింతించిరి. ధర్మరాజు తత్వజ్ఞాని.
శకుని జూదమాడుటలో సకలమర్మములు తెలిసినవాడు. ఏమి పందెము పెట్టెదవని
ధర్మరాజనెను. ధర్మపుత్రా నాయొక్క సకల రత్నరాసులను ఉంచెదననగా నేనును
అటులేచేసెదనని ధర్మరాజనెను. శకుని జయమని వేయగా భగవత్సంకల్పము యెటుల
పడవలయునో అటులపడెను. దుర్యోధనా నీసొత్తుపెట్టితిని వానిది హరించితిని నీతో
చేరినదని శకుని చెప్పెను. వారికి ఆనందబాష్పములు వీరికి కన్నీరు. ఆహా యిట్టి అయో
గ్యకార్యము చేయునా. భగవత్సంకల్పమని దుఃఖించిరి. ఈసొత్తు పోగనే సాక్షాత్
భగవత్ప్రేరణచేత ధర్మపుత్రునికి దుర్బుద్ధిపుట్టెను. లేకుండ్డిన భక్తిమంతుడు భాగవతో
త్తముడు. ఇట్టికార్యము చేయునా. వలదనితోచును. భగవన్మాయ. కాయవేయుమ
నెను. శకుని జయమని వేసెను. ఇటుల ఒక్కొకరాజ్యము పోవుచు వచ్చెను. అనేక
దేశములు రాష్ట్రములు దుర్గములు కోశములు మొదలగునవి పోయెను. ఇది అయోగ్యు
లు చేయవలసినపని. దుర్యోధనుని మహాపరాధినిగ చేయుటకును వనములందు పాండవులు
అనేక కార్యములు చేయుటకును భగవత్ప్రేరణచేత ధర్మపుత్రుడు అనేక రత్నములను
హారములను రథగజతురగపదాతులను, దాసదాసీజనులను పందెముపెట్టెను. మిగుల పరి
తాపకర విషయము. భీష్మ ద్రోణులు దుఃఖించిరి. సాధులు కన్నీరు విడచిరి. దుర్యోధన
దుశ్శాసనాదులకు పరమానందము వారితోచేరినవారు చప్పట్లుకొట్టిరి. తొడలు తట్టిరి.
శకుని అనుచుండెను పాపి (దుర్యోధనుడు) ప్రక్కనకూర్చుండ్డి యిదిపెట్టితిని అదిపె
ట్టితిని అనుచుండెను. కృపగల భీష్మాదులమనసు మిగుల దుఃఖించుచుండెను. భీష్మా
చార్యులు క్షత్రియుడు. ధైర్యమధికము. ఇటుల నడువరాదు జరుగుచున్నదే అని తలచి
రి. ద్రోణాదులు బ్రాహ్మణులు యేడ్చిరి. వారికి నాలుక యెండెను. ఒడలు వడకెను.
ముఖము వాడెను. అయోగ్యులు జయము అనుచుండిరి. సరి యీసొత్తు దుర్యోధనునితో
చేరవది. అని శకుని అనగా ఔనని ధర్మపుత్రుడనెను. అర్ధముపావలిక భాగము అయి
పోయినది. తండ్రిసంపాదించిన సొత్తునుపుత్రుడు పాడుచేయును. నూరురూపాయలు
తీసికొని వేయిరూపాయలు తీసికొంటినని పత్రము వ్రాసియిచ్చును. వానికి దుఃఖముండ
దు. కొంచెకొంచెముగ చేర్చినవానికే దుఃఖముండును. ధర్మరాజు పందెముపెట్టుచు
రాగా కష్టపడ్డిసంపాదించినవారైనను భీమార్జునసకులసహదేవులు యోగ్యులగుటచేత
అన్న తండ్రిసముడు బుద్ధిమంతుడు. పరమభక్తిమంతుడు. ఇటుల కాలము వచ్చెను.
తెలియదా. భగవత్సంకల్పము. సొత్తులు వచ్చినపుడు యెవరి వద్దికి వచ్చెను అనుకొనిరి.
ధృతరాష్ట్రుడు కూర్చుండ్డియుండెను. విదురుడు ప్రక్కనుండెను. విదురా యేమిపెట్టె

రని ధృతరాష్ట్రుడడుగగా విదురుడు సంగతి చెప్పుచుండెను. ధృతరాష్ట్రుడు యిగిలించెను. శకుని ధర్మపుత్రుని సంపత్తును హరించుచు వచ్చెను. ధర్మపుత్రుని యైశ్వర్యము కుబేరునిసంపదతో సమమైనది. ఇరువురి యైశ్వర్యమును త్రాసుననుంచి తూచవచ్చును. అట్టియైశ్వర్యమంతయును పోయెను. దైవము యిచ్చునపుడు త్వరత్వరగ యిచ్చును. ఇపుడు అటులే పోయెను. అని భీష్మద్రోణాదులు తలచిరి. సంపత్తు శుక్లపక్ష కృష్ణపక్షములవంటిది. కావున సంపత్తునుజూచి సంతోషించరాదు. విపత్తునుజూచి దుఃఖించరాదు. పాండవులకు కడవరకును భగవద్భక్తి యుండెను. వారికదియే సంపద. దుర్యోధనునికి భగవంతుని చింతయే లేదు. అదియే విపత్తు. ఇంకను ఎంతయున్నదని చూచుచుండిరి. మును వలదని విదురుడు చెప్పియుండెను. పాంచాలియును చెప్పియుండెను. వారుచెప్పినమాట వినక వచ్చితిని. అని యిపుడు ధర్మపుత్రునికి తోచెను. కుంతిచెప్పెనే వినక పోయితినే. నాసర్వస్వమును పోయెనే. ఒక బంగారు వెండి పదార్థము రత్నములు లేకపోయెను. ఒకరైనను దాసదాసీజనులు లేరు యని చింతించెను. లోకములో భార్యబుద్ధిశాలియైయుండిన భర్త ఆమె చెప్పినమాట వినవలయును. ఆమె తోడనుండి సుఖదుఃఖములను అనుభవించునదికదా. సకల అవస్థలను అనుసరించునదికదా. మనుజునికి ప్రాణముభార్య. భార్యకు మించిన వస్తువులేదు. మహాసాధ్వియైన అట్టిభార్యమాట వినకపోయితినే. మరియు ఆటకు యేమిపెట్టెదవనిన యేమిపెట్టుదును అని ధర్మపుత్రుడు చింతించుచుండెను. కృష్ణా యిటుల నాకొక దుర్బుద్ధి పుట్టినదాయెనా అని చింతించుచుండగా యికనేమున్నదని శకుని అనెను. ఏమియు లేదని పోరాదా వచ్చినవేళ బాగుగ నుండలేదని తెలపరాదా. శకుని అటులడుగగనే భగవత్సంకల్పము నకులుని రమ్మనిపిలిచి యిదియొక పెద్దసొత్తు. పెట్టెదననెను. మహానుభావుడు పరమసుందరాకృతి మన్మథాకృతి. పరమశూరుడు తలవంచి అడ్డముచెప్పక నిలిచెను. అందరును చూడుడు ఇదియొక అపూర్వవిషయము అని జయమని శకుని పాచిక వేసెను. జయించిరి. దిగ్విజయమునకు పోయినపుడు స్వామికిని చీటి పంపినవాడు అన్నకు అధికారమున్నదని తలచెను. ఓరీ కూర్చుండుమనగా వారు చెప్పినచోట కూర్చుండెను. సహదేవుడు నీతిశాస్త్రమేగాక ధర్మశాస్త్రమునుసహా తెలిసినవాడు. అతనికి పండితుడనిపేరు. ధర్మరాజా అట్టివానినుంచి ఓడిపోయెను. కూర్చుండమనగా కూర్చుండెను. ధర్మపుత్రా యీయాటకు యికనేమున్నదనిరి. ధర్మపుత్రుడు యోచించి యికనేమియు లేదందునా యనుకొని శకుని నాకు సొత్తులేదనను. ఉన్నదనెను. ఏమిఉన్నదనగా అర్జునా రమ్మనెను. అట్టిసొత్తును సమము త్రైలోక్యములోనుండునా. ధర్మపుత్రా వాడు మా సేవకుడైన యెడల మాకు సైన్యము వలసియుండదు. మేము క్షత్రియులము. తరుచుగ యుద్ధములు కలుగుచుండును. యుద్ధమను సముద్రములో అల్లాడుచుందుము. అట్టి మమ్ము అర్జునుడను ఓడవాడు గట్టెక్కించును అని శకుని అనెను. అర్జునునికి విజయుడని పేరు. జయించియే

# భాగవతకథలు—(ద్రౌపదీ వస్త్రాపహరణము.

వచ్చెను. రాజపుత్రుడు. లోకవీరుడు. శూర వీర ధీరుడైన అర్జునుని పందెము పెట్టగా అతడు తలవంచి నిలిచియుండెను. శకుని జయమని వేసి అర్జునా! దుర్యోధనునితో చేరితివా కూర్చుండు మనెను. కృష్ణదేవ గతి ర్మమ అని అర్జునుడు అనుకొనెను కూర్చుండ ననిన అన్నకు అగౌరవము కూర్చుండవలసిన ధర్మము. ఇదియొక కాలమని అర్జునుడు కూర్చుండెను. ఇక నేమున్నదనిరి. భీముని పెట్టినయెడల వాడు వచ్చునో రాడోయని ధర్మరాజుకు భయము. వారు [illegible]వసరించుచుండిరి. భీమా రమ్మనెను. భీముడు గదను చేతనుంచుకొని నిలిచెను. భీముడు యుద్ధమున ఒక్కొకరిని నీవిటులుండుమని నిలుపసమర్థుడు. రథ గజ తురగ పదాతులు బాణములు అతనికి అక్కరలేదు. దేవేంద్రునితో సముడు. మహాబలిష్ఠుడు. నూటిగ చూడక. అతని కనుబొమలు ప్రేలుచుండును. ఎపుడును కోపము. ధర్మరాజు అట్టి భీముని పందెము పెట్టి బలవిషయమున యీభీమసేనునితో సముడు పదునాలుగు లోకములలోను ఉండడు. గదనెత్తి యుద్ధము చేయుటలో మూడులోకములలోను వీనికి సముడు లేడు. అన్నయని ధర్మపాశబద్ధుడై నిలబడుచున్నాడు. అతడు తిరిగినయెడల మిమ్మందరిని ముగించునని ధర్మరాజు అనెను. ఈయాటలో భీమసేనుడు వారివాడైనయెడల లోకము పొర్లినటులే యగునని భీష్మద్రోణ అశ్వత్థామ ప్రభృతులు తలచిరి. శకుని జయమని వేసి భీమసేనా చూచితివా నీయన్న ఓడెనా వారిప్రక్కన కూర్చుండు మనెను. ఇక నేమున్నదని శకుని అనగా ఇక ఒకటి యున్నది. నన్ను పందెము పెట్టుకొనెదను. ఓడిపోయినయెడల వారిప్రక్కన కూర్చుండెదను అని ధర్మరాజనెను. నిన్ను పెట్టుకొనెదవాయని అడగా అతడు ఓడిపోయెను. పెద్దఘోషయేర్పడెను. పాండవులేవురును వారికి దాసులైరి. పాండవులకు ఒక్కటియును లేదు అని కరఘోషము చేసిరి. దుర్యోధనాదుల మనోరథ మీడేరలేదు. భీముడు ఒకనెల భుజించిన వారి సొత్తు అంతయు తగ్గిపోవును. కావున ధర్మపుత్రా యిక నేమున్నదనిరి. ఇక నేమియు లేదు. నలుగురిని పోగొట్టుకొని నన్నును పెట్టుకొంటినే యని ధర్మరాజనెను. పిచ్చివాడా మరచితివా ఇకనునొక సొత్తు ఉన్నదే. దేనిని మరువరాదో దానిని మరచితివి. పాంచాలి యున్నది. దానియదృష్టమే రాజసూయ యాగముల్లో అంతవైభవము జరిగెను. దానిని పెట్టుము ఆడుమని శకుని యనెను. మేరువుర ముచు పోయినటుల దానినిసహా ఓడిపోయినయెడల నానిసహాపోయి కూర్చుండుమనవలెనటులని ధర్మరాజు తలపలేదు. ఆమెను పందెము పెట్టిన నేకదా. దుర్యోధనుడు నశించును. అందుకై స్వామిప్రేరణచేత మామా ఓను. పెట్టెదనని ధర్మరాజనెను. అరవ రును చూచుడు జయమని వేయగా జయము కలిగెను. పాంచాలియు వారి సొ[illegible]ను. భగవత్సంకల్పము. పాండవులు యిటు లగుదురని యెవరైనను తలచిరా. వానిసంకల్పము. బ్రహ్మకైనను తెలియునో తెలియదో. ధర్మపుత్రా యికనేమని శకుని అనగా నేమియును లేదని ధర్మపుత్రుడనెను. అటులైన లేచి యిటుల కూర్చుండుమని [illegible]

అనెను. మిగుల శూరుడు అణచినను దుఃఖము అణగలేదు. కృష్ణా జూదమునకు సమ్మతించరాదు. సమ్మతించితి ననుకొనెను. అన్నా పాంచాలిని యీడ్చుకొని వత్తురు. ఆజ్ఞనీయుడని భీముడనెను. భీమా నిదానింపుము. నిన్ను తెలియదా. స్వామి ఉన్నాడని ధర్మరాజు అనెను. కవికి మిగుల కోపమువచ్చి దుర్యోధనుడనుటకు మారుగ గ్రుడ్డివాని కొడుకని చెప్పెను. ఆగ్రుడ్డివానికొడుకు విదురుని పిలిచి విదురా ఆసేవకురాలిని యీ సభలోకి పిలుచుకొని రమ్మనెను. నన్నేల పిలుచుకొని రమ్మనుచున్నాడు నేను పాండవులతో చేరినవాడను. నాకడుపు మండవలయునని నన్ను పిలుచుకొని రమ్మనుచున్నాడు అనియెంచి, ఏలరా రమ్మనెదవని విదురుడనెను. అది మాపనికత్తె మాయిల్లు ఊడ్వవలయును. అలుకవలయును. మాభృత్యులుండు గుడిసెలలో అదియును ఉండవలయును. అని దుర్యోధనుడనెను. హేసభికులారా సర్వేంద్రియ నియామకుడగుస్వామి వీని వాక్కులోనుండి యెటులజరుగవలయునో అటుల చెప్పించుచున్నాడు. పాంచాలి రాగనే నాయిల్లు అలుకవలెను దానియక్క (లక్ష్మి ఆమెయక్క పెద్దమ్మ) రానిమ్ము అనుచున్నాడు అని విదురుడు అర్థము చెప్పెను. అందుకే రమ్మనుచున్నావాయనెను. పినతండ్రీ ఆదాసిని పిలుచుకొని రమ్మంటిని. వ్యాఖ్యానము చేయవలయునా పిలుచుకొని రావలయునా అని దుర్యోధనుడనెను. ఏలరమ్మనెదవని విదురు డడుగగా వీడు ఓడెనని దుర్యోధను డనెను. ఓడ్డినటులకాదు. యోచించి మాటలాడుము. నేను నీకు పినతండ్రిని. నాకు రాజ్యమున్నదా. విరక్తుడను. ఉండిన నుండెదను. లేకున్న అడవికి పోయెదను. న్యాయము చెప్పెదను. ధర్మరాజు పాంచాలిని పెట్టినే అపుడు తనకు అధికారముండెనా. దానిని ముందుపెట్టెనా. తాను రాజగుటచేత రాజత్వముండుటచేత దానిని ముందుగ రమ్మని పెట్టియుండవలయును. అధికారము లేనికాలములో పెట్టెను. చెల్లదని విదురు డనెను. నిజముగ విదురుడుపోయి రమ్మనవలయునని దుర్యోధనుని తలపుకాదు. విదురుని కడుపుమండవలయునని అటుల చెప్పెను. పినతండ్రీ పోవా కూర్చుండుము వేరొకని యేర్పాటు చేసెదను అని దుర్యోధను డనెను. వలదురా. మిగుల హానిసంభవించును. ధర్మపాశబద్ధులై పాండవులు కూర్చుండి యున్నారు. అది రావలసినపనిలేదు. వీరిలో నొకడు లేచిన అందరిని అంతమొందించును అని విదురుడు చెప్పగా వానికి రుచించలేదు. పిత్తజ్వరముగలవానికి చక్కెరవేసినపాలు సరిపడనటుల పాండవద్వేషమను పిత్తజ్వరముచేత అల్లాడువానికి విదురుని మాటలను చక్కెరతోచేరిన పాలు సరిపడలేదు. కావున విదురునిమాటలు వినక మహాపాపి దుర్యోధనుడు సారథిని పిలిచి ఓరీ పోయి పాంచాలిని పిలుచుకొని రమ్ము అనెను. వాడు యోచించెను. ఓరీ అర్జునుని ధనుసును భీముని గదను చూచి భయపడెదవా. ఆధనుసు గద వేరు. వారు మన భృత్యులు పొమ్మనగా వాడు పోయెను. పాంచాలి స్త్రీలతోడ నుండెను. ఏకవస్త్ర. రజస్వలగా నుండెను. ఆమె ముందే పోరాదని చెప్పియుండెను. ఏమివచ్చునోయని

భయపడుచుండెను. వీని గుర్తు తెలియకుండగాన ఓరీ యిచ్చటికి వచ్చితివిరా యనెను. భృత్యుడు— అమ్మా మాయజమానుడు మిమ్ము తనసభకు పిలుచుకొని రమ్మనెను. పాంచాలి— నేను సభకు రానేలరా. భృ— మీభర్త జూదమాడి ఓడిపోయిరి. పాం— నన్ను పిలుచుకొని రమ్మననేల. భృ— మిమ్ము పందెము పెట్టిరి. పాం— ఏమిరా స్త్రీని పెట్టి ఆడిరా. శ్రీని పెట్టికదా ఆడుదురు. నీవు చదువు తెలియనివాడవు. చెప్పను తెలియక అటుల చెప్పుచున్నావు. స్త్రీ యనకుము. శ్రీ యనుము. ఓరీ నీవు చెప్పుమాట విని నాదేహము గడగడ వడకుచున్నదిరా. అట్టికార్యమును నాభర్త చేసెనా. భార్యను పందెము పెట్టి యెవరైనను ఆడుదురా. యోచించి చెప్పుమురా. భృ— అమ్మా అటుల స్త్రీకిని (ఆడుదానికి) శ్రీకిని (సంపదకు) భేదము తెలియక చెప్పలేను. మొదుట శ్రీని పెట్టిరి. రెండవది సోదరులను మూడవది తన్ను పెట్టి కడపట స్త్రీరత్నమైన మిమ్ము పెట్టిరి. పాం— ఓరీ నన్ను అటుల పెట్టవచ్చునా. భృ— ఆయన మిగుల మంచివాడు. దుర్బుద్ధిపుట్టిపోయెను. పాంచాలి ఆమాటవిని గడగడ వడకెను. (రాజస్త్రీకదా. కొంచెము ధైర్యము తెచ్చుకొని) పాం— ఓరీ నన్ను మొదుట పెట్టి ఓడి పిమ్మట తన్ను పెట్టుకొని ఓడిరా, లేక ముందుతాను ఓడిపోయి పిదపనన్ను పెట్టిరా.) ఈప్రశ్న అడుగగనే వాడు పోయెను. ఎక్కడరాయని దుర్యోధను డడిగెను. వాడు పాంచాలి సందేహమును చెప్పగా యీ సంగతి నడిగెనాయని దుర్యోధనుడు గర్జించెను. వాడు పోయి ఆసంగతి పాంచాలి కెరిగించెను. పాం— అహా నాభర్త లేవుకును ఉండగా యింత తెగించి పిలుచుకొని రమ్మనెనా. నాభర్తల చెవిలో పడెనా. భృ— బాగుగ పడెను. పాం— వినియును సహించి యుండిరా. భృ— ఊరకున్నారు. పాం— సరి దుర్యోధనుడు చెప్పెను. వారు నోరు మూసికొని యున్నారు. ఓరీ ఆసభలో భీష్మాదులున్నారా. భృ— ఉన్నారు. పాం— మీరాజు నన్ను రమ్మనిన అయోగ్యవ్యాపారము వారికిని సమ్మతమేనా. నన్ను ముందు పెట్టెనా. తన్ను ముందు పెట్టెనా. పాంచాలి యిటులడుగగనే భృత్యుడు పోయెను. అదియెచ్చట అని దుర్యోధనుడడుగగా వాడు సంగతిచెప్పెను. ఆమాటను అడి వచ్చి యడుగనిమ్ము. రాజపత్నియు యాగపత్నియు కాదు. ఇపుడు మనయింట దాసి. పోయి రమ్మనుము అని దుర్యోధను డనగా, వాడు పోలేడు. వీడు భీముని చూచి భయపడుచున్నాడని తలచి దుర్యోధనుడు వాని పొమ్మనెను. పాంచాలి చెప్పిపంపిన మాటవలన వీనికి కోపము అధికమాయెను. అన్నియును ఆరయను చిన్నతండ్రివ్యాఖ్యానము చేయుచున్నాడు. అది అడుగుచున్నది.అని దుర్యోధనుడు సింహధ్వనిచేసి భీముని చూచి యీవరుస పోరనితలచి, ఓరీ తండ్రీ దుశ్శాసనా యిటు రమ్ము,మనసారథి భీమునిచూచి భయపడుచున్నాడు. వాడు పోడు. నీవు పోయి దాని కొప్పులో చేయివేసి యీడ్చుకొని రమ్మనెను. వాడును చూచెను. ఏమిరా నీవును భయపడుచున్నావు. పొమ్మని దుర్యోధను డనగా దుశ్శాసనుడు లేచెను, దుర్యోధనునికి కోపముచేత కన్నులెఱ్ఱనై యుండె

ను. దుశ్శాసనా శీఘ్రముగ పిలుచుకొని రమ్ము.అదిరాగనే ఊడ్చుటకు పొరకను అలుకుటకు గోమయమును సిద్ధపరచుము. నిండినసభలో వచ్చుటకు కొంచెము సిగ్గుపడును. ఏవురితో చేరినదానవు. నీకు సభకు వచ్చుటకు సిగ్గేమి అనుమని దుర్యోధనుడు చెప్పెను. కవి దుశ్శాసనుడనుటకు బదులు గాంధారియొక్క రెండవకొడుకనెను. వాడు యముడుగ నుండెను. వాడు అన్నా యిదుగోయని పోయెను. సారథి రాలేదు. బలమైన వారు వత్తురని ద్రౌపది యేడ్చుచుండెను. కృష్ణా యేమియాగము. ఏమియాగపత్నిగ నుంటిని. ఇంత అనర్థమాయెనే. యౌవ్వనమున కాపాడుటకుకదా స్త్రీలు పెండ్లాడుదురు. నేను యేవురిని పెండ్లాడితినే వారు ఓడిపోకున్న ఒక డిటు లనునా. కృష్ణా నీవు తప్ప వేరెవ్వరున్నారు; అని ప్రార్థించుచుండెను. వీడు త్వరితముగ పోయెను. ద్రౌపది వీని యమునివలె వీధిలో చూచెను. యమునినైనను త్రిప్పవచ్చును. వీరు మహాపాపులు. ఒప్పరని కృష్ణయేవగతిర్మమ అనుకొనెను. దుశ్శాసనుడు త్వరితముగ పోయెను. పాంచాలి కూర్చుండి యుండెను. లెమ్ము. ద్రుపదుని కూతురనియును పాండవుల భార్య యనియుతలపకుము. ఇపుడు మాయింటి దాసివైన పాంచాలి యని అనుకొనుము అని దుశ్శాసను డనగా కృష్ణా యని పాంచాలి అనెను. రాజసూయయాగమున పనివాడుగ నుండెనే వాడు వచ్చుననుకొంటివా లెమ్ము. నిన్ను రక్షింప నెవరు రాగలరు. లెమ్ము. అపరదేశులను గట్టుకొని యేమి లాభము. మాయన్న చక్రవర్తి కూర్చుండియున్నాడు వారిని చూడుము.నీభర్తలు జూదమాడి నిన్ను పెట్టి ఓడిపోయిరి. నీవు మాసొత్తు. క్రింద మాచెదవేమి రమ్ము లెమ్ము. పొమ్ము వచ్చి మాతోడ చేరుము. సిగ్గు విడువుము అనుచు సమీపమునకు పోగా పాంచాలి యీమాటలు వినజాలక పోయెను. వీడు మీదపడునని గోచి తాను లేచి నమికి కన్నులు తుడుచుకొని కృష్ణాయని పోయెను.సమీపముననే గాంధారియును ఆమెనూర్పురుకోడండ్రును ఉండిరి. స్త్రీలెల్లరును ఉండుచోటు. స్త్రీలకు స్త్రీయొక్క సంకటము తెలియును కావున అచ్చటికిపోయి చెప్పుటకు స్త్రీలసభకు పరుగెత్తిపోయెను. ఈపాపియును తగుముకొని పోయెను. పాంచాలి సన్న తెరనుయెత్తి తలచూపెను. ఏమే అత్తతో చెప్పుటకు పోయెదవా అని సిగలో చేయి వేసెను. ఆమెసిగ వాడు తాకునట్టి సిగయా. పడియైన సిగ. ఆమె యజమాన పత్నిగాన యాజ్ఞవల్క్యాదులు పుణ్యతీర్థములు తెచ్చి అభిమంత్రించి రాజసూయయాగమున తడిపిరి.అట్టి కొప్పును యీపాపి తాకవగునాయని వైశంపాయనులు అనిరి. పాంచాలి అటులే కొంచెము యీడ్చుకొని అత్తా అసమయము. రజస్వలను ఏకవస్త్రను. కూడదని చెప్పుము మీకొడుకుకు. నామానము పోవుకాలము. నామానభిక్ష నీయవలయును. నేను మీకోడలినిగానా యనెను. ఏలనే నిన్ను పిలుచుకొని రమ్మనిరని గాంధారి యడుగగా జూదమాడిరట, నాపైన యేమికోపమో, మీపెద్దకొడుకు నన్ను సభకు రమ్మనిరట,మీరు వలదని చెప్పుడనెను. భగవత్ప్రేరణచేత యేమో పెద్దమనుష్యుడు

## (29) పాండవప్రవ్రజనము పూర్వభాగము.

పాంచాలికి సమానమైన వస్తువు ఉన్నదా. యోగ్యులలో పాంచాలికి మించిన వస్తువును, అయోగ్యులలో దుర్యోధనునికి మించినవస్తువును లేదు. భగవంతుడు పాండవులభార్యను కాపాడెను. దుర్యోధనాదుల భార్యలకు మానభంగమాయెను అని భీముడు తలపలేదు. కోపము కొంతవరకుండును. హిరణ్యకశ్యపుని సంహారముచేసిన పిమ్మట నృసింహస్వామి ఉగ్రుడైయుండగా బ్రహ్మాదులు మహాలక్ష్మిని పిలిచి స్వామి యొద్దకు పొండని చెప్పిరి. ఇట్టిరూపమును నెన్నడును చూచి యెరుగను నాభర్త కాడని ఆమె భయపడి అనెను. వారు ప్రహ్లాదుని పిలిచి తండ్రీ నీవు పోయిన ఆయన కోపము పోవుననగా అతడుపోయెను. కార్యము జరిగిన పిమ్మటసహా కోపవేగము కొంతసేపు ఉండును. సూర్యుడు అస్తమించినను వేడి కొంతవరకు ఉండును. అటుల భీమునికి కోపముగనుండెను. ఈ మహా పతివ్రతాశిరోమణియగు పాండవుల భార్యకు మానభంగము గావింప తలచిరి. భక్తులని వీరిని స్వామి రక్షించెను లేకున్న నేమగును. ఇపుడు కాకున్నను తగుసమయమున యీపాపిని చంపి రక్తపానము చేసెదను. అని భీముడనెను. విదురుడు సహించలేకపోయెను. సభికులారా ద్రౌపది దాసియా కాదా. సభామధ్యమున నిలుచుచున్నదే. పోవలయునా ఉండవలయునా యోచింపకున్నారు. సంగతి తెలిసినవారు పక్షపాతముతోను అభిమానముతోను చెప్పరాదు. అటులచెప్పిన పాపము. ప్రహ్లాదుని అంగిరసుని పుత్రులగు విరోచన సుధన్వులు నేను గొప్పవాడను నేను గొప్పవాడనని వాదించుకొని సంగతినడుగుటకై ప్రహ్లాదునియొద్దకు పోయిరి. దేవర్షులలో నారదుడు నేనని స్వామిచెప్పెను. ప్రహ్లాదుడనెడి శిష్యుడు యేర్పడుటకుముందు నారదుడు మొదటి భాగవతుడుగనుండెను. ప్రహ్లాదుడు యేర్పడగనే ప్రహ్లాదనారదయని నారదుని రెండవవాని చేసిరి. అట్టిప్రహ్లాదునియొద్దకుపోయి అడిగిరి. విపరీతముగ చెప్పినను నిజము చెప్పకున్నను పాపమని అంగిరసుని పుత్రుడు అనెను. ప్రహ్లాదుడు కశ్యపుని నడిగి తనపుత్రుని నుద్దేశించి నీకంటెను వాడు అధికుడు. నీతండ్రియైన నాకంటెను వానితండ్రి హెచ్చని చెప్పెను. కశ్యపునియొక్క ప్రహ్లాదునియొక్క అనుష్ఠానమిటులున్నది. కావున మీరందరును చూచుచుండియు యేల చెప్పరాదు. న్యాయమా అన్యాయమా యని విదురుడనెను. ఎవరైనను న్యాయము చెప్పుదురని దుర్యోధన దుశ్శాసన శకుని కర్ణులకు యోచన. దుర్యోధన దుశ్శాసనులు దుష్టులు. వీరిస్నేహముచేత మామయగు శకుని చెడెను. కర్ణుడు కుంతీపుత్రుడైనను అయోగ్యసహవాసముచేత వానిమనసు చెడెను. భీష్మాదులు గడగడ వడకిరి. చెప్పవలయునని యున్నదే చెప్పుటకు వీలులేకున్నదే. విదురుడు చెప్పినది నిజమే యని వారు యోచించుచుండిరి. పాపియగు కర్ణుడు ఓంఘానాటకములోవలె పాంచాలి వస్త్రములు గట్టినది. ఆమాటరేల. అద్ది గెల్చితిమి. అది

రమ్మనెను. వీడు పిలుచుచున్నాడు. సభకు పోయిరమ్మే చెప్పకొనరాదా. అని గాంధారి అనెను. వీడు తోడనే ఆమెకొప్పుపట్టుకొని సభకు యీడ్చుకొని పోయెను. అబల. వాడు యీడ్వగా అవయవములను మూసికొనెను. శరీరమును ముడుచుకొనెను.ఎలదురా అసమయమురా అనెను. నీవు రజస్వలయో యేకవస్త్రయో లేక విగత వస్త్రయో అన్న యెటుల అనుభవించవలయునో అటుల అనుభవించవచ్చును.అని దుశ్శాసను డనెను. ఆమెను వాడు సభలో నిలుపగనే అందరును హాయని యేడ్చిరి. దుర్యోధన దుశ్శాసన శకుని కర్ణులు నలుగురును బలేయనిరి.పాంచాలి తలవంచి నిలిచెను.ఓసీ తలను యెత్తుము. అన్న ప్రభువు. అతని జూడుము. అదిగో చూడుము. యేవురు పరదేశులు. ఒకడు చాలడని యేవురిని పెండ్లాడితివే అని దుశ్శాసనుడు తలపట్టి యీడ్చెను.పాంచాలీ! తలనుయెత్తుమనుచున్నాడే చూడరాదా. ఇదిగో (తొడనుచూపి) కూర్చుండుము. వీరిటుల జూదమాడి ఓడి నాభృత్యులైరి. వారికేమి యిల్లుఉన్నదా ధనముఉన్నదా. పరదేశులు దొంగలించినవారివలె మిణుకరించుచున్నారు అని దుర్యోధను డనెను. ఏమే అన్న అని నమాట వింటివా, కూర్చుండుమని దుశ్శాసను డనెను. పాంచాలియొక్క వస్త్రము కొంచెము తొలగెను. భీముడు ఆమెను అన్నను చూచెను. నీవలనకదా యిటులాయెనని క్రోధముతో చూచెను. భీముడు గదనెత్తుకొని లేచి యీసభలో నొకపర్యాయము త్రిప్పెను. దుర్యోధన దుశ్శాసనులును సభ్యులును గడగడ వడకిరి. తొడను చూపినందున దుర్యోధన దుశ్శాసనులను మోదజూచెను. ధర్మరాజు చూచుచుండెను. ఇదివరకు ధర్మపారబద్ధుడై కూర్చుండియుండెనే పాంచాలివచ్చి ఊడ్చునని విదురుడు చెప్పెనే వీడే వచ్చి ఊడ్చునటులున్నదే అని పరుగెత్తివచ్చి భీముని చేతులు పట్టుకొని నాయనా నేనుచేసినది పొరపాటు. ఇంతసేపు నిదానించితివి. పోయిన సొత్తులంతయును మరల వచ్చును. సత్యము రాము ఎందరో భర్తలైరి. ఇది భార్యకాదు. శాంతము అను భార్యను కాపాడినయెడల యీభార్యను భగవంతుడు కాపాడును. ఎట్టివారికైనను శాంతము లేక సౌఖ్యములేదు. అదియే మనయొక్క స్వంతభార్య అని ధర్మరాజు చెప్పెను అన్నా మీకొరకై కూర్చుండెదనని భీముడనెను. అతనిచేయి వదరుచుండెను. ధర్మరాజు అదుముచుండెను. వికర్ణుడు లేచి భీష్మ ద్రోణులారా మీకు బుద్ధిలేదా మీరు చెప్పకున్నారేమి. మీవలన కాకున్న లేచిపోరాదా అనెను. మనవాడే యిటులనిన నెటులని కర్ణుడు దుశ్శాసనా చిన్నవాని కూర్చుండుమనుము అనెను. దుశ్శాసనుడు వికర్ణుని కూర్చుండబెట్టెను. దుశ్శాసనా పాండవుల వస్త్రములను విప్పుము. పాంచాలి వస్త్రములను విప్పుము అని దుర్యోధను డనగా పాండవులు తమవస్త్రములను విప్పి ఒక వస్త్రమును ఉంచుకొని ముందుంచిరి. శీఘ్రము దాని దానిని అని దుర్యోధను డనెను. మహాపాపి పాంచాలిని తిట్టి తలలో చేయివేసి యీడ్చి వస్త్రమును యీడ్వనారంభించెను. లేచి యీయన్యాయ మేమిరా యని అడుగువాడు లేడు. ఏకవస్త్రి రజస్వల.

## భారతకథలు—(ద్రౌపదీ వస్త్రాపహరణము.

వేరెవ్వరున్నారు. పాండవులు కృష్ణా కృష్ణా యనిరి. వచ్చినవారు కొట్టుదమాయనీ తలచిరి. శక్తిలేక ఊరకుండిరి. పాంచాలి చీరముడిని గట్టిగ పట్టుకొనెను. ఈసమయమున వాసుదేవుడే గతియని కృష్ణా కృష్ణా కృష్ణా మరిమరి నిన్నే మొరలిడ ఊరిలోనున్నావో లేదో రక్షించుటకు నిన్నువినా మరెవరున్నారు అని స్తుతించెను. భగవంతుడు రాలేదు. బలిష్ఠుడు శూరుడు యీడ్చుచుండెను. ఎంతతపవు ప్రయత్నించును. మిగుల శ్రమకలిగెను, స్తోత్రము చేయలేకుండెను, కృష్ణా వేడుకయా నాతో పోటియా ఎంతవేడుకొందునురా ఇక నావలనకాదు చేయి విడిచెదను, వీరందరును చూతురు, వలదందునా. ఈదుఃఖమును చూడను, అని ఆచేతులను విడిచి కన్నులు మూసికొనెను. పాంచాలి హాకృష్ణాయనగా స్వామికి తెలిసెను. స్వామి రుక్మిణీ సత్యభామలతోడ పాచికలాడుచుండెను. మనసుతో తలచి పాచికను అక్షయమని వేసెను. అటుల తలపగనే పాంచాలి వస్త్రములు పెరుగనారంభించెను. పాంచాలి చేయి విడువగనే ముడి వీడువని అరోగ్యులు చూచుచుండిరి. బంగారుకంటె శృంగారకంటె అనిరకమురకము చీరలు బయలు దేరెను. సముద్రముయొక్క అలలవలె వస్త్రములు పెరిగెను. భగవంతుని యొక్క కరుణయను క్షీరసముద్రముయొక్క అలలు కొట్టెను అనునటు లుండెను. స్వామి పాండవులయెడగల వాత్సల్యమును చూపుటకై అనుకొనియుండిన దిండును త్రోసివేసెను. ఏమనన్నా,పాండవులకు ఆపదయట అని వీధులలో పరుగెత్తెను. పాండవులు భక్తులు వారికొరకు పరుగెత్తినయెడల మనకును స్వామి పరుగెత్తునని జనులు అనుకొందురని స్వామి పరుగెత్తెను. దుశ్శాసనుడు త్వరత్వరగ చీరలువిప్పగా వస్త్రరాసి సభలో నిండెను. తల తిరుగ ప్రారంభించగా వాడుక్రింద పడెను. దుష్టులు కొంత చింతించిరి. భీష్మాదులు వానికటుల కావలసినదియేయనిరి. శూరుడు వస్త్రమును విప్పును వివస్త్రయగును. ఈ వేడుకను తమభార్యలు చూడవలయునని దుర్యోధనుడునతమ్ములయొక్క నూర్గురుభార్యలనుసభకు రమ్మనెను. ఇట్టివస్త్రములను వారు యెపుడును చూచియుండలేదుగాన నూర్గురిని ఆచీరలు కట్టుకొనుడనెను. వారు కట్టుకొనిరి.స్వామి వచ్చి ద్రౌపదికి పాండవులకు దర్శనమిచ్చెను. చూచితిరాయని ధర్మపుత్రుడు తమ్ములను తట్టిచూపెను. మీకుమానభంగము కానేరదు.మిమ్ము హింసించువారికే అగునని కృష్ణమూర్తి ద్రౌపతీ చిటికవేసి పోయెను.భగవంతుని సంకల్పముచేత వచ్చిన వస్త్రములు మాయమాయెను. ఆనూర్గురు స్త్రీలును పుట్టినటుల నిండుసభలో నిలిచిరి. ఒక స్త్రీని చెడుపదలచిన వారినూర్గురకి మానభంగము ఆయెను. అయ్యో,చూడుడని వారువారనుకొనిరి. భగవద్భక్తులవిషయమున అపచారపడినయెడల యిటులగును. ఈనూర్గురును చీకటిని వెదకిరి. దొరకలేదు. దీపములను ఊదిరి. అందరు దూగిరి ధృతరాష్ట్రునిమీద పడిరి. అతడు పాంచాలియాయని వారిని తడివి చూచెను. కాదు భానుమతిని ఆయిటుల అతనినూర్గురు కోడండ్రు చెప్పుకొనిరి. భగద్వేషయునువను భాగవతులవిషయమునను అపచారపడిరే. స్వామి యోర్వడు. ఆయన భక్తుల యోగక్షేమ నిర్వాహకుడు కదా

దాసి. తీసికొనిపొండి. అలికి ముగ్గు పెట్టవలయునని దుర్యోధనుడు చెప్పెను అనెను. ఆహా ఏక వస్త్రనంటివే యెన్ని చీరలు గట్టితివే రావే యని యింటిలోనికి దుశ్శాసనుడు యీడ్వగా యీ మెయును యీడ్చెను. క్రిందపడి హాయనియేడ్చెను. ద్రుపదుని కూతురు. కృష్ణభక్త. పాండవుల భార్య. ఆమెకు యిటుల కష్టము వచ్చెను. ఈలాటి భగవద్భక్తుల కష్టములు వ్రాయవలసి వచ్చెనే నాకష్టమేమి యని కవియనిరి. రామాయణములో రాముడు సీతను వెతకుచు దుఃఖించుచుండినది వాల్మీకి వర్ణించెను. వాల్మీకి రాతిగుండెగలవాడు సన్యాసి. కనుక అటుల వర్ణించెను. నేను భార్యాబిడ్డలతో కాపురముచేయువాడను నావలన అపని కాదని యొక కవి యనిరి. అటులే వైశంపాయనాచార్యులు యీఘట్టములో చెప్పిరి. పాంచాలి క్రిందపడి జనులారా పాండురాజు కోడలను. పాండవుల భార్యను. చూడుడు. నన్ను చిన్ననాడును యౌవనదశలోను పరపురుషులు చూచుటకు సాధ్యము కాలేదు. స్వయంవరదినమున మాల నెత్తుకొని సభకు వచ్చితినే ఆదినము నన్ను చూచితిరి. ఇపుడు చూడుడు. ఎట్టివారికైనను కష్టములు వచ్చును. సభకు వచ్చినదిచాలక యింటిలోనికి రమ్మనుచున్నాడే యీమహాపాపి. ఉభయకులములకు మూలపురుషుడైన కురుమహారాజు వంశమున వీడెక్కడ పుట్టెను. మీరైనను చెప్పరాదా అనెను. ఆహా నన్ను ఇంద్ర చంద్రాదులు చూడగే యీసభలోకి దెచ్చిరే కృష్ణా ఒకపర్యాయము వచ్చితినే మరల రాగూడునాయని తలచెదవా. మరియొకరి నెవరిని పిలుతును. ఎంత వచ్చినను యెంతపోయినను నీచింతను విడువను. శేషుడు శివునికి భూషుడు. భగవదానుకూల్యము చేత అటుల విషసర్పమును అభరణముగ ధరించెను అని ప్రార్థించి, యిది సజ్జనులసభయా దుర్జనుల సభయా. వేరేమియును అక్కరలేదు. ఇది న్యాయమా అన్యాయమా చెప్పవలయునని సభ్యులను పాంచాలి యడిగెను. అమ్మా మాకు తెలియదా. సమీపములో జరిగిన వైభవమేమి. స్వామి అనుకూల్యము కదా. ఆస్వామి కనుపడకున్నాడే దాగియున్నాడే భగవత్సంకల్పము. వానిసంకల్పమును ఆటంకపరచరాదు. ఐతే నీకంట నీరు కారనే అది వీరియొక్క కులనాశ హేతువు. వీరి కులనాశనము కావలయునని భగవత్సంకల్పము. దానికి అడ్డపడరాదు. ఇంతమాత్రము చాలదు. దుర్యోధనునికి యింకను గొప్పకీడుమూడవలయును సమీపమున దుర్యోధనుని కులము నశించపోవుచున్నది. మమ్మడిగిన మేమేమి చెప్పుదుమని భీష్మాచార్యుడనెను. అటులైన నెవరు చెప్పవలయునని పాంచాలి యడుగగా ధర్మరాజు నిన్ను పందెముపెట్టి ఆడెను. ఓడిపోయెను. అనికదావాని వాదము. మీరు నన్ను పెట్టి ఆడునపుడు మీకు అధికార ముండెనా యని ధర్మరాజును అడుగుము అని భీష్మాచార్యులు చెప్పెను. సామాన్య స్త్రీయైయుండిన అడుగును. అడ్డి ఓడితిరే యని మెటికలు విరుచును. పాంచాలి ధర్మరాజును చూచెను. నేను చేసిన తప్పుకదా యని ఆయన తలవంచి యుండెను. కర్ణునికి యోచన. దుర్యోధనాదులకు లేదు. వీరు నోరుమూసికొనియుండగా వాడు అరంభించెను. దుర్యోధన

దుశ్శాసన శకుని కర్ణులు ఆరపోవు దీపములవలె మెడలో చేతులు వేసికొనుచు తొడలు కొట్టుకొనుచు నుండిరి. పాంచాలీ యేల నిలుచుచున్నావు. మాయిల్లు అలుకుము ముగ్గు పెట్టుము. లోపల పొమ్ము. గౌరవము పాటింపకుము. ఈరేవురును జూదమాడి మాకు దాసులైరి, నీభర్తలుకారు. మాదాసులు. దుర్యోధనాదుల నూర్గురిలో యెవరిని యిష్ట పడుదువో వాని నొకని భర్తగ చేసికొనుము. పాంచాలీ యేల అప్రక్క చూచుచున్నావు. వారు ఓడ్డి దాసులైరి. నీవు దాసివైతివి. ఎపుడువారు భృత్యులయిరో నిన్నేమిచేసినను అడుగుటకు వారికి అధికారములేదు. నీకు ప్రకృతమున భర్తలేడు. మాలోనొకని భర్తగ చేసికొనుము అని కర్ణుడనెను. కర్ణుడిటు లనగనే దుర్యోధనుడు మహాపాపి ద్రౌపది ఎవరిని వరించునోయని ద్రౌపదీ నేనున్నాను అని రొమ్ము కొట్టుకొనెను. కర్ణా బలేయ నెను. భీమా ఇట్టిస్థితిలో ద్రౌపదికి భర్తలేడనుచున్నాడనిదుర్యోధనుడు భీముని చూచెను. ద్రౌపది పాండవులను చూచెను. ఈదుర్యోధనుడు ద్రౌపదిని కూర్చుండుమని యెడమతొ డను చూపెను. ఆహా తొడను చూపెదవా. నన్ను ప్రత్యేకముగ చూచెదవా అన్నయు న్నారు. అది నాకు ప్రియవస్తువని దానిని తొడలో కూర్చుండబెట్టుకొన జూచెదవా. దానికి నలుగురు ఉన్నారు. అది నాస్వంతము కాదు. నాస్వంతమైనది నాచేతనుండు గద. దానిని నీతొడలో కూర్చుండబెట్టెదను. యుద్ధమున గదతో నిన్ను చంపెదను. లేకున్న నాకు పితృపితామహుల లోకములు లభింపకపోవును అని భీముడనెను. భగవంతు నికి మనమీద ప్రీతియున్నది. అంతకంటెను ద్రౌపదిమీద ప్రీతి హెచ్చు. నేను కోపము గలవాడను. నేను చేసినటుల నీవును ప్రతిజ్ఞ చేసినయెడల స్వామి దానికొనసాగించును అని భీముడు పాంచాలిని చూచెను. భీముని ప్రతిజ్ఞ తప్పినను తప్పును. ద్రౌపదినోట వచ్చినయెడల తప్పదు. అందుచేత భీముడామెను చూచెను. స్వామి విధినిషేధాతీతుడు. భీముడు విధిబద్ధుడు. స్వామికదా ప్రతిజ్ఞ చేయవలయు ననగా స్వామి ప్రతిజ్ఞ తప్పును. స్వామి భారతయుద్ధములో ఆయుధము నెత్తనని ప్రతిజ్ఞచేసి మూడవనాడు చక్రము నెత్తెను. భగవద్గీత 9 అధ్యా 31 శ్లో నాభక్తులు చెడరని నీవు ప్రతిజ్ఞ చేయుమని స్వామి అర్జునునితో చెప్పెను. కావున స్వామి ప్రతిజ్ఞచేయుటకంటెను భక్తులు చేసిన హెచ్చు. పాంచాలీ భక్తురాలవగు నీవుచేసిన అధికమని భీముడామెను చూచెను. నీవు తొడను కంటితో చూచి నేను రావలయునని తలచితివే నేను రాను మృత్యువు వచ్చును అని పాంచాలి యనెను. ఔను భీముడు ప్రతిజ్ఞ చేయుట యిది ఆయభిప్రాయమును గౌర వించుట ఇది ఫలింపబోవుచున్నదాయని పాపులు తలచిరి. ఇది ఫలింపబోవుచున్నదని చూపించుటకు స్వామి ప్రేరణచేయగా దేవతలు పుష్పవృష్టి చేసిరి. గ్రుడ్డివాడగుటచేత ధృతరాష్ట్రుడు విదురుని నడిగి సంగతి తెలుసికొనెను. విదురుడు సంగతి చెప్పెను. ధృతరాష్ట్రునియొక్క అగ్నిహోత్రగృహమున నిప్పు అంటుకొనెను గార్ధభములు కూసెను. ఎన్ని పక్షులున్నవో అన్నియును అపశకునముగా కూసినవి. ఏమిరా అపశకునములురా

అని ధృతరాష్ట్రుడనగా అన్నా ఔనని విదురు డనెను. ఏమిచేయవలయునురా యని ధృతరాష్ట్రుడడుగగా అన్నా మన పాండవులను పాంచాలిని యీసభలో కష్టపెట్టిన యెడల అందుకు మీరు అనుజ్ఞనిచ్చినయెడల దుర్యోధనాదులు నాశమగుదురని విదురుడు చెప్పెను. దుర్యోధనా యేమిరా నీకేమి దుర్బుద్ధి పుట్టెనురా నీవు పోకిరివి. పాండవులు మహానుభావులు. నీవలననైనంతవరకు చూచితివే వస్త్రాపహారముచేయుటకు వీలుపడెనా. ఆమె పరమ భక్తురాలు. అన్నియు నీమీదికే తిరుగును. సామాన్యులనె అటుల అవమదించరాదు. అందునను స్త్రీలను అటుల చేయరాదు. అందునను పాంచాలిని ఇటుల చేయరాదు అని ధృతరాష్ట్రుడు అదలించెను. దుర్యోధనుడు భయపడి ఊరక నిలిచెను. పాంచాలీ యిటు రమ్మని ధృతరాష్ట్రుడు పిలిచెను. మరియొకతెయైన వచ్చునా పాంచాలీ నిన్ను స్వామి కాపాడెను. నీమనసు కొంతయైన నొచ్చిన నాకులము నాశమగును. పతివ్రతవు. సమీపమునకు రమ్మా. నీకు యేమి కావలయును అని ధృతరాష్ట్రుడనగా యేమికావలయుననినను అడుగవచ్చునా అని ద్రౌపది అనెను. నేనుండగా నెవడు వలదనును. నానూర్గురు పుత్రులమీదను వారిభార్యలమీదను నాకు ఆశయని తలపకుము. అందరికంటెను నీవు హెచ్చు. వారు అయోగ్యులభార్యలు. నీవు పరమయోగ్యుల భార్యవు అని ధృతరాష్ట్రు డనెను. ధృతరాష్ట్రుడు కొడుకును సరిపరచుకొనెను. ఎవరును నోరెత్తుటకు లేదు. అటులుండగా పాంచాలి వర మడిగెను. ఇపుడు సర్వస్వమును తమ్ములను నన్ను తనను ఓడిపోయియుండు సర్వధర్మజ్ఞుడగు శ్రీమాన్ ధర్మనందనుని దాసభావమునుండి విడువుము. అంతమాత్రము చాలదు. వారి తమ్ములను విడువుము. వారి సర్వసొత్తులను ధర్మనందనుని పిలిచి యిచ్చి పంపుము. అని పాంచాలి యడుగగా అటులచేయుట శ్రేయమని విదురుడు గిల్లెను. ధృతరాష్ట్రుడు ధర్మపుత్రా రమ్మని పిలిచి నాయనా నీకు క్షేమకాలము వచ్చెనురా. భర్తద్వారా భార్య సుఖపడును. భార్యద్వారా భర్తసుఖపడును. నాయనా దానివలన క్షేమము కలిగెనురా సుఖముగ పొమ్ము. పొమ్మనుచున్నానని యోచించెదవా. దుర్యోధనుడా యీరాజ్యమును సంపాదించెను. నేను చెప్పుచున్నాను. నేనుమాత్రము పోదునా అనుకొనకుము. అపహరింపబడ్డిన సకల సొత్తులతోడ పొమ్ము. అధికారములేక ఉండవలయు ననుకొంటివా. సర్వాధికారమును యిచ్చితిని. పొమ్మనెను. కొడుకును పిలిచి ఓరీ పాండవులకు నేను ఉత్తరువు యిచ్చితిని. వారు సకల విభవములతోడ పోవలయుననెను. పాంచాలియేకద ముఖ్యమని దుర్యోధనుడు తలచెను. ధర్మరాజా పాంచాలితోడ పొమ్మని ధృతరాష్ట్రు డనెను.

ధర్మనందనా పరమ శ్రీమానై బంధులతోడ తమ్ములతోడ భార్యతోడ పొమ్మని ధృతరాష్ట్రుడు చెప్పగా ధర్మరాజు సకల సొత్తులతోను విభవములతోను పోయెను. భగవంతుడు మానమును కాపాడెను. సొత్తు లభించెను. వారు రథములో కూర్చుండి

పోవుచుండిరి. దుర్యోధన దుశ్శాసన శకుని కర్ణులు ఒకటిగ చేరిరి. మనము యెంతో శ్రమపడి ధృతరాష్ట్రుని ఒప్పించి విదురుని బంపి పాండవులను రప్పించి జూదమాడి సొత్తులను గ్రహించి యింత సేయగా అంతయు గ్రుడ్డివాడు యిచ్చెను. ఏమిప్రయోజనము అని యోచించిరి. వేడుకగ చేత బెత్తమును పట్టుకొని నిలుచువారివలె భీముడు గదతోడ నిలిచినయెడల చూచుటకు యమునివలనను కాదు. అట్టివాడు పరమ కోపముతో నున్నాడు. ఇపుడు యుద్ధమునకు పోవుటకు అగునా అని ఒకడనగా చూచుటకు అటులున్నాడు భయమేలయని మరియొకడనెను. హిడింబాసురుడు బలమువిషయములో ప్రసిద్ధుడు. బకాసురుడు తిండివిషయములో పేరుపొందినవాడు. జరాసంధుడు చెప్పవలసినదిలేదు. అట్టివారిని భీముడు చంపెను. బాణము లుండెనా. గదమాత్రమేకదా. సంపూర్ణముష్టిప్రహారమునకు తగునటుల లేనందున తిన్నగ గదతో కొట్టెను. కావున యుద్ధము చేయుటకు వీలుపడదు అని శకుని చెప్పెను. అటులైన నెటులని దుర్యోధను డడుగగా జూదమే సరియని శకుని చెప్పెను. జూదమాడిన తండ్రి మరల సొత్తులు యిచ్చునేమని దుర్యోధను డనగా సరి ఆవిధము వలదు. జూదమాడినయెడల మనము జయింతుము. ఓడినవాడు అడవికి పోవలయునని యేర్పాటు చేయుదమని శకుని చెప్పెను. మనము ఓడిపోయిన నెటులని దుర్యోధను డనగా ఆసందేహమేవలదని శకునిచెప్పెను. పండ్రెండేడులు అరణ్యవాసమనియు ఒకయేడు అజ్ఞాతవాసమనియుపందెము పెట్టుదము. పదుమూడవయేటిలోని మున్నూట అరువదిదినములును తెలియక ఉండవలయు ననియు తెలిసినయెడల మరల పదుమూడేడులు పోవలయుననియు పెట్టుదము. అని నిర్ధారించుకొని సరి మరియొకసారి జూదమాడవలయునని ఆశగనున్న దని చెప్పిపంపుద మనుకొనిరి. తండ్రికి తెలియరాదని దుర్యోధను డనగా కూడదు. ఆసమయమున పోవలదనును. ముందుగ చెప్పవలయునని శకుని అనెను. అందరు ధృతరాష్ట్రునియొద్దకు పోయిరి. జూదమాడితిమి సకలమును యిచ్చితిరి మరియొకసారి పందెముపెట్టి ఆడవలయునని ఆశగనున్నదనిరి. ఎటులని ధృతరాష్ట్రు డడుగగా అనుమతి నీయవలయును. వనవాసము పందెము అని శకుని చెప్పెను. మీరు పోవలసివచ్చిన నెటులని ధృతరాష్ట్రుడనగా ఆవిషయమునకు నేను ఉత్తరవాదిని అటుల జరుగదని శకుని చెప్పెను. వనవాసమనిన నెన్నిదినములని ధృతరాష్ట్రు డడుగగా జూదములో నెవరు ఓడిపోదురో వారు మహారణ్యమునకు పోవలయు ననిరి. సరి రథములో గూర్చుండి పోయి యొక భవనమున నుండెదరు అని ధృతరాష్ట్రుడనగా అటులకాదు. నారవస్త్రములు ధరింపవలయును. కృష్ణాజినముతో పండ్రెండేడులు వనవాసము ఒకయేడు అజ్ఞాతవాసము చేయవలయును. పదుమూడవయేట యెవరైనను తెలిసికొనిన పక్షమున మరల అడవికి పోవలయును అని చెప్పిరి. ఈవిధి వారికిమాత్రమాయని ధృతరాష్ట్రుడడుగగా మాకును అటులే. అనుద్యూతము రెండవసారి యిటుల జరుగవలయు ననిరి. భగవంతుడు ధృతరాష్ట్రుని

మనసును త్రిప్పగా సరి మీరైనను వారైనను అటుల చేయవలయును అజ్ఞనిచ్చితినని అనెడసెను. ప్రాతికుడనువాని పాండవులయొద్దకు బంపిరి. వాడు పోయి వారికినమస్కరించి నిలిచెను. ఏమిరా యని పాండవు లడుగగా మీపెద్దతండ్రి మిమ్ము పిలుచుకొని రమ్మనిరని వాడు చెప్పెను. ఎందునకని వారడుగగా మందొకవిధముగ జూదమాడిరి. ఇపుడొక విధమున యేర్పరచిరి. పండ్రెండేడులు వనవాసమట పదుమూడవయేడు అజ్ఞాతవాసము అని వాడు చెప్పెను. పోవుచుండిన వారు అటులే నిలిచిరి. ధర్మరాజాకు జూదమాడవలయునని ఆశ. చేతకాదు. త్రైలోక్యములలో నావలె ఆడువాడు లేడని శకుని అనెను. అట్టివానితో జూదమాడవలయునని ధర్మరాజు యోచించెను. ఒకసారి జూదమాడ్డి సకల ఆపదలు వచ్చెను. మానభంగసమయమై తప్పెను. ఊరు చేరరాదా. ధర్మరాజు పోవుదమనెను. భీమార్జున నకులసహదేవులును పాంచాలియు వలదనిరి. సొత్తును మిమ్ము పాంచాలిని నన్ను పెట్టెను. జయము యెపుడును వారికే కలుగునా. జయింతుమను ధైర్యముతో పోవలయును. మనము ఓడ్డిన మనమును వారు ఓడ్డిన వారును పోవలయును అని ధర్మనందను డనెను. స్వామి అటుల అతని మనసు త్రిప్పెను. జ్యేష్ఠభ్రాత పితృతుల్యుడని తమ్ములును, పతియని అమెయు సరియని సమ్మతించిరి. తిరిగి పోయిరి. ఓడినయెడల పండ్రెండేడులు వనవాసము పదుమూడవయేట అజ్ఞాతవాసము చేయవలయును. కడపటి సంవత్సరము తెలిసినయెడల మరల పదుమూడేడులు పోవలయునని సమ్మతించి ధర్మరాజు సభకు వచ్చెను. మహాబుద్ధిమంతుడైనను పరమధార్మికుడైనను విధిప్రేరణచేత మరల వచ్చెను. జూగమునకు పోయిన నేమగునో మునుపు వీరిని సంకటపెట్టితినే ఓడ్డిపోయిన వీరందరును దూషింతురే సొత్తు పోవును వనవాసము వచ్చును అని ధర్మరాజునకు యోచనగ నుండెను. పాండవు లనేక కార్యములు చేయవలసి యుండుటచేత, ఒకని కారాగృహమున నుంచుటకై గొంతులో చేయివేసి త్రోయువానివలె దైవము వీరిని త్రోసెను. ధర్మపుత్రుడు తమ్ములతోను పాంచాలితోను ఇంద్రప్రస్థమునకు పోబోవుచుండి మరియు హస్తినాపురికి వచ్చెను. పాచిక లెత్తిరి. ధర్మపుత్రా యిపుడు సొత్తునుగూర్చి మాటలాడము. తనబిడ్డలైననేమి తమ్మునిబిడ్డలైన నేమని సర్వమును యిచ్చెను. మిగుల సంతోషము. నాకు ఆటలో ఆశ. చెప్పితిని. సరియనెను. పందెము లేకుండ్డిన బాగుగ నుండదు. ఇంత జరిగియును బుద్ధిపుట్టెను. ఒకవేళ మేము ఓడ్డిపోయిన అడవికి పోయెదము అనిచెప్పి శకుని జయమని వేయగా సరిగా పడెను. తోడనే దుర్యోధనుడు, హేపాండవులారా, చూచితిరా. మాకు జయము కలిగెను. రాజ్యము మాదేను. మీరు అడవికి పోవలయును లెండ్డి యీక్షణము పోవలయు ననెను. ఇపుడుండునటులే పోదురా మనయేర్పాటేమి. నారవస్త్రములు గట్టుకొని కృష్ణాజినము కప్పుకొని పోవలయును అనెను. పాండవులు అటులే యనిరి. అచటికిపోయి అటుల చేయుదురో చేయరో యిచటనే సభలో కట్టుకొనుడని సిద్ధముగ నుంచినవాని నియగా

వారు కట్టుకొనినిలిచిరి. చూచువారు దుఃఖించిరి. ఇక అనుభవించువారి కెటులుండ్డియుండును. మిగుల ఘనతవహించినవారికి కష్టము వచ్చిన బ్రతుకరాదు. ప్రాణత్యాగ మొనర్ప వలయునా యనిన నలుగురిలో నుండరాదు. విపత్తును విపత్తని దలపరాదు. సంపత్తును సంపత్తని దలపరాదు. రేపుపోవును. భగవంతుని మరచుటే విపత్తగును. వాని దలచుటే సంపత్తు అనిచెప్పబడ్డియున్నది. కృష్ణా నీసంకల్పము. మమ్ము గౌరవించు కాలమున రయింగిలెత్తుచు నుంటివి. ఇపుడు యిటుల చూడగోరితివని తలచి పాండవులు సిద్ధముగ నుండ్రిరి. భగవంతుడు పాండవులకు సఖుడు బంధుడు గురుడు దైవము. అట్టివానిసంకల్ప మెట్టిదో పాండవుల కీటుల యేర్పడెను. నలుగురిముందు మాటలాడని యొక స్త్రీ చేయిపండిముందర అడ్డినటులైన గానిపని యనుకొననలయునా. లోపలపూనియుండు దయ్యముయొక్క వ్యాపార మనుకొన వలయునా. పరమ అయోగ్యులు చేయవలసిన కార్యమును పరమయోగ్యుడగు ధర్మరాజు చేసెను. వనవాసమును పందెముగ పెట్టిరే అది చెప్పటకు వ్యసనకరమైన సంగతి. ఇటు లాయెను. ఇంతమాత్రము చాలునని తలపరాదా. దుర్యోధనుడు పాంచాలినుద్దేశించి పాంచాలీ నిలువుము. వారికి యేమున్నది వస్త్రములా ఆభరణములా. ఇటుల రమ్ము. నేనున్నాను. నేను వలసియుండక పోయిన నా తమ్ములున్నారు. మానూర్గురిలో నొకని భర్తగ చేసికొనుము. లేకున్న వేరెవరినైన చూచుకొనుము. అడవికిపోయి యేమిచేసెదవు, పాండవులు షండతిలల (నూనెలేని నువ్వుల) వంటివారు. గింజలేని పడ్లగింజవంటివారు, అనెను. భీముని నుద్దేశించి భీమసేనా యేమిదశ. ఏమి యహంకారము. నీగతి యేమాయెను. ఓరీ యెద్దా. మిగుల క్రొవ్విన యెద్దు వీధులలో తిరుగునటుల తిరుగుచున్నావు అనెను. భీమసేనుడు సహించియుండెను. భీమసేనా యిట్టి దుర్దశవచ్చి సొత్తులు పోయి మానభంగమైనను క్రొవ్వుపోలేదే అని లేచి భీముడు నడచినటుల నడిచి చూపెను. బుద్ధిహీనుడని కవియనెను. కృష్ణా మహా విక్షేపములిచ్చినది నీవు. 'ఇపుడును తింట్టిచునదియు నీవేయనుచు పాండవులు పోయిరి. విదురుడు వారివెంటపోయి పాండవులారా మీరు పోవుచున్నారు. భార్యఅర్ధాంగి. కావున మీతోడ రావలయును. తల్లి నేల పిలుచుకొనిపోయెదరు. నాయింట నుండనీయు డనెను. స్త్రీకి వృద్ధాప్యమున పుత్రులు రక్షకులని మనువు వ్రాసిరి. మనము యేవురుండ్డియును కాపాడలేముక దాయని కన్నీరు విడువగా మీరేవురుండి కాపాడ్డిన నెటులో అంతకంటెను హెచ్చుగ కాపాడెదను. నేను జాతిలో తక్కువైనను పినతండ్రి యనువరుసగలవాడనగుటచేత ఆశీర్వదించెదను. మీరు సుఖముగ రావలయును అని విదురు డనెను. వారు పాంచాలితోడ పోయిరి. మంచిదెబ్బకొట్టితివిరా యనియు, మామా జూదము బాగుగ నుండెననియు, అన్నా బాగుగ అందము చూపితివనియు, యీవిధముగ ఈనలుగురుదుష్టులు మాటలాడుకొనిరి. ధృతరాష్ట్రుడు చింతతో విదురుని పిలువనంపి ఏమిరా వారు పోయిరాయని అడిగెను. సత్యసంధులైనందున పోయిరి. కుంతిని నాయింట విడిచిపెట్టి

పోయిరి. ముఖమును మూసికొని పోయిరి. ఉచ్ఛస్థితిలో నుండినవారైనందున పండితులు ఆసనేయని నోటితో చెప్పుకొనిరి. దుర్యోధనుడు వెక్కిరించె నేయని వీరిమనసులో కోతగ నుండెను. భీముడు గింజలేని వడ్లుయనిన మాటను తలచితలచి అటురే నిలిచి దుర్యోధన దుశ్శాసనులను చంపుదమని తిరిగెను. వారు పోవునపుడు సభ్యులారా పోయెదమని నమస్కరించి పోయిరి అని విదురుడు చెప్పెను. వారు పోవునపుడు యెటుల పోయిరని ధృతరాష్ట్రుడడిగెను. ధర్మపుత్రుడు వస్త్రముతో ముఖమును కప్పుకొనెను. భీముడు భుజములను చూచుకొనుచు పోయెను. అర్జునుడు యిసుకను చల్లుచు పోయెను. నకులుడు మన్నుపూసికొని పోయెను. సహదేవుడు ముఖమునకు మాత్రము బురదపూసికొని పోయెను. పాంచాలి తన తలవెండ్రుకలు విప్పి ముఖమున వేసికొని యేడ్చుచు పోయెను. ఆచార్యుడగు ధౌమ్యాచార్యులు చేతదర్భనుంచుకొని ప్రళయకాల రుద్రుని యముని సాధ్యపరచు మంత్రములు చెప్పుచు పోయెను. అయోగ్యులుతప్ప తక్కిన అందరును మాకు ఊరు వలదు అడవికి పాండవులతోడ పోవుదమని లేచిరని విదురుడు చెప్పెను. వారేల అటుల పోయిరని ధృతరాష్ట్రుడడిగెను. ధర్మపుత్రుడు ప్రజలను చల్లనిదృష్టితో జూచువాడు. నాదుఃఖమైన కన్నులతో చూచినయెడల భస్మమౌదురని ముఖమును మూసికొని పోయెను. హేభుజములారా జరాసంధాదులను చంపలేదా అన్నవలన మీకిటులాయెనే యని భీముడు భుజములను చూచుకొనుచు పోయెను. అర్జునుడు సవ్యసాచి యగుటచేత పదుమూడేడు లగును. ఈ యిసుకనువలె బాణములను రెండు చేతులతో పుంఖానుపుంఖముగ వేసెదనని తెలుపుచు పోయెను. నేనెచ్చటనో ఉండువాడను. నన్ను యెట్టిపతివ్రత చూచినను దాని మనసు చెడిపోవును. స్త్రీలు చెడరాదని నకులుడు నిజరూపమును చూపక పోయెను. స్వామికి ప్రథమపూజ చేసితినే. అట్టిదశననుభవించి యిట్టిదశలో ముఖము చూపవలయునాయని ముఖమునకు సహదేవుడు బురద పూసికొనెను. నేను పూలతలను విప్పినటుల వారినూర్గురిభార్యలును విప్పుదురని ద్రౌపది చూపెను అనిచెప్పి విదురుడు పోయెను. మరునాడు విదురుడు దుర్యోధనుడు అందరును చేరియుండిరి. ఒకడు బలే మంచికార్యమనెను. ఒకడు దైవసంకల్పమనెను. అన్నమునకు లేక అల్లాడుదురని మరికొందరనిరి. ఇటుల పాండవులనుగూర్చి మాటలాడిరి. పాండవులు ద్రౌపదికై వివాదపడుదురని, అటుల జరుగకుండుటకై యొక వ్యవస్థను చేసినవాడు నారదుడు. ఆయన సహించలేదు. ఆకాశమార్గమున రాగా యీమనుష్యులు రావలయును రావలయు ననిరి. వచ్చునపుడు వచ్చెదను. పాండవులతోడ వచ్చెదను. పదుమూడేండ్లు కాగనే వారు వచ్చెదరు. మీ రందరును నశించెదరు అని నారదుడనెను. ఏమి నారదా రండియని వారనగా రాను. పాండవులు లేనిసభకు రాననెను. శుక్లపక్ష కృష్ణపక్షములటుల సుఖానంతరము దుఃఖమును దుఃఖానంతరము సుఖమును వచ్చుచుండును. పదునాల్గవయేట కౌరవకులము నాశనమౌనని నారదుడు చెప్పగనే దుర్యోధనుడు భయపడెను.

ద్రోణాచార్యులను చూచి మీరు ఆచార్యులు. మేము శిష్యులము. అనుగ్రహింపుడనగా, బహుబాగు. భగవదపచారము భాగవతాపచారము చేసితివి. నీయన్నమును తినినందువలన నేనేమో పనిచేసెదను. కడపట నీవేమో జయింపవు. చత్తువు అని ద్రోణాచార్యుడనెను. ఆచార్యులు అనుగ్రహింపుదురని పోగా నీవును నేనును పోవుదు మనెను. దుర్యోధనుడు మిగుల భయపడెను సభ కలిసెను. ధృతరాష్ట్రుడు యేకాంతమున సంజయుని పిలిచి భీష్మద్రోణులును విదురుడును మహాపాపి వీనిమాట వినవలదని చెప్పిరి. పుత్రవాత్సల్యముచేత చెడితినిరాయని చెప్పెను. సంజయుడు మహా బుద్ధిమంతుడు. నవ్వుచు చేసి యేడ్చుచు అనుభవింతు రనెను. పాండవులు బహుదూరము పోయిరి.

సభాపర్వము ముగిసినది.

---

## అరణ్య పర్వము.

### (29) పాండవప్రవ్రజనము ఉత్తరభాగము.

అనేకులు జనులు పాండవులతోడ పోయిరి. మీరేల వచ్చెదరు. శ్రమపడెదరు. మాకు విధిగ నేర్పడెను. భగవదనుగ్రహముచేత పదుమూడు సంవత్సరములు కాగనే వచ్చెదము అని తిన్నగ చెప్పిపంపిరి. వారు దుఃఖించుచు వెనుకకు తిరిగిరి. పాండవులు ప్రయాణమైన ప్రథమదివసమున వ్రతము సల్పిరి. సామాన్యజనులను పంపిరి. ఇరువది ముప్పదివేల మహా భాగవతోత్తములు వారితోడ నిలిచిరి. పొండనగా పోము మీ ద్వారా పలుమరు భగవద్దర్శన మగును. అచ్చటికి పోయిన దుర్యోధనుని దర్శనమగును పోమనిరి. బ్రాహ్మణులారా ఒకదినమునకు లక్షబ్రాహ్మణులకు భోజనము జరుగుచుండెను. అట్టిమాకు భోజనమెటులని చింతించుచున్నాను. అపచార మగునేయని ధర్మరాజనెను. ధర్మపుత్రా మరల మంచికాలము వచ్చును. మీకు మాభోజనచింత వలదు. వీరులై శూరులై భాగవతులై పోవుటచేత అనేక మహర్షులు మీదర్శనమునకు వత్తురు. భగవద్గుణ కథనము జరుగును. విందును. మాపోషణచింత మీకు వలదు. మేము సంపాదించుకొందుము. మీరే వనమున లభించుదాని భుజించుచుండగా మేమును భుజించెదము. నిన్ను విడువము అని యిరువదివేల బ్రాహ్మణు లనిరి. మీరు వలదనుచున్నారు. వంటచేయుటకు భార్యయును సంపాదించుటకు తమ్ములును ఉన్నారు. రాజునై గృహస్థాశ్రమినైయుండి పెట్టుకున్న నెటుల అని ధర్మరాజనెను. ధర్మమున్నది. ఇది ఆపద్ధర్మము. భోజనమునకై వచ్చు బ్రాహ్మణులైన సరియేను. మేము అటుల రాలేదు అని యిరువదివేలమందిలో నొకరగు శౌనకుడు శాస్త్రమును చెప్పిరి. బ్రాహ్మణులు భోజనము వలదనిరి. ధర్మరాజుకు చింత. ధౌమ్యాచార్యులతో చెప్పుకొనెను. వీరిని పొండనుటకు లేదు. భరించుట

గును శక్తిలేదు. మహాబ్రాహ్మణులు. ఈసమయములో నేమిసేయుదునని చెప్పుకొనగా ధౌమ్యాచార్యులు ధర్మపుత్రా దుర్దశయని చెప్పితివి. అనేక పెద్దలు రావలయు ననుచున్నారు. నీచింతయును సరియైనదేను. నేనొకమంత్రము నుపదేశించెదను. సూర్యభగవానుని స్తోత్రము చేయుము. ఆయన వచ్చును ఏర్పాటుచేయును అని సకలశాస్త్రసముచ్చయమైన స్తోత్రమును ఉపదేశించిరి. జలములోదిగి గొంతువరకు నీటిలోనిలిచి సిద్ధించువరకు మంత్రమును జపించవలసియుండుటచేత ధర్మపుత్రుడు అటులచేసెను. సూర్యుడుసంతోషించి తేజస్సుతో వచ్చెను. దర్శనమిచ్చి ఒకరాగి పాత్రను యిచ్చి ధర్మపుత్రా వారు పోరు. నీకు వారిని విడుచుటకు యిష్టములేదు. భరించుటకు శక్తిలేదు. కావుననే గురువు నన్ను చూపెను. నీవు మహారాజ స్వర్ణపాత్రములను గలిగినవాడవు. రాగిపాత్రము నిచ్చితినని తలపకుము. దీనిలో ద్రౌపది చేయి ఉంచినయెడల సకలభక్ష్యములతోడ సకలమైనవారికి ఆకలితీరును అనెను. సూర్యుని ధర్మరాజును చూచువారికి వీడుసూర్యుడో వాడు సూర్యుడోయని తోచెను. అది అక్షయపాత్రము. ఎవరెవరి కేదేది కావలయునో అదియును ఎటుల కావలయునో అటులవచ్చును. బ్రాహ్మణులకు పెట్టుదురు. తమకనికాదు. ఏమియు ఐణదనిన బ్రాహ్మణులకు భక్ష్యములతోడ భోజనము లభించెను. ధౌమ్యాచార్యులు ఆశీర్వాదముచేసిరి. తాము యెటుల ప్రతిజ్ఞచేసిరో అటుల కందమూలాదులను భుజించుచుండిరి. పిదప కామ్యకవనమునకుపోయి అచ్చట వాసముచేయుచుండిరి. పాండవులు స్వామికి ప్రాణములు. అట్టివారిని యిటుల మరల రప్పించి పంపితినే యేమగునోయని ధృతరాష్ట్రునికి కొంత చింతకలిగెను. ఉత్తానపాదుడు చిన్నభార్య మాట విని పుత్రుడగు ధ్రువుని అడవికి పంపెను. పిమ్మట నారదునిచూచి చింతించెను. అటుల కార్యానంతరము చింత కలుగును. అన్నను చంపవలయునని సుగ్రీవుడు రామునితో చెప్పెను. విరోధముచేత చెప్పుచున్నాడు శరణాగతుడాయెను. నేను శరణాగతవత్సలుడను. నేడు చంపితినేని రేపు రామాచంపితివే యనిన నెటుల అని రాముడు వాలిని మొదటిదినము చంపలేదు. పితృ పుత్రుల భార్యాభర్తల అన్నదమ్ముల కలహములలో ప్రవేశించరాదని స్వామి చూపిరి. సమాధానపడనగా చంపెను. మోహకాలములో ఉత్తానపాదునికి, ఆగ్రహకాలములో సుగ్రీవ విభీషణులకువలె, పుత్రవాత్సల్యముచేత పాండవులను హింసించవలయునని ధృతరాష్ట్రునికి అపుడు తోచినది. మరల చింత కలిగెను. ఆకాలములో పెద్దలతో చెప్పుకొనవలయును. విదురుడు మహాత్ముడు. సుఖాసీనుడై విదురునితో చెప్పుకొనెను. సుఖాసీనుడై యనుటకు విరుద్ధముగ అర్థము చేసికొనవలయును. అనగా దుఃఖాసీనుడై చెప్పెను. విదురా భయముగ నున్నది. పదునాలుగవ యేట నాశమనిరే ఉపాయమును చెప్పెదవా యని ధృతరాష్ట్రుడనెను. దుర్యోధనుని త్యజించిన సుఖమని విదురుడు చెప్పెను. దుర్యోధనుడు పుట్టినవాడే భీష్మాచార్యులు చెప్పలేదా పోయినది పోనిమ్ము. ఇపుడు నేను చెప్పునట్టి దుర్యోధనపరిత్యాగమును

ఉపాయమును చేసిన క్షేమముకలుగునని విదురుడు చెప్పెను. విదురా ఉపాయమును చెప్పుదువని అడుగగా దుర్యోధనపరిత్యాగము చేయు మనెదవు. నాకు బిడ్డ. వీర ధీర శూరుడు. నాడే విడువనివాడను నేడు విడుతునా. ఏమి అటులచెప్పుచున్నావు అని ధృతరాష్ట్రు డనెను. అన్నా నమస్కారము. ఈకులము నశించును. నీకు దుర్యోధనుడు లేడు. పాండవులయొద్దకు పోయెదను అని విదురుడు పరుగెత్తి పోయెను. విదురుడుండిన యుక్తాయుక్తములు చెప్పునే యని ధృతరాష్ట్రుడు ఒక్కొక్క క్షణమును తలచితలచి దుఃఖించి సంజయుని పిలిచి విదురుడు మహానుభావుడు తమ్ముడు వాని పిలుచుకొని రమ్మని పంపెను. ఆయన పోయెను. విదురుడు పాండవులయొద్దకు పోయి, ధృతరాష్ట్రుడు రావణునివలె అయెను. నేను విభీషణునివలె నైతిని మీయొద్దకు వచ్చితి ననెను. సంజయుడు వచ్చి పిలువగా విదురుడు పోయి ధృతరాష్ట్రునికి నమస్కరించెను. విదురా అనఘా పరాపేక్షివి. నీకు రాగద్వేషములున్నవా. దుర్యోధనునిమీద ద్వేషమున్నదా. న్యాయము చెప్పితివి. నేను పుత్రవాత్సల్యముచేత అటు లంటిని. నీవు నిర్దోషివి. మాతృదోషముచేత నాపైకన్నులు పోయెను. పుత్రదోషముచేత ప్రజ్ఞాచక్షువులు పోయెను. అయోగ్యపుత్రుడు. వానిమీద అంత ప్రీతిని ఉంచరాదు. వీనివలన లోపలికన్నులు పోయి నిన్ను తిట్టితిని అని ధృతరాష్ట్రుడనెను. విదురుడు నమస్కరించి అంతపెద్దమాట చెప్పరాదు. మీరుచెప్పినది సరిపడనందునను పాండవులను చూడవలయుననియు పోయితి ననెను.

దుర్యోధన దుశ్శాసన శకుని కర్ణులకు వేరేమియును పనిలేదు. మనకు పదునాలుగవయేట కష్టము వచ్చును. పాండవులిపుడు అడవిలో నున్నారు. ఇపుడేపోయి వారిని చంపవలయును అని బయలుదేరిరి. వేదవ్యాసుని కీసంగతి తెలిసెను. వీరు పోయి పాండవులచేత చచ్చెదరు పిమ్మట పాండవులు రాజ్యమునకు వత్తురు. పాండవులు అరణ్యములలో నెందరినో సంహారము చేయవలసి యున్నది వీరిస్పర్శచేత తీర్థములకు ప్రభావము కలిగించవలయును. శిష్టపరిపాలనము కావలయును. అని శీఘ్రముగ వచ్చి, ఓరీ పాండవులను చంపుటకు పోయెదరా. మరణదుఃఖము కొంతకాలమేను. వారు పెద్ద కాలము అల్లాడవలయుననియే కద మీరు యోచన చేసితిరి. వారు నానాప్రదేశములలోను దుర్గములలోను అల్లాడవలయును. వారు వచ్చిన పిదప, మీకు సేనలు ఉండలేదా చంపవచ్చును అని యుక్తిగ చెప్పగా దుర్యోధనునికి నిజమని తోచెను. వ్యాసుడు ధృతరాష్ట్రునియొద్దకు పోయెను. తండ్రియని ధృతరాష్ట్రు డడుగగా పదుమూడేడులు కాగా వారు వచ్చెదరు. సత్యసంధులు. వారు రాగనే వారిది యిచ్చినయెడల క్షేమము కలుగును. లేకున్న చంపుదురు. నీకులము పోవును అని యేకాంతమున చెప్పి వ్యాసుడు పోయెను. మైత్రేయుడను నొక మహర్షి తీర్థయాత్రాక్రమమున నీయూరికి వచ్చిరి. అందరు చేరిరి. తీర్థయాత్రాక్రమమున వచ్చితిని. పెద్ద అన్యాయము జరిగెనని వింటిని.

పాండవులు స్వామికి ప్రాణములు. వారికి అపకారము చేసిన స్వామికి చేసినటులగును. వారితో సమాధానముగ నుండుడని మైత్రేయుడనెను. దుర్యోధనుడు రేనుగుబ్బొండమువంటి తన తొడను తట్టి మీరు వెఱ్ఱివారు. ఆయన వెఱ్ఱివాడనెను. ఓరీ యేతొడను తట్టితివో ఆతొడలో భీముని గద పడునని చెప్పి ఓరీ యెటుల కొట్టితివని మైత్రేయు డనెను. దుర్యోధనుడు మరల తొడకొట్టెను. ఈచోటుననే భీముడుగదతో కొట్టునని మైత్రేయుడు చెప్పెను. ఓరీ వారు వనవాసము చేయుచున్నారనుకొంటివా. దుష్టనిగ్రహము శిష్టపరిపాలనము చేయబోయిరి. ఒక దుష్టుని నిగ్రహించిరి. కిమ్మీరుని భీముడు చంపెను అని మైత్రేయు డనగా ఆసంగతి చెప్పుడని ధృతరాష్ట్రు డడిగెను. ఈసంగతి చెప్పుటకా వచ్చితిని. విదురుని యడుగుము చెప్పును. భీముడు బకాసురునికై యేర్పడినవాడు. వాని చంపినవాడు. అట్టివాడుగాగా బకాసురుని తమ్ముడును హిడింబాసురుని స్నేహితుడును అగు కిమ్మీరుడు వానియన్న స్నేహితుని చంపితివా రమ్మనెను. వానిచంపి స్వామియిష్టమును నెరవేర్చిరి. అట్టిభీముడు గదతో మిమ్ముచంపును ఆవిషయము విదురుని యడుగుము అని మైత్రేయుడు చెప్పి పోయెను.

---

## (30) కిమ్మీరవధము:—హారవాదము.

---

కిమ్మీరు డెట్టివాడు సామాన్యుడా కాడాయని తెలిసికొనవలయునని దుర్యోధనుడు తండ్రితో చెప్పి విదురుని పిలువనంపెను. కిమ్మీరవధము సంగతిని చెప్పుమని ధృతరాష్ట్రుడు విదురుని అడిగెను. విదురుడు యిటుల చెప్పెను. సాధారణముగ కొందరు మాటలాడిన పిమ్మటను కొందరు కొట్టిన పిమ్మటను భయముకలుగును. కొందరిని చూచినమాత్రముననే భయము కలుగును. కిమ్మీరుడు అట్టివాడు. వాడు బకాసురుని తమ్ముడు. అయోగ్యులలో మొదటివాడు. పరమ దుర్జనుడు. వాని మనభీముడు చంపెను. పాండవులు కామ్యకమను వనములోకదా వాసముచేయుచున్నారు. అచ్చటనేకదా కిమ్మీరుడు మృతుడాయెను. పాండవులు ఆవనమున నొకప్రదేశములో వాసము చేయుచుండిరి ఋషులును ఉండిరి. ఆచట జనసంచారమున్నది. మరియొకచోట నిర్జనప్రదేశములో ఆకిమ్మీరు డుండెను. వాడు వీరిరాకను విని యీ నేనుండు ప్రదేశమున నొక స్త్రీతోడను ఒక బ్రాహ్మణునితోడ వీరు నిర్భయముగ నున్నారు. వీరుండిన నాకేమి గౌరవము. నేడు వీరిని చంపవలయును అనుకొని వాడు వచ్చెను. నేను శూరుడను, వీరుడను, నేను ఉండుచోట సంచరించువారెవరు. వారిని సంహరించెదను. నే డెవరిముఖము చూచితినో అనుచు వచ్చెను. వానిమీద రక్తము కారుచుండెను. వెంటవెంట తినినదాని తుడువడు. చూడుడనుచు వచ్చెను. వాని నోటికి బయట యీమూలలోను

ఆమూలలోను ఒక జానెడు పండ్లుండెను. ఇదియొకపల్లు అదియొక పల్లుఅని తలపకుడు. నేను భుజించునపుడు జనులు ఆల్లాడుచుండ నమిలి నమిలి తిందును. ఎముకలు క్రిందపడును. రక్తమాంసములు లోపలపోగా రెండు బలిష్ఠములైన యెముకలు నోట నిలుచుచున్నవని తలపుడు అని వచ్చునపుడె అట్టహాసము చేయుచు వచ్చెను. వీరు పాండవులని స్త్రీతోడ వచ్చిరని వారిలో ఇతడు భీముడని తెలిసికొని ఓరీ భీమసేనా అనుచు వచ్చెను. ధర్మరాజు తమ్ము తెలుపుకొనెను. వారికిటుల సంభాషణ జరిగెను. కిమ్మీరుడు– నేను బకాసురుని తమ్ముడను. కిమ్మీరుడని నాకుపేరు. ఇచ్చట వసించుచున్నాను. ధర్మరాజు– మేము యెన్నిదినములుగ నిచ్చట నున్నారము. తపదర్శనము కాలేదే. కి– నాదర్శనమైనయెడల మీరు ఉందురా. ఈకామ్యక వనములో జనసంచారము లేని చోటు ఉన్నది. అచ్చట నేను నిర్భయముగ వాసముచేయుచున్నాను. (ధర్మరాజు సామదాన భేదములచేత యెట్టివారినైనను సరిపరచగలవాడు. దండోపాయము అతనికి రుచించదు.) ధ– మిగుల సంతోషము. ఎచ్చటికి వచ్చితిరి. కి– నేను రాక్షసుడను. బకాసురుని తమ్ముడను. జనులను చంపువాడను. మిమ్ముచంపుటకు రాలేదు. మీతోడనుండు బ్రాహ్మణులను చంపుటకు రాలేదు. మీరు అపరాధులు కారు. వీడు మా అన్నను చంపెనా లేదా. (ఔనని భీముడనెను.) హిండింబుని చంపెనా లేదా. ధ– ఔను. కి– వాడు నాస్నేహితుడు. ఎటుల సహింతును. మిమ్ము హింసించను. వీని భుజించెదను. ధ– ఏమిరా యీభీమసేనుని నోట వేసికొనెదవా. నీవలన నగునా. కి– మీరు చూచుచునే యుందురు. వాడు పెద్దదేహము కలిగియున్నా డనుకొంటిరి. ఫుక్కుటి మామిడి పండునువలె నోటవేసికొనెదను. ధర్మరాజు సాత్వికుడు. కిమ్మీరు డిటులనగా వీడు పెద్దవాడు మ్రింగును. మనము సర్వస్వము పోయి అడవికివచ్చి కాలముగడపి పదుమూడు సంవత్సరములు కాగా పోవుదమని యుండగా దైవము అందుకును సహించలేదే అని భీముని కడగంటితో చూచెను. వీని అన్నను చంపితిని. ఆభోజనమునకు వీడు ఊరుగాయగ నుండును. హిడింబాసుర బకాసుర సంహారమును మీరు చూడలేదు. సమ్మతింపుడు అని భీముడు సంజ్ఞచేసెను. భీముడిటుల తెలియపరచగనే సరి నీకు శక్తియుండిన మ్రింగుడు మీయన్నను స్నేహితుని చంపినది నిజమేను అని ధర్మరాజనెను. బాహువృక్ష ముష్టి యుద్ధములు చేసిరి. భీమునికి చంపుటకు శక్తియుండినను పనిలేనందున భుజములకు జిలగానుండెను. కావున తగినవాడని యుద్ధము చేసెను. హిడింబ బక జరాసంధులు మడిసిరి. వీడు నాలుగవవాడని యుద్ధము చేసెను. కడపట వానివీపులో తన మోకాలు నుంచి వాని క్రింద త్రోసి అదిమి కూర్చుండి రెండుచేతులతో గొంతు పట్టుకొని నలిపెను. ఒకదెబ్బకొట్టి చంపెను. ఇటుల అనాయాసముగ బకునితమ్ముడు హిడింబుని స్నేహితుడు అగు కిమ్మీరుని భీముడు చంపెను. ఎందరు వచ్చినను భీముడు చంపును. శ్రమ మగును. రక్తములు అంతయును చూచి స్త్రీయగుటచేత ద్రౌపది జుగుప్సపొంది

యిచ్చట నుండవాదసెను. దేవతలు ఇంద్రుని ముందుంచుకొనినటుల పాండవులు ధౌమ్యాచార్యులను ముందుంచుకొని పోయిరి. ఎచ్చట చూచినను ద్రౌపది భయపడు నని ఆమెను ముందుంచుకొని వారు వెనుక ఉండిరి. ధర్మరాజు భీముని స్తుతించెను. తమ్ముడు వాని స్తుతింపవచ్చునాయనిన స్తోత్రము చేయవలయు ననియు దానిచేత వానికి సంతోషము కలుగవలయుననియు ఫలము కావలయుననియు కాదు. ఆనందము లోపల అణగక స్తోత్రము చేసెను. భీముని కల్యాణగుణములను చెప్పి స్తుతించెను. ఈ వీని చంపి నదే కాదు. మరియును అనేకగుణము లున్నవి. సకలైశ్వర్యమును పోయి యిటుల వచ్చితి మేయని చింతగ నుండెను. భగవంతుడు యిటుల చేసెనేయని యుండెను. వీని చంపుట చేత అనేక యాగములు అనేక తీర్థములలో స్నానములు చేసినటులాయెను. స్వామి సమర్థుడు దుష్టశిక్షణమునకును శిష్టపరిపాలనమునకును పంపెను. అని సంతోషించి ఆనందభరితులై పాండవులు ద్వైతవనమునకు పోయి యుండిరి. నేను తలచినటుల జూదమాడి ఓడిపోయి మరల సంపదను పొంది మరల జూదమాడి వనమునకుపోయి నాయభిప్రాయముప్రకారము దుష్టుని చంపిరి. వారిని ఒక్కసారి చూతము అని స్వామి తలచెను. నిమిత్తములేక స్వామిని దలచువిధము ఒకటి. ఆపదలో తలచువిధము ఒకటి. సంపత్తువచ్చిన పూర్వకాల స్థితిని మరతురు. విపత్తువచ్చినయెడల తాము అల్లాడినదంతయును జ్ఞాపకమునకు వచ్చును. పాండవులు స్వామిని తలచిరి. కృష్ణా విపత్తులో నున్నాము. ఇకమీదను విపత్తులు అడుగడుగుకును వచ్చుచుండును. విపత్తు వచ్చెను అని తలచిరి. స్వామి వచ్చెను. స్వామిని యెవరైనను పిలిచిరా. మనసును బంపిరి. స్వామీ రమ్ము. నీవు వచ్చిన కష్టములు తోచవు. అని తలచిరి. మనసా దయచేసి స్వామిని పిలుచుకొని రమ్ము. పదుమూడు సంవత్సరములు గడుపవలయును. మేము శ్రమతోచక ఆనందభరితులమై గడుపవలయునే. వనవాసశ్రమములోచక గడుపవలయునే. పాండవులైనను భీష్మద్రోణులుండు సభలో జూదమాడిరి. అటుల చేయవచ్చునా అనును. మనసా బ్రహ్మహత్యాది మహాపాపములను చేసినవారిని కాపాడువాడని పట్టము కట్టుకొనెను. ఈసంగతి తెలుపుము అనిరి. స్వామి సర్వజ్ఞుడుగాన బంధులను పిలుచుకొని బయలుదేరెను. వారు భగవంతుని ముందుంచుకొని మేమందరము ఉండిరేమి. రాజసూయయాగములో పనిచేసిరేమి అట్టిపాండవులు భగవంతుని ప్రాణతుల్యులు వారు వనమునకు పోయిరి. మేముండిరేమి అని వచ్చిచేరిరి. స్వామికంటెను వారికి దుర్యోధనాదులమీద ఆగ్రహ ముండెను. స్వామి రాగనే పోయినప్రాణములు వచ్చినటులను పోయిన సర్వస్వమును వచ్చినటులను పాండవులు తలచిరి. భగవత్సంకల్పము భగవద్గీత 4 అధ్యా 8 శ్లోకమటుల అవతరించినవాడ నగుటచేత నేను యిచ్చట నుండియే నాసంకల్పముచేత దుర్యోధనాదులను నాశము చేసెదనని స్వామి అనెను. అర్జునుడు స్వామి యొక్క రెండుచేతులు పట్టుకొని కృష్ణా వారు బ్రతికి యుండవలయును. మేము గడు

వుకాలము కాగనే వారిని సంహరింపవలయును. పేరును కీర్తియును ఉండవలదా. నీవు సృష్టించువాడవు. రక్షించువాడవు. సంహరించువాడవు. మేము వచ్చునపుడు ప్రతిజ్ఞ చేసితిమి. దాని నడుపవలయును. నీవు మధ్యలో ప్రవేశింపకుము. నీవు అనుగ్రహించిన చాలును అనెను. స్వామి యేమి ద్రౌపదీ యనెను. ఆమె హాయని యేడ్చెను. మిగుల ఆప్తులను చూచిన దుఃఖము వచ్చును. ఎవరైనను బిడ్డను కొట్టినయెడల వీధిలో ఊరకుండి అది యింటిలోనికి వచ్చి అమ్మాయని యేడ్చును. అటుల ద్రౌపది కృష్ణాయని యేడ్చెను. వారిని క్షణములో నాశమొనర్తును. పాండవులకు గౌరవము కలుగవలయును. అని స్వామి చెప్పెను. ఔను. అపుడేకద నాకు గౌరవమని పాంచాలి యనెను. అది శూరునిభార్య చెప్పువిధము. రావణుని యిపుడే చంపెదనని హనుమంతుడనగా సీత వలదనెను. పాంచాలి భగవంతుని నిత్యవిభూతి లీలావిభూతులను వర్ణించి ఉండు విధములను వర్ణించి యిట్టినీవు మాకుండియు, భీముని వర్ణించి వీరుండియు, నాతలవ్రాతయిటులాయెనని హాయని యేడ్చెను. భీముని సకల పరాక్రమములను చేసిన సకల కార్యములను చెప్పి సముద్రమువలెనుండు అతనికార్యములన్నిటిని చెప్పి యేడ్చెను. అమ్మా కాలము కర్మము అని కృష్ణుడనెను. కృష్ణా పూలతలను విప్పి వెండ్రుకలను ముఖమున వ్రేలవేసి యేడ్చితినని పాంచాలి చెప్పెను. కృష్ణుడు– నీకటులలోపించినది నేను. పాంచాలి– ఏలకృష్ణా. కృ– భవిష్యత్కాలములో నీవిషయమున అపచారపడిన స్త్రీలు అటుల అల్లాడబోవుచున్నారు. పాం– కృష్ణా అట్టికాలము వచ్చునా. కృ– వచ్చును. పాం– నీవు సంహరించెదవా. కృ– వలదంటివే పాండవులకు అట్టిశక్తినిచ్చి వారిచేత చేయించెదను. పాం– చూడవచ్చినవారును అటులే సమాధానము చెప్పుచుందురు. కృ– పాండవులు దుర్యోధనాదులను చంపి మహారాజులౌదురు. నీవు పట్టరాణివగుదువు. అటుల కాకున్న నేను కృష్ణుడు పరబ్రహ్మము కాను. పాం– సరి కృష్ణా జ్ఞాపక ముంచుము. పాంచాలియును వాసుదేవుడును నిండినసభకు వచ్చి నిలిచిరి. కృష్ణా యిపుడు అట్టహాసము చేసెదవు. అపుడు యెచ్చట నుంటివని ధర్మరాజనగా ఆసమయములో ద్వారకలో నుండిన రాక ఉందునా. అపుడు కలహము యేర్పడెను. శిశుపాలుని స్నేహితుడగు సాళ్వునితో పోరు కలిగెను. బావా వచ్చునదంతయును నీవలననే. ఎంగిలెత్తుచుండగా నాకేల అగ్రతాంబూలము యిప్పించితిరి. శిశుపాలుని చంపగా సాళ్వుడు కోపించి నాయూరికిపోయి ముట్టడించెను. నేను పోకపోయిన ఊరు నాశమైయుండును. నేను మరునాడే పోయియుండిన బాగుగ నుండియుండును మిమ్ము విడిచి పోవుటకు బుద్ధిపుట్టక యిచట నుంటిని. వాడు బాలురతో యుద్ధమారంభించెను. శివునివరముచేత సౌభవిమానమును పొందెను. అది నదులు వృక్షములతో గూడి పట్టణమువలె నుండును. ఆపట్టణముతోడ పోయి శత్రుల పట్టణముమీద వాడు దిగును. వాడు బిడ్డలతో యుద్ధము చేయుచుండెను. కుడిచేత ఖడ్గముపూని వసుదేవుని శిరస్సునరు

కునటుల మాయచేసెను. నేను క్రిందపడి మూర్ఛనొందితిని. ఈరీతిగ కష్టపడితిని. కావున రాలేదు. నేనుండిన యిటులై యుండునా అని కృష్ణుడు సమాధానము చెప్పెను. ఇపుడు నాశము గావింతుననిన మీకును పాంచాలికిని యిష్టము లేకున్నది. అడుగడుగునకు వచ్చుచుండెదను అని బయలుదేరెను. సుభద్రను అభిమన్యునిసహా పాండవులు పిలుచుకొని వచ్చిరి. మీరును ఉండ నేలయని కృష్ణమూర్తి సుభద్రను కుమారుని పిలుచుకొని, తాము వచ్చిన నవరత్న ఖచిత స్వర్ణరథమున వారిని కూర్చుండబెట్టుకొని ద్వారకకు పోయిరి. పాండవుల బావమరదియగు ధృష్టద్యుమ్నుడు వచ్చెను. వాడు పాంచాలియొక్క రేవుపుత్రులను పిలుచుకొని స్వపురమునకు పోయెను. పాండవులు వేదవేదాంగ పారంగతులను ఉంచుకొని సామాన్యజనులను ఊరికి పంపిరి. వారికి కావలసినవారు పాండవులవలన మనవారు చెడిరనుకొందురని పంపిరి. ఆజనులు పాండవులతోను పాంచాలితోను చెప్పి కన్నీరు విడుచుచు యుధిష్ఠిరుని అనుమతిపొంది పోయిరి. జ్ఞాపక ముంచుడనియు పోయిరండనియు లేచి నమస్కరించియు వారివారి యోగ్యతకు తగునటుల మర్యాదచేసి పంపిరి. యోగ్యునికి తక్కువగను అయోగ్యునికి అధికముగను మర్యాద చేయరాదని తా మాచరించి చూపిరి. ఇటు లుండునపుడు మార్కండేయ మహర్షి వచ్చెను. మహాతేజస్వి. పాండవులు నారవస్త్రముల ధరించి కందమూలాదులు భుజించుచుండిరి. భగవద్భక్తి జ్ఞాన వైరాగ్యములు గలవారు. భాగవత సల్లాపము లభించెను. వారు యిపుడే శ్రీమంతులైరి. (అవిచ్ఛిన్న భగవత్కైంకర్యలాభలక్ష్మి గలవారైరి.) మార్కండేయుడు వారియొద్దకు వచ్చి పాండవులను ధౌమ్యాచార్యులను దర్శించి శాస్త్రార్థములు ప్రవచనముచేసి ధర్మపుత్రా యేమిచేయబోవుచున్నావు. ఇపుడు నాలుగుదినములాయెను. చాలునని తోచును. కొంతవరకుకాగా ఊరికి పోదమని తోచును. మాట తప్పినటులగును. ఏమిచేసెద రనెను. ఆయాకాలములకు చూచుకొందమని పాండవు లనిరి. అదియే కూడదు. ఎన్ని కష్టములు వచ్చినను పోరాదు. పదునాలుగవయేట పోయి వారిని సంహరించి రాజ్యమును గ్రహించవచ్చును. ఈలోపల పోకూడదు అనిచెప్పి పాండవులతోను ధౌమ్యాచార్యులతోను వారితోడ నుండువారితోను చెప్పి పోయిరి. రాముడు దండకారణ్యములో ప్రవేశించగనే ఋషులు వచ్చినటుల పాండవులు పోగా దాల్భ్యుడను ఋషి విశేషముగ స్తుతించెను. అందరును ఆహా అటులా యనిరి. దేవసభలో ఇంద్రుడు కూర్చుండియుండగా మహర్షులు స్తుతించునటుల తోచెను. పరదేశులు మాటలాడునటుల తోచలేను. దాల్భ్యుడు మొదలగువారు స్తుతించిపోయిరి.

— —

పదుమూడు నెలలు కాగనే భీమాదులకు సహ్యము కాలేదు పదుమూడు సంవత్సరములుగడుపవలయునట అన్న యిటు లనుచున్నాడు. దాల్భ్యుడును చెప్పిపోయెను అని వారు నలుగురును అనుకొని పాంచాలివలన యీకార్యము కావలయునని తలచి, పాంచాలీ నీవు పోయి సరిపరచు మనిరి. భర్త తనమాటను వినునంతటి ప్రీతిపాత్రురాలుగ భార్య ఉండవలయును. అందముగ నుండవలయును. చెప్పుటకు తగినటుల పండితురాలుగ నుండవలయును. స్వరూపము బాగుగ నుండవలయును. ద్రౌపది యిన్నివిధములుగ నుండినందున వారు చెప్పిపంపిరి. పాంచాలి ధర్మరాజునొద్దకు పోయి పదుమూడు నెలలు కాగాపోవచ్చునని ధర్మశాస్త్రమున్నది. పదుమూడు సంవత్సరములు గడుపవలయునని తలచుట యోగ్యులవిషయమున అయోగ్యులయెడనా అటుల తలపవలయును అని అనేక శాస్త్రప్రమాణములు తెలిపి యిక తమ తేజస్సును జూపుడు. పదుమూడు సంవత్సరములు గడువ నేల అనెను. ధర్మరాజు నలుగురు తమ్ములు చెప్పిరని తలచి పాంచాలీ నీవు వచ్చినది మొదలు యెన్నియో కష్టముల బడితివి. ఇటుల మాటలాడలేదు. నీయోగ్యతను విడువకుము. వారు నలుగురును దుర్బోధనచేసి పంపినటు లున్నది. నీబుద్ధికాదు. ఇక యిచట నుండిన కోపము వచ్చును. పొమ్మనెను. ఆమెపోయి సంగతిచెప్పెను. మాదుర్బోధనయాయని భీముడు పెద్దశ్వాసముతో ధర్మరాజునొద్దకు వచ్చెను. కొట్టుటకు కాదు శ్వాసవచ్చుచుండెను. అన్నయొద్ద అణగి అనేక శాస్త్రప్రమాణములు చెప్పెను. ఇంద్రుడు అసురులను సంహరించునటుల యుద్ధము చేయవలయును. ఇటు లుండిన కుంతికిక దా గౌరవము. దుర్యోధనునియొద్ద నుండు శ్రీని యుద్ధముచేసి పొందుము అనెను. అదెటులరా యని ధర్మరాజు అడుగగా నేనున్నానని భీముడనెను. భీమా సరి పదుమూడేడులని మనము ప్రతిజ్ఞ చేసితిమికదా. పదుమూడు నెలలై పదునాల్గవ నెలలోనే పోయిన వారు రేమైనను చేయరా అని ధర్మరాజు అడుగగా, అన్నా మనము యెటుల చెప్పితిమో అటుల పండ్రెండు నెలలు గడచెను. పదుమూడవ నెలలో మనల నెవరును యెరుగలేదని భీముడు చెప్పెను. ఏమిరా యిటు లనుచున్నావని ధర్మరాజనగా ఒక సంవత్సరము వ్రతము చేయుటకు సాధ్యముకానియెడల ఒకమాసములో చేసి ముగించవచ్చునని వేదమున నున్నది. ఏమి వచ్చితిరని వారడిగినయెడల పదుమూడు నెలలాయెను. పదునాలుగవ నెలలో వచ్చితిమని చెప్పవచ్చును. సంవత్సర ప్రతినిధి మాసమని భీముడు చెప్పెను. ఓరీ భార్యను పంపి ఫలించకపోగా శాస్త్రమునుసహా చూచి తెచ్చితివా. అది యెవరికి. శక్తిలేనివారికి కదా. ఇపుడు నీకేమి అశక్తి. పదుమూడు సంవత్సరములు గడచిరేని తీరవలయును అని ధర్మరాజనెను. సరి శక్తులము. పదుమూడేండ్లు గడపుదము. పదునాలుగవయేట మనముపోయినపుడు వారు యీయకున్న యెడల యుద్ధము జరుగవలయును. అపుడు కూడదనరాదు. మీరు చేయుడు నేను పోయెదననరాదు. మీరు ముందుగ శస్త్రమును యెత్తవలెను. శంఖపూరణము చేయవలయును అని అడిగిరి. ధర్మరాజు

అటులే చేయుడనెను. యుధిష్ఠిరుడనగా యుద్ధములో స్థిరముగ నుండువాడని యర్థము. కుంతీపుత్రుడగుటచేత మాటతప్పడు. ఆయన సమ్మతించెను. హంసవాదము ముగిసెను. వాడు అయోగ్యుడు. రాజ్యము నీయడు. పదుమూడుసంవత్సరములు వనవాసముచేసి పోయిన జనులు పాండవులెవరందురు. వారికి దుర్యోధనునిమీద ప్రీతియుండును. యుద్ధము కలుగును. వానికి సహాయము బలము యేర్పడును. తగుసాధనములు లేవేయని ధర్మపుత్రుడు యోచించెను. ఎచటను ఉండువాడు వేదవ్యాసుడు వచ్చెను. నేను తాతను భగవాన్ కృష్ణుడు మీయింటిదాసుడు. సహాయము లేదని చింతింపనేల అనుచు వచ్చి యుధిష్ఠిరా చింతించితివా. తెలిసి వచ్చితిని అనెను. తాతా మాయొద్ద నేమున్నది. బాణమున్నదా. రథమున్నదా. అని ధర్మపుత్రుడనగా నేను మంత్రము నుపదేశించెదను. దాని నేదైవమునుగూర్చి జపించిన ఆదైవము వచ్చి పనిచేయును. వచ్చియేతీరును. స్వామి తోడ్పడును నేను వచ్చుచుండెదను. భయపడకుము అనెను. వారికెంత సంతోషమై యుండును. తాతా రథ గజ తురగ పదాతులెందుకు. సకలార్థప్రదమైన మంత్రమును ఉపదేశింపుడు తక్కువేమి అని ధర్మనందను డనెను. పాశుపతాస్త్రము పాండవుల యునని తలచి దయానిధిగాన ప్రతిస్మృతియను మహామంత్రమును ధర్మరాజునకు ఏకాంతమున నుపదేశించి అంతర్ధాన మొందెను. స్థలమును మార్చుచుండవలయునని పాండవులు కామ్యకవనమునకు వచ్చిరి. అచ్చట జను లేమనుకొనుచున్నారు. కిమ్మీరుడను దుష్టుడు పోయిన ప్రదేశము యెటులున్నదని చూడగోరి పోయిరి. అపుడు పాంచాలి తొందరవలన తోడనే పోయియుండిరి. మునుపు వేదాధ్యయనము అగ్నిహోత్రములు లేవు. ఇపుడు పోవునపుడే వేదఘోషము వినబడెను. కామ్యకవనముచేరిరి. తాతవచ్చి ఉపదేశించినదానిని శుభముహూర్తమున చెప్పెదనని ధర్మపుత్రుడనెను. వ్యాసుడు అర్జునునికి ధర్మరాజుకును సముదేకద. ధర్మరాజుకు యేల చెప్పెననగా మంత్రమును తండ్రి బిడ్డలకు ఉపదేశించవలయును. తండ్రిఅసమర్థుడైనను లేకపోయినను పితృతుల్యుడగు జ్యేష్ఠభ్రాత ఉపదేశించవలయును. కావున ధర్మపుత్రునికి చెప్పి తమ్ములకుచెప్పించకోరి వ్యాసుడు ధర్మపుత్రునికి చెప్పెను. దాని ధర్మరాజు అర్జునునికి ఉపదేశించెను.

## (31) కిరాతార్జునీయము.

మనసు చంచలమైన దగుటచేత బంధువులతోడ నుండరాదని తలచి, అన్నా యిచటనుండిన అర్జునా యెండగనున్నది వానవచ్చుచున్నది నడుమలో కూర్చుందుము అందురు. ఎంతో శ్రమపడవలయును. ఎచ్చటికైనను పోయి మనసును సరిపరచుకొనివచ్చెదనని అర్జును డనగా అటులే చేయుమని ధర్మపుత్రు డనెను. అర్జునుడు హిమవత్పర్వతమునకు పోయి తృప్తిలేనందున గంధమాదన పర్వతమునకు పోయి అచ్చటినుండి ఇంద్రకీలక

మను పర్వతమునకు పోయి యిచ్చట తపమాచరింపవచ్చునా యని యోచించుచుండెను. అపుడు అశరీరవాణి (అనగా కనుబడక వినబడుమాట) ఓరీ యిదియే మంచి స్థలము ఇచటనే నిలువుము అని పలికెను. అర్జును డాపలుకు లాలించి ఆహా పెద్దలెవరో అను గ్రహించి చెప్పునటు లున్నదే. తండ్రి కొడుకునకువలె ప్రియముతో చెప్పునటు లున్నదే అని యోచించుచుండగా నొకప్రకాశము కనుపడ్డి యొక పురుషుడు సమీపమునకు వచ్చెను. అతని జూడగా మహర్షిగ తోచెను. అయ్యా మీ రెవరని అర్జును డనగా యింటే వసింపుమని చెప్పినవాడను నేనే యని అత డనెను. తా మెవరని అర్జును డడుగగా నే నిందు వసించు మహర్షినని అత డనెను. జ్ఞానదృష్టిచేత నాయోచన తెలిసి చెప్పితిరి. నే నిందే యుండవచ్చునా యని అర్జును డడుగగా మహర్షి తనరూపమును మార్చి ఇంద్రుడుగ కనుబడెను. తండ్రీ! నీస్వస్వరూపములో రాక యిటుల వచ్చుటకు కారణమేమని అర్జును డడుగగా వైదికవేషములో వచ్చిననే నమస్కరింతువు. నామాటను నమ్ముదువు. ప్రక్కయింటి శాస్త్రి మీదిభక్తి తండ్రిమీద నుండదు. తండ్రి మహాజ్ఞానియైనను యితనికి లౌకికము తెలియదని యనును. అందుచేత నటుల వచ్చితిని. కడవరకు మోసము కూడదని నారూపము జూపితిని. అర్జునా నీవు ఒక పెద్దదైవమును స్వాధీనపరదుకొనవలయును. బ్రహ్మదేవుడన్ననో వైదికుడు. తన లోకముననుండి సృష్టి చేయుచుండును. ఇక విష్ణు శివులు దుష్టనిగ్రహ శిష్టపరిగ్రహము చేయుదురు. విష్ణువన్ననో మీయింటికి తిరుగుచుండును. మీయింటి భృత్యుడై యుండును. మీకు బంధుడు స్నేహితుడై యున్నాడు కాన స్వాధీనుడేను. ఇక పరమశివుని నారాధింపుము అని చెప్పి ఇంద్రుడు ఆమంత్రముయొక్క అర్థమును తెలిపి అనేకసంగతులుచెప్పి ఆరాధింపవలసిన విధముచెప్పి అంతర్ధానమొందెను. అర్జునుడు అత్యుగ్రముగను అతిఘోరముగను తప మాచరించెను.; భగవద్గీత 6 అధ్యా॥ నిరూపింపబడినటుల పరమశివుని మనసుననుంచి ప్రథమమాసమున మూడుదినములు నిరాహారుడై ధ్యానముచేసి మూడుదినములు కాగా ఒకపర్యాయము కనుతెరచి ఫలములను భుజించి, మరల మూడుదినములు తపమాచరించుచుండెను. ప్రథమమాస మిటుల గడపి, ద్వితీయమాసమున ఆరుదినములు ఆహారము లేకుండ్రి ఫలములను భుజించుచుండెను. తృతీయ మాసమున పదునైదు దినములు నిరాహారుడైయుండ్రి ఒకసారి ఫలములు భుజించెను. ఈమాసమును నిటుల గడపి చతుర్థమాసమున నిరాహారుడై చేతులెత్తి నేత్రములను సూర్యబింబమునజేర్చి శ్వాసమును నిరోధించి ఉగ్రతపము గావించెను. కర్ణుని నాకుశత్రువును నేల యేర్పరచితిరని సూర్యునిపైడ దృష్టినుంచెను. అర్జునుడు పంచాగ్నిమధ్యమున తపమాచరించెను. నాల్గుప్రక్కలలోనే కద అగ్నుల నుంచుకొందురు.పంచాగ్ను లెటులగు ననగా ఐదవవాడు సూర్యుడు. అనేకకోటి యోజనములలోనుండు సూర్యుని చెప్పెదరాయనిన మిగుల శూరుడుగ నుండ్రినయెడల పరమదూరస్థుడైనను యెత్తి చెప్పవలసి వచ్చును. తేజస్సులను చెప్పునపు

డు పంచాగ్ని మధ్య నుండు సూర్యుని చెప్పునటుల. అని మాఘకావ్యమున చెప్పబడినది. అర్జునునికి ధనంజయుడని పేరు. అగ్నికిని ధనంజయుడని పేరు. తనపేరుగలవాడు సహాయముగ నుండనిమ్మని నాలుగుప్రక్కలలో అగ్ని నుంచుకొనెను. ఇటుల తపమాచరించుచుండగా శ్వాస లోపలనిండి స్థలములేక బ్రహ్మరంధ్రమును భేదించుకొని అగ్నిజ్వాల పొగవలె పోయి త్రైలోక్యమును వ్యాపించెను. ఇది యేమి త్రిలోకములను కాల్చునటులున్నదని మహర్షులును దేవర్షులును భయపడ్డిరి. ఎల్లవారును చేరి పరమశివునివొద్ద కేగి మీరు రావలయును లేకున్న అనర్థము వచ్చును. శీఘ్రముగ వర మొసగవలయును అని చెప్పునటుల నిర్ధారించుకొనిరి. పురుషకారము చేయుటకై నారదుని తమతోడ బిలుచుకొని పోవునటుల నిశ్చయించి యతని దలచిరి. మూడులోకములలో గ్రుమ్మరుటకు నారదునికి ఫ్రీటికెట్టు కలదు. అనగా నిరాటంకముగ పోవచ్చును. కావున నన్నేల తలచితిరని వచ్చెను. ఈతపోమహిమమును జూచితిరా యీసంగతి పరమశివుని కెరిగించి శీఘ్రమున దీని నిలుపునటుల చేయవలయును అనిచెప్పి యెల్లవారును నారదుని వెంటబెట్టుకొని శివునివొద్దకేగిరి. నారదుడు తనతోడ వచ్చినవారిని ద్వారమున నిలిపి తాను లోపల పోయెను. నారదా సమాచార మేమని శివు డడుగగా పిమ్మట మాటలాడవచ్చునని యతని పిలుచుకొని వచ్చి ద్వారమందుండువారిని జూపెను. మహర్షులారా యిదేమి ఇందరు వచ్చితిరని శివుడడుగగా మహర్షు లనుడు అర్జునుడు యేర్పడగనే మేమందరము అల్లాడుచున్నామని మహర్షు లనిరి. నారదా వీరిటు లనుచున్నా రేమియని శివు డడుగగా నారదుడు కనుసైగ చేసెను. మహర్షు లందరు శివుని స్తోత్రముసేయ నారంభించిరి. పార్వతీసమేతుడైన శివుని పొగడ్డిరి. అంతమాత్రము చాలదు. పాదముల పడుడని నారదుడు తెలుపగా వారు మనసార సాష్టాంగ నమస్కార మొనర్చి పొగడ్డిరి. శివుడు తనప్రక్క నిలిచియుండు నారదుని జూచి యీస్తోత్రములేమి సంగతి నెరిగింపుమని యడుగగా పరమశివా నీకు తెలియనిదా. వినను నానోట చెప్పగా వినవలయునని యెంచితివి. చెప్పెదను. పాండుమహారాజు తనయుడు మిగుల తపము గావించుచున్నాడు. ఆపద్బాంధువని నమ్మి అటుల చేయుచున్నాడు. మీరువచ్చి కరుణింపవలయును. అని నారదు డెరింగించెను. నన్ను రమ్మని పిలుచుచున్నారు. రాకుండిన అనర్థము వచ్చుననుచున్నారు. అతడు చేయునది అంతగొప్పతపసా యని శివు డడుగగా, పరమశివా దేవర్షులు బ్రహ్మర్షులు దేవతలు అందరును వానితపసుచేత జ్వలింపబడుచున్నారు. శీఘ్రముగవచ్చి వానికి యేమికావలయునో దాని నీయవలయును. కొంత తామసించినయెడల లోకమే నష్టమగును. బ్రహ్మ మరల సృష్టిచేయవలసి వచ్చును. అని నారదుడు చెప్పగా శివుడు నవ్వుకొని, మహర్షులారా నేను అతిత్వరలో వచ్చి వాడు కోరుదాని నిచ్చెదను. అని అభయప్రదానముచేసి వారిని పంపెను. పిదప పరమశివుడు బయలుదేరి భార్యను జూచి పార్వతీ పాండుపుత్రుడట. వానికి వర మిచ్చునటుల తలచితిని.

పోదునా యనెను. నేను వచ్చెదనని పార్వతి అనెను. అచట వేడుక లేమియును లేవు. వరమిచ్చివచ్చుటకు నీవేల రావలయు నని శివు డనగా అసంగతి అటుండనిండు. అర్జునుడు మిగుల శూరుడని యందురే బాగుగ యుద్ధము చేయునటనే. వానియుద్ధమును చూడవలయునని కోరుచున్నాను అని పార్వతి యనెను. ఇపుడే చూడవలయునాయని శివుడనగా ఇపుడు కాకపోయిన నెపుడు చూతునని పార్వతి యనెను. తపము గావించుచున్నాడు కదా యని శివు డడుగగా ముందు కలహామునకు యీడిచి పిదప మనమిద్దరు గూడియే అనుగ్రహింతమని పార్వతి చెప్పెను. శివు డంగీకరించి వృషభారూఢులై నిజరూపముతో పోయిన అర్జునుడు తమ్ము నమస్కరించి పూజించునని తలచి వేఱురూపముతో పోవలయు ననెను. ఎట్టులైనను సరి, యుద్ధము చూడవలసినది ముఖ్యమని పార్వతి యనెను. పిదప శివుడు వేటకాని వేషము ధరించగా పార్వతి వాని భార్య రూపమును ధరించెను. కైంకర్యార్థమై శిరమందున్న చంద్రుడు తనయజమానుడు వేటకాడుకాగా తానును మారదలచి నెమలిపింఛమాయెను. పరమశివునియొద్ద నుండిన సామానులు వేటకాని సామాను లాయెను. ప్రభుడగు శివుడు వేటకాడుకాగా అతని కింకరులగు భూత ప్రేత పిశాచములు వేటగాండ్రైరి. ఇటుల శంభుడాదిగాగలవారు కైలాసపర్వతాగ్రమునుండి దిగిరి. శివు డీరీతి వేటకాండ్రతోడ బయలుదేరగా, నాలుగు వేదములు వేటకుక్కలై కూడ నడిచెను. ఆకుక్కలు రూపమున చిన్నవై యుండి తోకలెత్తుకొని యిచటినుండి యచటికి యచటినుండి యిచటికి పరుగెత్తుచు రోజుచు శ్రమతో నోరు తెరచుకొని వచ్చుచుండెను. నాలుకనుచాచి యెంగిలి కారుచుండగా వచ్చుచుండెను. కుక్కయెంగిలి పడినచోటును గోమయముతో శుద్ధిపరుపవలసియుండగా యీజొల్లను మహర్షులు గంగాదిజలములవలె కన్నుల నద్దుకొనిరి. కుక్కలజొల్లుతో గూడిన మట్టిని మహర్షులు తలపై వేసికొనిరి. వేటకాండ్రయొద్ద కొన్ని మచ్చికపడిన మృగము లుండును. వానిని విడిచి క్రొత్తమృగములను పట్టుకొందురు. బాలుసుసహా మచ్చిక పావురమును బంపి మరియు నాలుగు పావురములను బట్టుకొందురు. శివునియొక్క హరిణము మచ్చికపడిన మృగమాయెను. పరమశివు డిటుల సకలసన్నాహములతో పోవునపుడు హిమవత్పర్వతమును దాటవలసివచ్చెను. వాహనము లేక కాలినడకతో వచ్చువారికి మంచున పాదములుంచుటకు కష్టముగ నుండును. కైంకర్యము చేయుటకిదియె సమయమని వనదేవతలు చెట్ల నాడించగా పుష్పములు క్రిందపడెను. శివుడు సుఖముగ పోయెను. ఒక్కొక వేటకానికి ఒక్కొక ఏనము స్వంతమైయుండును. అందందుండు వేటకాండ్రు పరమశివుని యతని అనుచరులను జూచి వీరెవరు, పట్టుడు అనుచు సమీపమునకు వచ్చి ఓరీ యితడు వేటకాడు కాడు. మహాత్ముడుగ నున్నాడు. ఇందేదో విశేషమున్నదని చెప్పుకొని నమస్కరించి పోవుచుండిరి. ఆకాశమున దేవగంధర్వ కిన్నర కింపురుషాదులు మహర్షులు మున్నగువారు యిదియేమి అపూర్వ వేషముగ నున్నది అనిరి.

భజించిరి.మరియు విమానవేగముతగ్గించి నిలిచి అంజలిచేసి జగన్మాతాపితలమీద పుష్పవృష్టిగురిపించిరి.పిమ్మట వారు అర్జునుకుండు చోటును చేరిరి. పార్వతీ! అతపమాచరించువాడే అర్జునుడు చూడుమని శివుడనగా పార్వతికి పుత్రవాత్సల్యము కలిగి, నాథా, మనకెందరు బిడ్డలున్నారని యడిగెను. సుబ్రహ్మణ్యుడు విఘ్నేశ్వరుడు,అను నిరువురే కదయని శివుడనగా, నాథా అటు లనకుడు. నేటినుండియు అర్జునునితోడ మనకు ముగ్గురు పుత్రులని భావింపుడని పార్వతియనెను. సకలప్రాణులకు శుభము నిచ్చువాడగుటచేత శివుడనబడుచున్నాడు. ఇచ్చునదిగాన శివ యని ఆమెకు పేరు. అర్జునుడు అట్టివారిని అనన్యభావముతో శరణు పొందితినని లయించి యుండెను.శివుడు మూకాసురుని ప్రేరేపించగా వాడు అడవిపందివేషముదాల్చి మృగములను పక్షులను బెదరించుచు ఘోరరూపముతోవచ్చి అర్జునుని నారవస్త్రములో దూరెను. అర్జునుడపుడు కన్నుతెరచి ధనుసునెత్తిఎంచి బాణమును నెక్కుపెట్టి వేయబోయెను. ఆసమయమున వేటకాడు వచ్చి ఓయీ బాణము వేయకుము. దీనిని బహుదూరమునుండి తరుముకొని వచ్చితిని. నేను వధింపవలయును అనెను. ఓయీ నీవు నేనని యేమి. ఇది దుష్టమృగము. దుష్టశిక్షణము శిష్టపరిగ్రహము చేయుటకై పుట్టిన క్షత్రియుడను. నేనే బాణము వేయవలయును అని అర్జునుడనగా, పార్వతీ చూచితివా. ఓయీయని యెటుల అగౌరవముతో మాటలాడుచున్నాడోయని శివుడనెను. ఇదియే మంచిమార్గము. కొంతవరకు వాని దూషణను సహింపుడు అని పార్వతి అనెను. పిమ్మట యిరువురికిని పెద్ద కలహము జరిగి యిరువురును బాణములు వేసిరి. మృగము చచ్చెను. అన్నదమ్ములు తండ్రిసొత్తును పంచుకొనునటుల సమానసామర్థ్యముకల రెండుబాణములును మృగముయొక్క ప్రాణములను పంచుకొని భుజించెను. ఓహో వలదనిన యేల వేసితివని వేటకాడును, నేను క్షత్రియుడను నీవేల వేసితివని అర్జునుడును కలహమాడిరి. ఈసంభ్రమమును జూచుటకై నారద సనక ఇంద్రాదులు ఆకాశమార్గమున నిలిచిరి. క్రింద వేటకాండ్రును ఋషివేషియైన అర్జునుడు బాణముతోను ఉండిరి. ఓరీ భార్యను ప్రక్కనుంచుకొని గౌరవమునకై మాటలాడెదవా చూతుము. ఈక్షణమున నీభార్యగతి యేమగునో. (అనగా నీవు మృతినొందుదువని యర్థము.) ఓరీ నీకు వేటకాండ్ర సంప్రదాయము తెలియదు. నీవు వారిలో నధముడవు. భార్యకొరకు శూరునివలె మాటలాడుచున్నావు. నీభార్య వినుచున్నది. పళిపళిమను ఆమెయొక్క కమ్మలు క్రిందపెట్టునటుల చేసెదను. (అనగా వైధవ్యము కలిగించెదనని అర్థము.) అని అర్జును డనెను. పైవారు యీమాటలు విని అయ్యో అధమపిల్లకాయా నిన్ను చంపెదననుచున్నాడు నీభార్యను విధవనుగ చేసెదననుచున్నాడు. తెలియక మాటలాడుచున్నాడు. తెలిసి సేవింపరాదా యనుకొనిరి. ప్రణతార్తి హరుడు. వాని నాశ్రయించినయెడ ఆప్రభువు వంగినవారిని కాపాడునే యనుకొనిరి. అర్జునుడు తమ్ము తెలియక దూషించుచుండుటను విని అయ్యో నన్ను

అగౌరవముతో దూషించి పలుకుచున్నారు. నాభార్యనుసహా తిట్టుచున్నారు. నేను శాంతముతో నడుగుమాటకు ఉత్తరమీయుడు. కృష్ణాజినము మొదలగు లక్షణములతో గూడి ఋషివైయై కాన్పించుచున్నారు. చదివియుండునటుల తోచుచున్నది. ఈకార్యము మహర్షులు చేయవలసినదియా• లేక వేటకాండ్రు చేయవలసినదియా, హింసకూడదని పురాణములలో చెప్పబడలేదా యని శివు డడిగెను. ఓరీ నేను బాణము వేయుటకు సిద్ధుడనై యుండగా నీవు నీభార్యను మెప్పించుటకు వచ్చితివో, ధర్మశాస్త్రములు చెప్పుచున్నావు. నేను చేసినకార్యము పొరపాటైనదని చెప్పి నామన్నింపువేడి నమస్కరింపుము. నేను ఋషి నేయని యొప్పుకొని పదివేల బాణములు వేయుదును. అధర్మమని చేయను. నన్ను సామాన్యుడైన ఋషియని భావించితివా. అర్జునుడను. గాండీవిని. వేడుక చూడుము అని అర్జునుడు పరమశివుని శిరమున అనేకబాణములు వేయ నారంభించెను. శివుడు కదలకుండెను. మీరును కొంత కాలుచేతులు ఆడించినకదా వాడు బాగుగ యుద్ధము చేయునని పార్వతి చెప్పగా శివుడటులే చేసెను. నే నెవడను సవ్యసాచినిగదా అనిచెప్పుచు అర్జునుడు బాణవర్షము కురిపించెను. అపుడు శివభృత్యులకు కోపమురాగా ఓరీ మనము యిందరము ఉండగా మనయజమానుని హింసించుచున్నాడు అతనిమీదికి పోవుదము రెండని వారు లేచిరి. వారిలో నొక్కడు పోరినను అర్జునుడు చచ్చును. అందుచేత పార్వతి వారిని జూచి ఓరీ యీసంగతిలో మీరేల ప్రవేశించెదరనెను. ఆమెకే యిష్టముండగా మనకేమియని వారు ప్రయత్నమును మానిరి. కయ్యమునకు వియ్యమునకు సరిసమాను లుండవలయునుకదా అపుడే శూరుడు సకల సంగతులను జూపుననని పార్వతి అనగా పరమశివుడు ధనుసునెత్తి వంచి బాణములు వేయనారంభించెను. అర్జునుడు బ్రతికియుండవలయునను తలపుగల పార్వతి తనభర్తబాణముచేత బిడ్డ సుఖపడవలయును, పరమశివునిబాణము భక్తులను కాపాడవలయును. అభక్తులను హింసింప నిమ్మ అని మంత్రము చెప్పుచుండెను. పార్వతి యిటుల పలుకుచుండగా పరమశివునిబాణములు పుష్పములవలె అర్జునునిపై పడుచుండెను. అర్జునుడు సకల యుద్ధమర్మములను జూపెను. పార్వతీ అన్ని విశేషములను చూడుము. పిమ్మట చూడలేదని చెప్పబోయెదవు అనిచెప్పి శివుడు యుద్ధముచేయుచుండెను. అపుడొక విశేషము జరిగెను. అర్జునుడు బాణవర్షము గురిపించుచుండగా నవి శివుని తలలోపల దిగిపోవుచుండెను. అర్జును డపుడు ఓరీ వేటకాడా బాణములను లోపల దించుచున్నావా. ఇదియొక మాయయా అని ధనుస్సుయొక్క అడుగు మొద్దుతో శివునితలమీద కొట్టెను శివునితల పగిలెను. అయ్యో వృషభారూఢులమై రాకపోతిమే అని పార్వతిదుఃఖించి ఆకులరసములు పిండి తన పట్టువస్త్రమును చింపి ఆగుడ్డతో నొత్తుచుండెను. శివుడపుడు పార్వతీ వీడు బాగుగ కొట్టెను. శూరుడు. ఏమిసామర్థ్యమని స్తుతించి బాణముతోడ విల్లును సహా లోపల దించెను. ఓరీ బాణము వలను. బాహుయుద్ధము వృక్ష

యుద్ధము ముష్టియుద్ధము చేయుదమని అర్జును డనగా, యిక యుద్ధము నిలిపిన చాలునని పార్వతికి తోచెను. యుద్ధము నిలుపుమనిన నిలుపడని యెంచి శివుడొక దెబ్బ గట్టిగ వేయగా అర్జునుడు మూర్ఛ నొందెను. అయ్యో వాని నేమియో చేసి చంపితిరే యని పార్వతి అనగా భయపడకుము. వాడు లేచును. అని చెప్పి కొంతదూరముపోయి శివుడు పరివారముతోడ నిలిచెను. కొంతసేపటికి అర్జునుడు మూర్ఛనుండి లేచెను. అర్జునునికి కోటిసూర్యు లటుల ప్రకాశము తెలిసెను. ఆకాశమున దేవాదులును కొంతదూరమున వృషభము దానిమీద శివుడు అగుపడిరి. ఆవృషభము మొరటుతనము చేయునపుడు దానిగొంతులో గంటలు శబ్దించెను ఊ హూ హూ యనుటయు గంటశబ్దమును రెండును చేరగా అర్జునునికి శివుడు వచ్చినాడను ఆనందము కలిగెను. శివునికి వెనుక కూర్చుండి పార్వతి బెదరుచుండిన వృషభమును జూచి భయపడి శివుని గట్టిగ పట్టుకొనబోయెను శివుడు పెద్ద పొట్టగలవాడగుటచేత ఆమెచేతులు పట్టలేదు.పొట్టకు సగమువరకు అతడు ధరించియుండిన హారములవరకు వచ్చెను. కమలహారములలో చేయిపడి నఖములు వెళ్లెను. అపుడు దేవతలు పుష్పవృష్టి గురిపించిరి. జాజిమల్లె పుష్పములు పైనుండి పడునపుడు చూచువారికి నక్షత్రములు పడునటుల తోచెను. మరియును శివుని తలయందుండు తమ భర్తయగు చంద్రుడు అర్జునునిచేత కొట్టబడినాడని విని అతనిగతి యేమయ్యెనో చూచి సమాధానము చెప్పవలయునని యెంచి క్రిందికి దిగివచ్చు నక్షత్రములటుల తోచెను. సుక్కులుగ నుండిన వేదములు జట విభూతి దర్భ కృష్ణాజినము ధరించి బ్రహ్మచారు లటుల వేదములు చెప్పుచు నిలిచినవి. నారద తుంబురులు వీణనుంచుకొని పాడిరి. ఇట్టి పరమశివుని వైభవములను అర్జునుడు చూచి ఆహా నాతపసు ఫలించెను అనుకొనెను. యుద్ధముసంగతియే మరచి నమ్రతతో సమీపమునకు పోయి నమస్కరించి పాదములు పట్టుకొని అర్ఘ్యపాద్యములిచ్చి విధివిధానముగ శివపూజ సేయనారంభించెను. అర్జునుడు సమర్పించుచుండిన చందన పుష్ప బిల్వములు కనుబడక పోయి వేటకానియొక్క వాని భార్యయొక్క శిరములందు కానిపించెను. ఆహా యీపరమేశ్వరుడే ఆవేటకాడు. పార్వతియే వానిభార్యయై యుండనోపు. అందుచేతనే అచ్చటపోయి చేరుచున్నవి. వీరే అరూపములతో వచ్చిరి అనుకొని బిల్వాదులను యెంతసమర్పించినను అచ్చటనే తెలియుచుండెను. వీరు నిజరూపములతో వచ్చియుండిన పూజించియుందునే కొట్టియుండనే అపచారపడితినే అని యెంచి, యిటు చూచుచుండగా వేటకాడు త్వరితముగ వచ్చి వృషభమెక్కుటకు కాలుంచగా శివుడు పట్టుకొనపోగా అతనిలో కలిసిపోయెను.ఇటులే మారువేషములతో వచ్చిన వారందరు నిజరూపములలో ఐక్యమైరి.దీనినంతయు జూచుచుండిన అర్జునుడు అయ్యో నోటితో దూషించితిని, ధనుసుతోను ముష్టితోను బాణముతోను అపచారపడితిని. ఎవరికై తపమాచరించితినో వారు ప్రత్యక్షమైనపుడు పూజించియుండనా అని రోదించుచు సమీపమునకు

పోయి పాదములు పట్టుకొని స్వామీ నాలుగువిధములుగ అపచారపడితిని. మీరే నన్నటుల చేయించితిరి. మన్నింపుడు సాక్షాత్తుగ వచ్చియుండిన నిటుల చేయుదునా యని విన్నవించెను. నాయనా నీవొనర్చిన అపరాధములలో దేనిని గొప్పదని యెంచెద వని శివుడడుగగా ధనుసుతో కొట్టినది గొప్ప యపరాధమని అర్జును డెరిగించెను. దానినే నేను కోటిబిల్వ దళార్చనగా భావించెదను. ఈదండప్రహారముతో సమముగ యెట్టిస్తుతియైనను యెంచనని శివుడనెను. ఇది పరిహాసపుమాట యని అర్జునుడనగా అటులకాదు. పార్థప్రహారరేఖ లేక గాండీవదండ ప్రహారరేఖయును తెల్లటి రేఖ లేని లింగమును యెవరును పూజింపరాదని చెప్పుచున్నానని శివు డనెను. పిమ్మట శివుడు పాశుపతాస్త్రము నిచ్చెను. అర్జునుడు ఇంద్రాదులచేత ఐంద్రాస్త్రము వారుణాస్త్రము అగ్నేయాస్త్రము అనునట్టి మంత్రములు ఉపదేశము పొందెను. సాధారణముగ మంత్రములను గురువునొద్ద ఉపదేశమొంది యుద్ధమున జపించగా ఆయా మంత్రాధిదేవతలు వత్తురు. శివుడు పాశుపతాస్త్రమును ఉపదేశింపగనే పాశుపతాస్త్ర దేవత ప్రకాశముతో వచ్చి వంగి నిలిచి మీరు తలచినపుడు వచ్చెద ననెను. ఆహా అనుగ్రహమిటులకూడ నుండునా అని అర్జును డాశ్చర్యపడగా, అర్జునా, నాసమీపమునకు రమ్ము. మేము నిజరూపముతో వచ్చియుండిన నిటుల చేసియుందువా. నాభార్యకొరకే యిటుల మోసము చేసితిని. జగన్మాతయొక్క అనుగ్రహమునకు పాత్రుడ వైతివి. నాభార్యకు సంతోషము కలిగించుటకై నీతో యుద్ధమొనర్చి నిన్ను కొట్టితిని. నీకు శ్రమగలిగి యుండును అనిచెప్పి శివుడు అర్జునుని స్పర్శించగా వానియొక్క అనేకజన్మములలో నుండిన శరీర ఆత్మలయొక్క శ్రమములు తీరిపోయెను. వజ్రశరీర మాయెను. నాకొరకు వీని హింసించితిరి. బాగుగ అనుగ్రహింపుడని పార్వతి శివునితో చెప్పెను. అర్జునుడు యుద్ధముచేయునపుడు నల్లవస్త్రములు ధరించి వానిరథమునకు ముందుపోవుచుండు నని శివుడు పార్వతితో చెప్పి సకల శుభములను పొందుమని అర్జునుని నాశీర్వదించి అంతర్ధానమొందెను.

## (32) అర్జునాభిగమనము.

అర్జునుడు పరమశివునితోడ వచ్చినవారికి నమస్కరింపగా వారువారు తమ తమ శక్తికితగినటుల వరములు వారివారి అస్త్రములు యిచ్చిరి. అర్జునుని రూపము శీలము గుణము యుద్ధకౌశలము ధైర్య ఔదార్యాది గుణములు ఆశ్చర్యమని ప్రశంసించి అంతర్ధానమొందిరి. అర్జునుడు యోచించెను. ఏమి ప్రతిస్మృతి లేక ప్రతిస్మృతియొక్క వైభవము. పరమశివుడు అనుగ్రహించెను. యుద్ధములో సేవకుడుగ నుండెద ననెను. దీనికి కారణము వేదవ్యాసుని అనుగ్రహము. వారి మంత్రప్రభావము అని అన్ని అస్త్రములు మంత్ర

ములు గ్రహించి ఆనందించెను. వారందరు పోయిన పిమ్మట ఆనందించుచుండగా
ఇంద్రుడు పోయెను. ప్రకాశముతో నొక రథము వచ్చెను దానిలో మాతలి యను
దేవేంద్రుని సారథి కూర్చుండి యుండెను. అర్జునుడు రథమును సారథిని జూచెను.
మాతండ్రి ఇంద్రుడు రథము పంపెను. నిన్ను అమరావతికి పిలుచుకొని రమ్మనెను. నీవు
అచట కొంతకాలము ఉండవలయునని కోరెను. కావున రథములో గూర్చుండుము. నేను
పిలుచుకొని పోయెదను. నీవు ఉండుకొని యుండు అస్త్రములను ఇంద్రునెడ తెలుసు
కొని కొంతకాలముండి రావచ్చునని మాతలి చెప్పెను. అర్జునుడు సమీపమున నుండిన
మహర్షులకు సేవించి తండ్రి రమ్మనెను. మీరు అనుగ్రహింపుడని వారి అజ్ఞను పొంది
రథములో కూర్చుండెను. రథము సూర్యోదయ మైనటు లుండెను. అది అద్భుతమైన
పనిచేయును. ఎటుల విడిచిన అటుల పోవును. అర్జునుడు దానిలో గూర్చుండి యిది
యేమి. ఇదియే మని అడుగుచు పోయెను. మాతలి చెప్పుచు పోయెను. ఇదేయూరు.
ఇది యేయేరు అని అడుగు వాడుకకదా. అటుల పోయి ఇంద్రునియొక్క అమరావతిని
జూచెను. అది సామాన్యపట్టణమా. ఈలోకములో ఒకయింటిలో కాపురముండి
సుఖపడుటకు అడ్డయిత్తుము కదా. అటుల అమరావతికి పోవుగరేమనగా అగ్నిష్టోమము
మొదలగు యజ్ఞములు. ఒకయజ్ఞమునకు యెంతధనము వ్యయమగును అనేక యాగములు
చేసి పొందవలసిన స్థానమది. ఇది అమరావతియని మాతలి తెలిపెను. ముందుగ చెప్పి
యుండరాదా. యాగాదులచేత పొందవలసిన స్థానము. అచ్చటనే దిగియుందునే అని
అర్జునుడు త్వరగ దిగి అంగవస్త్రమును నడుమునకు కట్టుకొని అంజలిచేసి పోయెను. దేవ
రాజు అగు తనతండ్రిని చూచి తనపేరుచెప్పుకొని నమస్కరించెను. ఇంద్రునికి పరమా
నందము. సామాన్యపుత్రుడా. ఖాండవవనమున తన్ను జయించిన పుత్రుడు. శివుని
జయించిన బిడ్డ. సకల దేవతలచేతను అనుగ్రహింపబడిన బిడ్డ. వాడు నమస్కరింప
నెంత యానంద మగును. నాయనా లెమ్ములెమ్మని చేయి యిచ్చి లేవనెత్తి నీతండ్రిని
రా అని పరమప్రీతితో దేహము నంతయును స్పృశించెను. సామాన్యహస్తమా. దివ్యహ
స్తము. వాసన. రాజగుటచేత చందనాదు లలదుకొని యుందురు. బిడ్డా కిరాతార్జున
యమున అలసి శ్రాంతుడైతివే అని లేవనెత్తి తన ఆసనమున తాను కొంతజరగి ప్రక్కన
కూర్చుండబెట్టుకొనెను. ఆసభలో ప్రకాశించెను. ఇంద్రుని మించినవాడు కూర్చుండ
గనే సవ్యసాచి యిపుడు చూచితిరా. ఆకీవియే వేరు అని సభికు లనిరి. ఇంద్రునికొడుకు
జయంతుడు. వాడు సభలో కూర్చుండి యుండెను. అహా! ద్రోణాచార్యులయొద్ద అస్త్ర
విద్యనేర్చి శివుని జయించెను. వీర ధీర కుమారుడు. వాడు కొడుకా నీవు కొడుకా యని
ఇంద్రు డనెను. దేవసభ. నిండినసభ. అర్జునుడు అర్ధాసనమున కూర్చుండగనే ఇంద్రుడు
అనుజ్ఞ యిచ్చెను. ఘృతాచి మేనక విశ్వాచి రంభ ఊర్వశి పూర్వచిత్తి అను అప్సర
స్త్రీలు అర్జునుడు దేవేంద్రుడు కూర్చుండగా సంతోషముచేత కొంచెము నవ్వుచు అర్జు

నునిముందు ఆడిరి. దేవసభకు సుధర్మ యనిపేరు. మిశ్రకేశి స్వయంప్రభ అనువారు పాడిరి. అర్జునుడు మనసున ఆనందపడుచుండెను. అదృష్టశాలికి రొచ్చటికి పోయిన ను భాగ్యమే లభించును. అర్జునుడు సాధువగుటచేత యింటికును కృష్ణుడు కారణము. నమ్మి నావారు అడవికి పంపిరి. మనుష్యులకు లభించనిది లభించెను. కృష్ణా ధర్మపుత్రు నివలనను భీమునివలనను నావలనను వచ్చెనా. ఏవేకారణము. వేరెవ్వరు నీవేగతి అని తలచెను. లోకములో ప్రజలు కష్టసమయమున దేవుని తలతురు. సుఖమున తలపరు. మహానుభావుడుగాని దుఃఖములో తలచుట హెచ్చుకాను కార్యమునకై పిలచినటు లగును. సుఖములో తలచిన ఉపచారము చెప్పి నటులగును అని తలచెను. సకల దేవస్త్రీ లును పాడ నారంభించిరి. వాడు రాజో వీడు రాజో అని తోచెను. సార్వభౌముడు కురుసార్వభౌముడు కాబోవుపుట్టినవాడు. ఋషిసి సార్వభౌము డనవచ్చునా యనిన అపుడే యుద్ధముచేసి శ్రమతో జయలక్ష్మితో కూర్చుండెను. అర్జునుడు కూర్చుండగనే అందరును చూడ నారంభించిరి. అచట బృహస్పతి మొదలగు పెద్దలుండిరి. అందరు దృష్టి నిగిడ్చించి చూడగా అర్జునునికి పరమశివుని బాణములకంటెను కష్టముగ తోచెను. వారిచూపులు వజ్రాయుధము సోకినటుల ఉండెను. తలవంచుకొనెను. నాయనా యుద్ధమెటుల జరిగెను. కారణము యెటుల కలిగెను. ఉండినటు లుండి కలహము వచ్చునా. ఆసంగతి సాంతముగ చెప్పుమని ఇంద్రు డడుగగా అర్జునుడు చెప్పెను. సంబంధములేని మనకే సంతోషము కలుగగా సాక్షాత్ పుత్రుడు జయముసంగతి చెప్పగా ఇంద్రుని కెంతయానందము కలిగియుండునో కదా. సంతోషము కలిగనేని రోమాంచము కలుగును. ఇంద్రునికి దేహమంతయు కలిగెనా యనగా దేహమున అచ్చటచట కలిగెను. ఇంద్రునికి దేహమంతయును కన్నులుకదా. ఇవిలేనిచోట దేహమంత యును రోమాంచము కలిగెనని అర్థము. అర్జునుడు ద్రోణాచార్యులు కృపాచార్యుల యొద్ద అస్త్రవిద్య నేర్చెను. ఐనను అచ్చటచట నుండుదానిని గ్రహింపవలయును. భగవద్గీత 4 అధ్యా 34 శ్లోకమున అర్జునా జ్ఞానులయొద్ద తెలిసికొనుమని కృష్ణుడనెను. మోక్ష మార్గమును చూపువాడు స్వంతగురువు. అనేకశాస్త్రములను తెలిసికొనవలసియుండుట చేత సకల గురువులయొద్ద పోయి తెలిసికొనవలయును. రామానుజాచార్యులు అనేకుల గురువులయొద్ద అనేకవిషయములు గ్రహించిరి. పూర్వపక్షమును నేర్చుకొనుటకై యాదవ ప్రకాశుల నాశ్రయించిరి. అచ్చటచటనుండు విశేషములను గ్రహించ వలయునని గురువు శిష్యునికి చెప్పవలయును. శుక్రాచార్యులు వైరుల గురువైనను వారియొద్దవిద్య నేర్చుకొనుటకై బృహస్పతి తనపుత్రుడైన కచుని బంపెను. అటుల అర్జునుడు కొన్ని విశేషములను నేర్చుకొనుటకు ఇంద్రునియొద్ద అయిదు సంవత్సరము లుండెను. ఇంద్రుని అర్ధాసనము దివ్యాహారము దివ్యగాలి అప్సరసల ఆటలు. అచ్చట నుండుటకు ఆక్షేపణ యేమి. సకలవిద్యాప్రవీణుడు. వానికి ఇంద్రుడు అన్నియును చెప్పించి అర్జునా నీవు

మిగుల అందముగ నున్నావు. నీకంఠము బాగుగ నున్నది. కొంచెము ఆడుటకు పాడుటకు వాయించుటకు చిత్రసేనునియొద్ద నేర్చుకొనుమనెను. మరియును చిత్రసేను నుద్దేశించి చిత్రసేనా నేను ఉపదేశించితిని. శీఘ్రముగ పోవలయును కొంచెము అభ్యాసము చేయించుమనెను. అర్జునుడు చిత్రసేనునియొద్ద అభ్యసించుచుండెను. వానినొద్ద నేర్చుకొనుచుండు అప్సరసలను అర్జునుడు చూడడు. ఒకతెనైనను చూడనివాడు ఊర్వశినిమాత్రము చూచుచుండెను. ఊర్వశిపై కుమారునికి అభిప్రాయ మున్నదని తలచి ఇంద్రుడు దాని సరిపరచి పంపుమని చిత్రసేనునితో చెప్పెను. వారు తపోభంగము గావించుటకై యెవరియొద్దనైనను అప్సరసలను పంపుదురు. ఇంద్రుడు చెప్పగా చిత్రసేనుడు అర్జునుని వర్ణించి ఇంద్రుని ఆజ్ఞను చెప్పి పొమ్మని చెప్పగా వాడు సమ్మతింపవలదాయని ఊర్వశి యనెను. అడిగి వచ్చెదనని చెప్పి చిత్రసేనుడు అర్జునునినొద్దకు పోయి, ఊర్వశి నీరూపలావణ్యములకు మోహించెను. రాజా దీని గ్రహించి నీతో చెప్పుమనెను. అది వచ్చును. అంగీకరింపుము అనెను. నేను వేరువిధముగ చూడగా వేరువిధముగ అర్థమాయెనా అని అర్జును డడిగెను. చిత్రసేనుడు దానిమోహమును చెప్పెను. గురువు చెప్పుచున్నాడు. ఇంద్రుడు ఆజ్ఞాపించుచున్నాడు. అని తలచి ఉండనిమ్మని అర్జునుడు ఆవిషయమును జాడగ విడిచెను. అర్జునుడు సమ్మతించెనని తలచి చిత్రసేనుడు దానితో చెప్పెను. ఊర్వశి పాదాదికేశపర్యంతము ఆభరణములు ధరించి దివ్యవస్త్రము కట్టి చూచినతోడనే మోహించునటుల హావభావములతోడ పోయెను. అపుడు జరిగిన దానిని ఋషులు వ్రాసిరి. ఊర్వశి రూపశాలి. యౌవనము. అదియొక వస్త్రము గట్టెను. అది సర్వావయవములు తెలియును. ఇట్టి లక్షణోపేతయై అర్జుననినొద్దకు పోయెను. వీనికి సంగతి తెలియునుగాన మాటలాడ బోవుచున్నదని ముందుగనే లేచి పోయి నమస్కరించెను. నేను భర్తగదలచి రాగా బిడ్డ ఆయెనే అనుకొని నేను కొంచెము వేరువిధమైన అభిప్రాయముతో వచ్చితిని. నీవు నమస్కరించరాదు. ఎటుల అంగీకరింపవలయునో అటుల చేసికొనుము. నిన్ను యెన్నడు చూచితినో ఆనాటినుండియు నిన్ను అనుభవింపవలయునని తలచితినని ఊర్వశి యనెను. అర్జునుడు అంజలిచేసి అమ్మా నన్నుగన్న కుంతియును తండ్రియైన ఇంద్రునిభార్య ఇంద్రాణియు నెటులో అటుల నిన్ను దలచితి ననెను. అటులైన అడుగడుగుకును చూచినదేల యని ఊర్వశి యడిగెను. నేను శృంగారరసభావముతో చూచితి ననుకొంటివా. భక్తితో చూచితినని అర్జును డనెను. కారణమేమని ఊర్వశి యనుగగా, సూర్యపుత్రుడు వైవస్వతమనువు. అతడు పుత్రార్థియై యాగము చేయగా అతనిభార్యయొక్క ప్రేరణచేత ఆడుశిశువు జనించెను. రాజుభార్య రహస్యముగ చెప్పినందున ఆడుబిడ్డ పుట్టవలయునని హోత మంత్రము చెప్పగా అధ్వర్యుడు హోమముచేసెను. కావున ఆడుశిశువు పుట్టెను. ఏల ఆడుశిశువు పుట్టెనని రాజు విచారించగా సంగతి తెలిసెను. రాజు మిగుల చింతించగా క్రమేణ యిది పుత్రుడగు

నని వసిష్ఠుడనెను. ఆయాడుబిడ్డ మగబిడ్డ అయెను. ఇలయను ఆబిడ్డ సుద్యుమ్నుడను వాడాయెను. సుద్యుమ్నుడు శృంగారవనము సొచ్చి అవనప్రభావముచేత స్త్రీయై అందు చంద్రుని కుమారుడైన బుధునికి పురూరవుని కనెను. ఆపురూరవుని గుణములను విని నీవు మోహించి వచ్చి అతనితోడ మెలగితివి. ఆయుస్సు మొదలగువారు జనించిరి. ఆయుస్సునకు నహుషుడు, నహుషునికి యయాతి, యయాతికి పూరుడు కలిగిరి. నేనా వంశములో పుట్టినవాడను. మాకు మూలపురుషుడు ఆయుస్సు. నీవు అతని గన్నదానవు. మూలస్త్రీవి యని భక్తితో చూచితిని. నీశృంగారమును చూచి కాదని అర్జునుడు చెప్పెను. కార్యము కాదనితోచుచున్నదని ఊర్వశి యోచించెను. ఇది నిడుపదని తలచి శరణాగతి చేసెదను పొమ్మని అర్జును డనెను. దానికి కోపము వచ్చెను. పురుషుడని తలచి వచ్చితిని. ఊర్వశిని మోహించనివాడు బ్రహ్మసృష్టిలో నుండునా. నీవు నపుంసకుడవుగ నున్నావు. నపుంసకుడవుగ కమ్ము. పురుషులమధ్యకాక స్త్రీలమధ్య మానవర్జితుడవై ఆడుచుండుము అని శపించెను. అటులా న్యాయముచెప్పగా శాపమిచ్చుటయా యని అర్జునుడు చింతించగా ఇంద్రుడు పిలిపించి యేమి యొకరీతిగ నున్నావనెను. అర్జునుడు సంగతిచెప్పి తనచేత పరిగ్రహింపబడ్డినది. ఇంద్రాణివలె నంటిని మూలస్త్రీయని తెలిపితిని. నమస్కరించితిని. ప్రార్థించితిని. శపించెను. గొప్పపురుషుడనైన నాకు నపుంసకత్వము వచ్చినయెడల మీరుచెప్పించిన విద్యలెల్ల యెందుకు. కడపటయిటు లాయెనే అనెను. ఇం— అర్జునా. అవసరపడకుము. ఊర్వశి శాపమిచ్చెనే అది బాధించు శాపము కాదు. నేనే అటుల చేసితిని. అ— ఇటులచేసి చూచుటకా కోరితిరి. ఇం— అర్జునా ఒకసంవత్సరము దీని అనుభవింపుము. దానిమాటప్రకారము జరిగినటులగును. అనుకూలముగ నుండును. అ— అటులైనను అనుభవించనేల. ఇం— ఒక కార్యార్థము. అ— ఎపుడు ఉపయోగింతును. ఇం— నీకు యెపుడు కావలయునో ఆనాటినుండి అనుభవింపుము. అ— ఎపుడు ఉపయోగింపవలయునో తెలుపుడు. ఇం— పదుమూడవయేట అజ్ఞాతవాసము యేర్పడును. అపుడు నాట్యవిద్యాచార్యుడవై స్త్రీలమధ్యమున నుండుము. అ— ఔను. పురుషుడైయుండి యెటుల మరగుపరచినను తెలియును. ఇది అనుకూలము. తండ్రీ మిగుల అనుకూలము. నమస్కారము. మరల పురుషత్వము వచ్చునా. ఇం— ఒకసంవత్సరము కాగనే పరమపురుషుడవు కమ్ము. ఇంద్రుడిటుల అనుగ్రహింపగనే అర్జునుని మనస్తాపము పోయెను. ఇటుల దేవలోకమున వాసము చేయుచుండెను. లోమశమహర్షి దేవలోకమునకు వచ్చి దేవేంద్రుని అర్ధాసనములో నుండినవానిజూచి ఇంద్రా నీయూరికి వచ్చుటకు యెంతో శ్రమపడవలయునే నీ అర్ధాసనమున నుండువాడెవడు అనెను. మహర్షి కుంతి దూర్వాసునివలన మంత్రోపదేశమును పొంది నన్నుధ్యానించెను. నేను పోయిఅనుగ్రహించితిని. వీడు నాబిడ్డ. మహాశూర వీర ధీరుడు అని ఇంద్రుడు తెలుపగా ఆయన ఆశీర్వదించెను. ఋషిబయలుదేరెను.మునీ యాత్రాక్రమమున భూ

లోకమునకు పోరాదుగదా. వీని అన్న ధర్మపుత్రుడు వీనికై చింతించుచుండును. వీడు వాని ప్రాణము. ఊరికిపోయిన మరల యెపుడని పిలుచుకొని వచ్చితిని. అర్జునుని విషయమున విచారము వలదు. కృతాస్త్రుడాయెను. మునుపే అట్టివాడు. అతిత్వరలో పంపెదను. అచ్చటికి పోయి చూచితిని అనేకసంగతులు గ్రహించెను. త్వరలో పంపెదననైను అని చెప్ప వలయునని ఇంద్రుడనగా అహా నేను చూచినటులను మీరు చెప్పినటులను చెప్పెదనని రోమశుడనెను. ఆమహర్షి ధర్మరాజునొద్దకు పోయి అన్నియును చెప్పెను. ధర్మపుత్రుడు విని భీమా నకులా సహదేవా రండు. వీరు పోయి అర్జునుని చూచిరట అని చెప్పగా అటులా యని వారు ఆనందించిరి. అర్జునా బహుదినము లాయెను. పోరాదవా అన్న చింతించుచుండును అని ఇంద్రుడనగా అర్జునుడు నమస్కరించి గురుదక్షిణ నిచ్చెదననెను. నీవేమి యిచ్చెదవని ఇంద్రుడనగా నావలననైన దాని అడుగుడని అర్జునుడనెను. నివాతకవచులు కాలకేయులు అను ఇరు తెగలవారిని చంపుమని ఇంద్రుడు చెప్పగా అర్జునుడు సమ్మతించెను. దేవేంద్రుడు గనకకిరీటమును పెట్టి దేవదత్తమను శంఖమునిచ్చెను. అందరును ఆశీర్వదించిరి. అర్జునుడు పోయెను. ఇంద్రుని నందనవనము ద్వారా రథము పోవుచుండగా రథముయొక్క ధ్వజము గాలికి కొంచెము ఆడుచుండెను. సముద్రముదగ్గర పోగా అలలశబ్దము వినలేను. సముద్రములోపల అలలకంటెను హెచ్చు ఘోషంగ ఉండెను. అర్జునుడు సముద్రముదగ్గరకు పోయి శంఖపూరణము చేసెను. అచట నిలిచి గాండీవటంకారము చేసెను. పరమాగ్రహము నొంది ధనుసునుంచి ధనుష్టంకారము చేయగా పాతాళలోకవాసులగు నివాతకవచులను వారి యిదికారు అట్టిధ్వని వినని కారణముచేత బయలుదేరిరి. వారికవచములలోపల గాలి దూరగదు. అర్జునుడు గాండీవముచేత వానిభేదించి నివాతకవచులను ప్రవాతకవచులనుగ చేసెను. అనగా మిగుల గాలిపోవునటులుగ చేసెను. వారినెల్ల సంహరించి గురుదక్షిణ నిచ్చి పోయెను. ఆకాశమున హిరణ్యపురమున్నది. అచ్చటి గృహములకు స్ఫటికద్వారములు కలవు. అచట వసించు కాలకేయులు నివాతకవచులను చంపిరని విని వచ్చి కోపముతో యుద్ధము చేసిరి. అర్జునుడు వారు యమలోకమునకు పోవుటకు చీటి వ్రాసిపంపెను. వారిని పంపుటకు పాశుపతాస్త్రమును ఉపయోగించెను. పాశుపతాస్త్రముచేత వారిని పూజించి యమలోకమునకు అతిథులనుగ పంపెను. ఇన్ని గొప్పకార్యములుచేసి, ఇన్నివిద్యలుగ్రహించి ఇటుల ఖ్యాతిగాంచి మించి అర్జునుడు అన్నలను జూడ బోయెను.

---

## (33) నలోపాఖ్యానము.

---

అర్జునుడు నివాతకవచులను కాలకేయులను చంపి వచ్చి చేరుటకుమధ్య జరిగిన కథ యేమనగా, అర్జునుడు దేవలోకమునకు పోయియుండు సమయమున వ్యాసుడు ధృత

రాష్ట్రుని జూడవచ్చెను. ధృతరాష్ట్రుడు పాండవులను అడవికి పంపితినే యని చింతించుచుండునని వ్యాసుడు అపుడపుడు వచ్చుచుండును. పాండవులు యెటులున్నారని ధృతరాష్ట్రుడడుగగా మీరు వారిని అడవికి పంపినను వారు అదృష్టవంతులు. నేను మంత్రమును ఉపదేశించితిని. దానిచేత అర్జునుడు పాశుపతాస్త్రమును పొందెను. ఇంద్రుడు రథము బంపగా దేవలోకమునకు పోయెను. ఇదివరకు ద్రోణ కృపాచార్యులయొద్ద ధనుర్విద్యాభ్యాసము చేసియుండినది చాలక అచ్చట మరియును అభ్యసించెను. భూలోకములోను దేవలోకములోను లేనట్టి విశేషములను నేర్చుకొనుటకు పోయెను అని వేదవ్యాసుడు చెప్పెను. ఆహాహా మనము త్యజించినను వారు భక్ష్యములతోడ బ్రాహ్మణులకు భోజనమిడుచుట అక్షయపాత్రయట పాశుపతాస్త్రము లభించెనట. మన వారిని చంపుటకు యిపుడుండునవి చాలవా ఇక ఆశయుంచరాదు. ఈనూరుగురు పుత్రులలో నొకడును నాకు లేడు. వారితోచేరిన బంధువులందరును నాశమగుదురు. అర్జునుడు భీముడు ప్రభువు గీతాచార్యుడును ఉన్నారు. నాజూకుగ రథములో గూర్చుండి బాణములు వేయుట అర్జునుని పని. సుప్రతీకమను యేనుగుమీద గూర్చుండి భగదత్తుడు పదిలక్షల యేనుగులతో వచ్చెను. భీముడు గదతో అటులనిన సమస్తమైన మన యేనుగులును నాశమగును. సమయములో యిటులచేయుము అటులచేయుము అని చెప్పుటకును చేయించుటకును భయపడవలదని ధైర్యము చెప్పుటకును స్వామియున్నాడు. కఠినయుద్ధమునకు భీమున్నాడు. వీరుండగా తక్కువేమి. మనకు వనవాసముగ నున్నది. వారికి పట్టణవాసముగ నున్నది. ఏదో అల్లాడుచున్నారని కృష్ణునికి యీసంగతి తెలియదని తలచితిమి. ఇదివరలో అతడు మూడుసారులు వారియొద్దకు పోయెనట. పదునాలుగవయేట నాశమగుదురని అభయప్రదానము చేసెనట. కామ్యకవనములో నున్నారట అని ధృతరాష్ట్రుడు సంజయునితో చెప్పి దుఃఖపడగా, సంజయుడు ధైర్యము చెప్పెను. ధృతరాష్ట్రుడు చింతించుచుండెను సంగతి అటులుండగా బృహదశ్వుడను మహర్షి పాండవులను చూచుటకు వచ్చెను. పాండవులు కృష్ణుని ప్రాణములని అతడెరుంగును. ధర్మరాజు అర్ఘ్యపాద్యాదు లిచ్చి అంజలిచేసి బహుతీర్థములను క్షేత్రములను అచ్చటచటి జనులను చూచియుందురు. సుఖపడువారిని దుఃఖపడువారిని చూచియుందురు. ఈచరాచర ప్రపంచమున నావంటి లేక నాకంటెను హెచ్చైన దుఃఖమును అనుభవించువారిని చూచియుందురా. మాప్రాణమైన అర్జునుడు సమీపమున నుండగా కష్టముగ తోచలేదు. నావంటివాడు ఒక్కడుండిన చెప్పుడు అనెను. ధర్మపుత్రా నిన్నుమించి దుఃఖపడువాడు లేడనుకొంటివా ఇదియొక దుఃఖమా అని బృహదశ్వుడనెను. ఎవరు ఎంతదుఃఖము ననుభవించిరి. కొంచెము చెప్పుడు ఆప్యాయత కలుగునని ధర్మరాజడుగగా బృహదశ్వుడిటుల చెప్పెను. నిషధదేశములో వీరసేనుడను రాజుండెను. అతనిపుత్రుడు నలుడు. అతడు సాధువు వీరుడు శూరుడు

దైవభక్తిగలవాడు సకల కల్యాణగుణ రత్నాకరుడు. ఆతనికథ చెప్పెదను. నన్ను సమాధానపరచుటకు చెప్పబోవునది నలమహారాజు చరిత్రమా అది మిగుల బాగుగ నుండునా నాకుమాత్రము ఉపయోగమాయని ధర్మరాజడిగెను. నలునికథ వినుటకు మునుపు అమృతమున రుచియుండును దీని వినిన జానియందు అంత రుచియుండదు. అమృతమునకు ఒకఅంతస్తు గౌరవము తగ్గును. నలమహారాజు రాజ్యపరిపాలనము చేయుచుండెను. విదర్భదేశములో కుండినపురమున (రుక్మిణీదేవియొక్క పురము అవంశమున నే) భీముడనురాజు రాజ్య మేలుచుండెను. అచటికి దమనమహర్షి రాగా రాజు ఉపచరించెను. రాజుకు ఆముని యనుగ్రహమున ముగ్గురు పుత్రులు ఒక పుత్రిక యును కలిగిరి. దమ దాంత దమనులని పుత్రులకును, దమయంతియని పుత్రికకును పేరులు. ఆదమయంతి పరమరూపశాలిని. ఆమెకుసరి బ్రహ్మసృష్టిలో మరియొక్కతె యుండదు. యాచకులు నలునిగుణములు అచ్చట, దమయంతిగుణములు యిచ్చట వర్ణించి చెప్పుచుండిరి. వివాహమగుటకు మునుపు యెవరిని గూర్చి వినిన వారిమీద ఆశకలుగవచ్చును. రుక్మిణిగుణములువిని స్వామికిని స్వామిగుణములువిని రుక్మిణికిని కలిగినటుల, దమయంతికిని నలునకును ప్రేమకలిగెను. అన్యోన్యము అనురాగము కలుగగా మీరు కుండినపురమునకు పోతిరా. నిషధదేశమునకు పోతిరా యని అడుగుదురు. అనురాగమునకు ముందు వచ్చువారు చెప్పుదురు. అది కలుగగా అడిగి తెలిసికొందురు. నలదమయంతులకిటుల అనురాగము వృద్ధిపొందియుండెను. క్షణక్షణమునకు ప్రీతి వృద్ధిపొందెను. నలుడు విరహము నోర్వజాలక ప్రొద్దుపుచ్చుటకై ఉద్యానవనములో సంచరించుచుండగా బ్రహ్మవాహన వంశములో చేరిన అనేక హంసలు వచ్చిదిగెను. అటుల ఆడుచుండు ఒకస్వర్ణహంసను నలుడు పట్టుకొనెను. హంసలు నలుని నుద్దేశించి మహారాజా యిది పెద్దహింసయా మేము సింహవ్యాఘ్రములమా దయచేసి విడిచితివేని ఉపకార మొనర్చెదము. నీకు దమయంతిమీద ప్రీతియున్నది కదా. మేము పోయి నిన్ను స్తోత్రముచేసి నీపై దానికి ప్రేమ కలుగునట్లుల చేసెదము. అనెను. నిజము మనుష్యులు చెప్పిన అంతగ పట్టదని కానిమ్మని నలుడు దాని విడిచెను. ఈహంసలు కుండినపురమునకుపోయి దిగెను. దమయంతి చెలులతోడ వనములో విహరించుచుండగా హంసలు వారిచేత చిక్కెను. నలునిచేత చిక్కినహంస దమయంతిచేత చిక్కెను. అది నలుని పుంఖానుపుంఖముగ వర్ణించి హెచ్చించెను. అమ్మా మేము అటుల తిరుగుచుందుము బహుకాలము ఉండము. నీవు రాజపుత్రివి. చెప్పితిమి. నీకు యిష్టముండిన అతని పెండ్లాడుము. బ్రహ్మసృష్టిలో అతడు పురుషరత్నము. నీవు స్త్రీరత్నము. ఈవివాహము వలన మాకేమి లాభము గలదు. మేము విందుకు వత్తుమా వస్త్రములు కట్టుదుమా. మీరిరువురు చేరిన బాగుగ నుండునని చెప్పుచున్నామనెను. ఇంటికి వచ్చువారు

చెప్పుచుండగా దమయంతికి నలునిమీద ప్రీతికలిగియుండెను. హంస చెప్పగా మిగుల ప్రేమకలిగెను. హంసలు మరల నలునియొద్దకేగి దమయంతితో చెప్పితిమని చెప్పి మరియు దమయంతిని వర్ణించి యిరువురులకును అనురాగము మిగుల కలిగించి పోయెను. తండ్రి దమయంతికి స్వయంవరము చేయదలచి లేఖలు వ్రాసెను. దమయంతి అందకత్తె. వివాహమైనను అగునని స్వయంవరమునకు రాజు లనేకులు వచ్చిరి. ఇటులుండగా నారదుడు స్వర్గమునకు పోయి యెవ్వరును రాకున్నారేల అనెను. ఎందుకని ఇంద్రుడడుగగా దమయంతి స్వయంవరమునకై యెల్లవారును వేచియున్నారని నారదుడు చెప్పెను. అంతయందమాయని ఇంద్రుడడుగగా నారదుడు వర్ణించెను. ఇంద్రుడు తాను పెండ్లాడగోరి యము కుబేర అగ్ని అను వారిని పిలుచుకొని ప్రయాణమాయెను. నలునికి జాబురాగా అతడును బయలుదేరెను. ఇంద్రాదులును నలుడును మార్గములో సంధించిరి. ఎచటికి పోవుచున్నారని విచారించుకొనిరి. నలుడు.— ఎచటికి పోయెదరు. ఇంద్రుడు.— స్వయంవరమునకు పోయెదము. నీ వెచ్చటికి పోయెదవు. న.— అచటికే పోయెదను. ఇం— (గథము నిలిపి) తండ్రీ నీవు ధర్మాత్ముడవు. యజ్ఞాదులచేత మమ్మారాధింతువు. సిగ్గువిడిచి చెప్పుచున్నాను. దమయంతికి నీపై మిగుల ప్రేమయని వింటిని. నీవు నీఊరికిపొమ్ము. న.— పోయెదను. ఆరాధ్యులు మీరుకోరిన పోకుందునా. స్వయంవరమునకుపోకుండినయెడల మర్యాదకు తప్పుగ నుండును. ఇం.— తాంబూలమునకై వచ్చినను నిన్ను పెండ్లాడును. న— పోవలసియున్నదే. ఇం— మమ్ము పెండ్లాడుమని నీవు చెప్పుము. న—(వారి యనుగ్రహమును కోరికదా ఔపాసనాదులు చేయుచున్నాము వారు కోరుచున్నారే అనితలచి) అటులే చేసెదను. నేను పెండ్లాడుమని చెప్పెదను. మిమ్ము వర్ణించవలసియుండును. అందునకు అవకాశము కావలయును యెటుల. ఇం— నీవు నిరాటంకముగ పోవచ్చును. మాటలాడవచ్చును. కావలిగనుండు యెవరికి తెలియదు. ఇంద్రుడిటుల వరమిచ్చెను. ఎందరో చెప్పగా ఆశపడితిని. ఇపుడాశనువిడిచి వీరికి దూతగ కావలసెగాయని నలుడు దుఃఖించెనా లేదు. వీరికి యీకార్యము చేసిన యెంత అనుగ్రహము కలుగునని మనఃపూర్వకముగ పోయెను. పెండ్లికూతురగు దమయంతి అంతఃపురమున నుండగా మన్మథరూపుడగు నలుడు అచటికిపోయెను. ద.— ఎవరు. న.— నేను నళరాజును. ద.— నేను నీభార్యను. అనేకులు చెప్పగా వింటిని హంసలు చెప్పెను. న.— సరి నాకును చెప్పెను. నేను అభావమును మార్చితిని. మనుష్యులు మాత్రము కోరిన నన్ను నీవు పెండ్లాడవచ్చును. నిన్ను దేవతలు కోరుచున్నారు. నన్ను కోరవగునా. ద.— (నేను అనేకముఖములుగ విని నాభాగ్యము పెండ్లాడెదనని యుండగా యిట్టులనుచున్నాడేయని తలచి) నాకు మీరు పెద్ద. భగవంతుడును దేవతలును తక్క నేను స్త్రీలకు భర్తహెచ్చు. తదితరులు క్రిందివారు. (నలుడు రెండుమూడు పర్యాయములు చెప్పి మరల చెప్పబోగా.) ద— మీపాదసాక్షిగ యింకొకని పెండ్లాడను. నాకింకొక

హెచ్చైనవాడు వచ్చినను నాకు యిష్ట ముండవలదా. జలములోనుండు మత్స్యమును శ్లాఘ్యమైన గొప్పదైనపాలలో వేసిన బ్రతుకునా. అటుల మీకంటెను హెచ్చైనను నాకు సరిపడలేదు. దేవతలు గొప్పవారైన నమస్కరించెదను. నలుడు మనఃపూర్వక ముగ శ్రమపడి చెప్పిచూచెను. సరిపడలేదు. అందుచేత లేచిపోయెను. దేవతలు మార్గ మున నిలిచియుండిరి. నిన్నుతప్ప యితరుని పెండ్లాడను. అటుల తటస్థించిన బ్రతుకను అని దమయంతి చెప్పెను. ఎంతో చెప్పితిని మీయిష్టమని నలుడు చెప్పగా, సరి నీవు అం దరివలెనే పొమ్ము. మేమును వచ్చెదమని చెప్పి దేవతలు నలుగురును నలుని వేషముతో పోయి స్వయంవరసభలో కూర్చుండిరి. ఏవురు నలరాజులైరి. ఓహో నలుడు చెప్పెనే వల దంటినే నన్ను మోసముచేయుటకు వచ్చిరి అని దమయంతి తలచెను. ఈరాజు యిట్టివా డని వారివారిసంగతులను చెప్పుచు వీనిపెండ్లాడెదవా అని తెలుపుచు సఖి తోడరాగా ఒక్కొకనిదగ్గర పోవును. అటుల అందరినికాగా నలుని దగ్గర పోయిరి. ఏవురు నల రాజులు ఉండిరి. దమయంతికి యేమియును తోచక పూలమాల చేతనుంచుకొని వీడు నలుడో వాడునలుడో మాలవేసిన నెటుల అని చూచుచు నిలిచెను. దేవతలు యుక్తిశా లురు. తెలియకుండునటుల వచ్చిరి. అది పెండ్లిమండపము. పెండ్లికూతురికి సిగ్గు. బాగుగ చూచుటకులేదు. కడగంటితో చూడవలసి యుండెను. కావున దమయంతి నలుని గుర్తించలేక కన్నీటితో ప్రతిజ్ఞ చేసెను. ఇంద్రుడు, వరుణుడు, యముడు, అగ్ని వచ్చి యున్నారనెను. ఒకడు నలుడు నలుగురు దేవతలుఅని దమయంతి అనుకొని హేదేవతలా రా మీరు మిగుల ఘనులేను. నలునికంటెను మీరు తక్కువవారనలేదు. మత్స్యము హెచ్చైన పాలను కోరక జలమునే కోరునటుల అతని కోరితిని. నేను పతిభక్తి సల్పితి నేని మీరునిజరూపము జూపవలయు ననెను. ఇటుల స్తుతింపగనే దేవతలు అరూపము వదలి నిజరూపము చూపిరి. దమయంతికి నలుని తెలియగనే దేవతలకు నమస్కరించి నాపాతివ్రత్యమునకు భంగము రాకుండునటుల చేసితిరేయని మాలవేసెను. వివాహము హోత్సవము వైభవముగ జరిగెను. ఇంద్రాదులు ఆశపడి సిగ్గువిడిచి కోరినట్టి యామె యె టులుండును. నలమహారాజు పెండ్లికాగనే దమయంతిని రథములో గూర్చుండబెట్టు కొని తనదేశమునకు పోయి చేరెను. నలుడు దమయంతిని పెండ్లాడి మామగారిచేత ఉపచరించబడి స్త్రీరత్నమైన దమయంతిని పిలుచుకొనిపోయి ఇంద్రుడు శచీదేవితో వలె సకల శృంగారసుఖములు అనుభవించుచుండెను. పెండ్లికాగనే నలుడు పోయిన పిమ్మట వారువారు పోయిరి. ఉపచరించబడి దేవతలును పోయిరి. మార్గములో కలి ఇంద్రునికి యెదురుపడెను. ఇంద్రుడు– కలీ యెచ్చటికి పోయెదవు. కలి– దమయంతి మిగుల రూపశాలి. ఆమెను పెండ్లాడగోరి పోయెదను. ఇం– పోయినను పెండ్లియై యుండదు. క– పెండ్లి అయెనా. ఇం– అయెను. క– దేవత లుండగా మనుష్యునివెల పెండ్లాడెను. ఇం– మేము చెప్పితిమి [illegible] వేసితిమి. కాలేదు. తాంబూలము

గైకొని పోవుచున్నాము. నీకు అదియును లేదు. ఇంద్రుడిట్లుల చెప్పగనే కలికి కోపము వచ్చెను. నేను తలచిన త్రైలోక్యమును తల్లక్రిందు సేయుదును. నేను ఆశించగా మరియు కడు పెండ్లాడుటయా. దమయంతియును నలుడును సుఖించవలయుననికదా పెండ్లాడిరి. వారు అట్టుల సుఖపడనట్టుల చేసెదను అని ఇంద్రాదులకు నమస్కరించి అదమయంతితోడ నలుడు సుఖముగ కాపురము సేయపోడు తగుఏర్పాటు చేసెదనని పోయెను. ద్వాపరా యిటు రమ్ము. నేను పోయి నలునందు ప్రవేశించి బుద్ధిచెరపి సకల రాజ్యమును గ్రహించెదను. జూదమాడ బుద్ధిపుట్టించెదను. దాయాదియగు పుష్కరునితో ఆడుటకు ప్రేరేపించెదను. పాచికలలో నీవుఉండుము. ఎటులపడిన నలుడు ఓడిపోవునో అటుల పడుము అని కలి ద్వాపరునితో చెప్పెను. సమయము చూచి పట్టుటకై కలి నిషధకు వచ్చెను. కలి యోగ్యులయెడ చేరడు. నలుడు ఔపాసన అగ్నిహోత్రాదులు శాస్త్రాభ్యాసములు చేయుచుండెను. కలి పండ్రెండేండ్లు వేచియుండెను. నలు డొకనాడు జలస్పర్శకు పోయి అవసరమున పాదప్రక్షాళనము చేయక పరుండెను. వీడు అశుద్ధుడాయెనని కలి ప్రవేశించెను. నలుడు జూదమాడగోరి దాయాదియగు పుష్కరునికి జాబు వ్రాసెను. జూదమాడ ప్రారంభించగా కాయలు తప్పుగ పడుచుండెను. నలుడు సకల సామ్రాజ్యమును పెట్టెను. సర్వస్వము ఓడెను. ఈసంగతి దమయంతికి తెలిసెను. వార్ష్ణేయుని పిలిచి పెద్దలను పిలిపించి జూదమాడవలదని చెప్పిపంపెను. భగవద్గీత 3 అధ్యా 37 శ్లో వలె కామక్రోధవశుడై నలుడు వినలేదు. మర్యాదగ చెప్పిపంపితిని. భగవత్సంకల్పము. భగవంతునికి సమ్మతము కాదు. నేను ఆయనతోడ అనుభవించవలయును. ఇక నన్ను రాజ్యమును పెట్టి ఆడును. ఇక చెప్పరాదు. గుర్రములు రథములు ఉండునపుడే ఇంద్రసేనుడు ఇంద్రసేన యను బిడ్డలను తీసికొనిపోయి తండ్రి యింట విడిచిపెట్టుమని దమయంతి చెప్పగా సారథి బిడ్డలను గుర్రములుకట్టిన రథములోనుంచి పిలుచుకొనిపోయి సంగతిచెప్పి విడిచిపెట్టెను. అంతలో నలుడు సర్వస్వము ఓడిపోయెను. మరల మంచికాలమురాదా చేరవచ్చునని తలచి సారథి అయోధ్యాపట్టణమునకు రాజగు ఋతుపర్ణుని యింట సారథ్యము చేసెదనని చేరెను. నలుడు తనయాభరణములను దమయంతియాభరణములను కట్టు వస్త్రములను పెట్టెను. ధర్మపుత్రా మీవలె భార్యను పెట్టక ఆభరణములను మాత్రము పెట్టెనని బృహదశ్వుడనగా నలునికథ అమృత మంటిరి. అట్టివానికే జూదమాడవలయునని తోచగా నేనెంతమాత్రము. భగవత్సంకల్పమని ధర్మరాజనెను. మా పట్టణము విడిచిపొమ్మని పుష్కరుడనగా నలుడు పైవస్త్రమునుసహా యిచ్చి యేకవస్త్రముతోను భార్యతోను బయలుదేరెను. ధర్మపుత్రా మీరు బయలుదేరినటుల బయలుదేరిరి. వారు పోవుమార్గములో సర్వాంగములును స్వర్ణముగ నుండిన పక్షులు తిరుగుచుండెను. నల దమయంతులు ఆశ్చర్యపడుచుండగా పక్షులన్నియు వచ్చి వారిసమీపమున కూర్చుండెను. నలుడు [illegible]ము పోయినదికదా. ఈపక్షులను

పట్టినయెడల బంగారము లభించునని నలుడు తనవస్త్రమును వానిపై వేసెను. పక్షులన్నియు లేవగా వారు పట్టుకొనినవిసహా ఎగిరిపోయి పైననిలిచి యిటుల చెప్పెను. ఏకోయలచేత నీవు ఓడిపోతివో ఆకోయలమే మేము. ఏకవస్త్రముతో వచ్చితివి. దానినిసహా సంగ్రహించుకొనుటకై వచ్చితిమి. ఓడినవానికి స్వర్ణము కావలయునని తోచెనా. అల్లాడుము అని చెప్పిపోయెను. ఇంద్రాది దేవతలను విడిచినన్నేల కోరెదవని నేననగా మత్స్యము పాలలో బ్రతుకదు నీటియందే బ్రతుకునని దమయంతి అనినదే గాని ముఖమువెటుల చూతును. వివస్త్రుడనుగ నిలుచుచున్నాను అని తలచి నలుడు దమయంతి నుద్దేశించి నాసర్వస్వము పోయెను. నావలన నీకు సుఖము లేదు. నీతండ్రియింటికి పొమ్మని కన్నులనీరు కార్చుచు చెప్పెను. దమయంతి— ప్రాణనాథా! పురములోనుండిన సంపదలోనుండిన పోచ్చును. నలుడు:— అచట స్త్రీ పురుషు లుందురు. ఇపుడిచట నను విడిచిన నెవరున్నారు. సుఖము లుండినపుడేకద భర్త. ద— ఇపుడు భర్త కాదా. ఇదియేమి శాస్త్రము. తండ్రియొక్క భాగ్యము నాభాగ్యముకాదు. అదినాతోడబుట్టినవారి భాగ్యము. అది వారియొక్క భార్యలసొత్తు. న— అడుగడుగునకును పోవుచుందువే. ద— మనకు అపుడు సంపద నుండెను. ఇపుడు పోను. న— బాగులేదు. నీయుక్తికి మెచ్చితిని. పొమ్ము. నిన్ను జూడ సిగ్గుగ నున్నది. ద— అనుకూలమైన భార్యయుండిన నెంతకష్టము వచ్చినను సుఖముగ నుండును. మనుష్యుడు దుఃఖించునపుడు భార్య యుండిన సుఖము కలుగును. నేను దుఃఖింప మీరును మీరు దుఃఖింప నేనును దుఃఖోపశమనము చేసికొందుము. నేను పోయిన ఆసుఖములు నిచ్చెదరా. మీతోడ నుండినదే సుఖము. మిము విడిచిన అది సుఖముకాదు. న— ఇంతల కష్టపడవలయునా. ఏమిసేయుదము. ద— నన్ను పొమ్మనుచున్నారే మీరును రాకూడదా. నేను ఒకకుమారితెను. మీరు వచ్చిన మాతండ్రి మిగుల మర్యాదతో చూచుచుండును. అందుకు నేను ఉత్తరవాదిని. రండి. న— ఏమిమాట చెప్పితివి. ఇంతకుమునుపు వచ్చితిని. వారు అనేకవాక్యములతోడ యెదుర్కొనగా నీవు నవ్వుమరాగా వచ్చువాడను. ఇపుడు యేమిచ్చుచు రావలయును. నన్ను జూచి నీవును నిన్ను జూచి వారును యేడ్చుచుండుటయా నేను రాను. ద— నన్ను పొమ్మనెదు పక్షుల నిచ్చుటనే ప్రాణము విడిచెదను. న— (సరి. విడిచి పోవలదు అనితలచి) వస్త్రములేక యెటుల నిలుతును. ద— నేను మీకు అర్థశరీరమును గదా. నాచీరను అర్థభాగమును కట్టుకొనుడు. అని యిటుల దమయంతి చెప్పగా ఒకవస్త్రమును యిరువురును కట్టుకొని పోవుచుండిరి. వారు సమాధానము చెప్పుకొనుచు మరల దుఃఖించుచు పోవుచుండగా, నేను అల్లాడుచున్నాను. నాతోడ యిదియును అల్లాడవలయునా అని నలునికి లోపల యోచనగ నుండెను. శ్రాంతులై పోవుచుండగా ముండ్లపొదలను రాళ్ళవలనను కాళ్ళు బొబ్బలుకాగా దమయంతి అబ్బబ్బ యనును. ఈ వీరి శ్రమ జూడలేక దేవతలు కనులుమూయ పోదురు. అనిమిషులుకాన వారికన్నులు

మాయబడవు. బ్రహ్మను దూషింతురు. ఇంద్రాదులను పెండ్లాడి యుండిన సుఖపడునే నేను శ్రమపడుచున్నానని నాకు తోచలేదు దీనిని చూడజాలకున్నానే అని నలుడు తలచెను. ఒకచోట పరుండగా శ్రమచేత నిదురించిరి. నలుడు ముందుగ లేచి చూడగా నొకమూల కత్తి పడియుండెను. నలుడు దానినెత్తి చీరలో అర్ధభాగమును కోసెను. ఒకచీరను యిరువురును అర్ధభాగము కట్టుకొనియుండిరి. ఆమె నిదురలేచి ప్రాణనాథాయని ఆలింగనము చేసికొనులోపల పోవలయునని తలచి నలుడు పరుగెత్తి పోయెను. దమయంతి లేచెను. ఆహాహా నాప్రాణనాథుడు పొమ్ము పొమ్మనెనే. పోనంటిని కుండినపురమును పోవుదమనిన దీనస్థితిలో రాననెను. నే నిట్లు శ్రమపడుటను చూడలేక పోయెను. ఏకాకినై తండ్రియింటికి పోవుదునని మంచితలపుతో పోయెను అని తలచి దమయంతి భర్తను దైవమును దూషించలేదు. భగవత్సంకల్పము. నేచేసిన పాపము కర్మము వదలునా. అని తలచి భర్తను దూషించలేదు. ఆయాపదలో గతియెవరు. భగవంతుడే. దమయంతి యిటుల అల్లాడుచు పోవుచుండగా, భగవంతుని శోధనవలన యింత కష్టము సంభవించినను భర్తయందును దైవమునందును కొంచెమైనను అసూయలేక, తన కర్మమును చింతించుచు పోయెను. మార్గములో నొక పెద్ద కొండపాము నోరుతెరచుకొని దమయంతిని మ్రింగుటకు సిద్ధముగ నుండెను. ఈపామునోటబడుట సిద్ధము. సుఖమో దుఃఖమో తోడనుండి భర్తశుశ్రూష చేయుటకు ప్రాప్తము లేకపోయెనే. స్వామీ యీపాము నన్ను మ్రింగిబోవుచున్నది. లోపలపోయిన పిమ్మట నీవు కృపచేసి ప్రయోజనమేమి అని భగవంతుని స్మరించెను. అచ్చట నొక వేటకాడు చూచెను. ఆహా యేమది. పాము నోటిలోనికి పోవుచున్నదని వచ్చి పామును ఒక దెబ్బకొట్టగా అది దమయంతిని విడిచెను. ఆహా కాపాడితిరయే భగవద్గీత 9 అధ్యా. 17 శ్లో తల్లి తండ్రి సకలమును నేనని భగవంతుడనెను. భగవంతునివినా యితరులెవరు కాపాడుదురు. ఎవరివలన నగును. భగవంతుని స్మరించితిని. స్వామి వచ్చి కాపాడెను అని ఆమె పోవుచుండెను. నాలుగు అడుగులు పెట్టగా పిల్లా యేమంటివని వేటకాడడిగెను. భగవత్సంకల్పముచేత కాపాడబడితినని దమయంతి చెప్పెను. పిల్లా యిచట వేరెవ్వరును లేరు. ఇది అడవి. నీవు స్త్రీ అబలవు. ఏమి చేయుదువు. నాచేతి శస్త్రమును జూడుము. నామనోరథము నీడేర్పుము అని వేటకాడనెను. నే నెవరు. నీ వెవరు. భగవత్ప్రేరణచేత వచ్చి కాపాడితివి. తండ్రివి. ఇటు లనందగువాడవని దమయంతి అనెను. సమ్మతించెదవా లేదా యని వేటకాడు అడిగెను. నేను తదేకపరనై భక్తితో నుంటినేని నీనిశరమున విప్పుపడవలయునని దమయంతి అనగా వాడు మండిపోయెను. ఆమె కష్టమున భర్తను నిందింపలేదు. స్త్రీకి కష్టమువచ్చిన భర్తను మరువరాదు, పురుషునికి కష్టము వచ్చిన దైవమును నిందింపరాదు. స్త్రీని కాపాడునది పతిభక్తి. పురుషుని కాపాడునది భగవద్భక్తి. ఈశ్వరా యెప్పుడు మంచికాలము వచ్చునో యని పోవుచుండగా కొందరు ఋషులను

దర్శించి నేను నలుని భార్యను.భగవత్సంకల్పముచేత యిట్లైతి మని చెప్పెను. మా తపః ఫలముచేత నిన్ను జూచితిమి. మాతపఃఫలము నిచ్చెదము. కష్టముపోయి సుఖము వచ్చును అని ఆశీర్వదించిరి. ఆమె అటుల పోవుచుండగా ఒక వర్తకుల గుంపు పోవుచుండెను వారందరును చెట్లక్రింద పరుండగా ఆమెయును ఒకచెట్టుక్రింద పరుండెను. అచటికి ఏనుగులు వచ్చి అందరిని త్రొక్కెను.వారువారును చేతులు కాళ్ళు పోయి అల్లాడిరి. ఈమెను ఏమియును చేయలేదు. మహారాజాధిరాజుయొక్క భార్య అర్ధవస్త్రముతో పోయెను. నేను అర్ధవస్త్రముతో అల్లాడుచున్నాను వీరితోడ పోగోరితిని. ఏనుగులు వీరిని కష్టపెట్టెను నన్నును చంపగూడదా. శాస్త్రమునకు విరుద్ధముగ జననమరణములు కలుగవు. ఇందరు పోయిరే నన్ను చంపరాదా ఎంతకష్టము వచ్చినను కాలము వచ్చువరకు మరణము కలుగదు. నే నుండి ఏమి. ఇకను యెన్నికష్టములు పడవలయునో అని దుఃఖించుచు పోయెను. చేదిదేశప్రభుండు సుబాహుఁ అనువాడు. వానితల్లి మిద్దెమీది నుండి చూచుచుండెను. ఈమె పార్వతియో లక్ష్మియో రంభయో. కట్టు చీర లేదు. మన్ను నిండియున్నది. మిగుల దుఃఖములో నున్నది అనుకొనెను. ప్రభువు పోవునపుడు చూచుటకు కొందరు పోదురు. పిచ్చివాడుపోయిన అనేకులు వెంబడింతురు. అటుల అనేకులు దమయంతిని చూచుచుండిరి. ఈమె ముఖవర్చస్సును చూడగా గొప్పదిగ తోచుచున్నది. నేనును స్త్రీనిగా. ఈమెసంగతి విచారించుట ధర్మము అని రాజుతల్లి అనుకొని సేవకురాలిని పంపి దమయంతిని పిలువనంపి అమ్మా నీవెవరని అడిగెను. మహారాజు భార్యను. రాజ్యభ్రష్టులమై వచ్చితిమి. నాసంకటములను చూడలేక భర్త నన్ను విడిచిపోయిరి. జనులు వచ్చుచుండగా నేనును వారితోడ వచ్చుచుంటిని. వారిని ఏనుగులు చంపెను నన్ను చంపియుండవచ్చును. నాకు కాలము రాలేదు.ఇటుల వచ్చితినని దమయంతి చెప్పెను. భగవంతుడు ప్రేరేపించగా ఆరాజుతల్లి దమయంతి నుద్దేశించి చిన్నదానా పతివ్రతవుగ తోచుచున్నావు, నీభర్తను వెదకించెదము, నాకుమారాలు సునంద అనునది ఉన్నది నీవు దానితోడ నుండుము. మర్యాదతో నుంచుకొనవత్తెదను అనెను. భగవత్సంకల్పముచేత దమయంతి చేదిదేశము చేర మనుమరాలితోడ నుండుమని రాజు తల్లిచెప్పగా వారిచేత నుపచరింపబడుచు అచ్చట నుండెను. నలమహారాజు నిద్రించుచుండిన దమయంతిని వదలిపోయి అయోధ్య తండ్రియింటికి పోవసెను. ఇదియే స్వర్గముకాను. ఆట్టి పతివ్రతను వదలితినే అని తలచుచు పోవుచుండగా కార్చిచ్చులో నొకపాము పడి నన్ను కాపాడుమని ప్రార్థించుచుండెను. ఋషిశపించెను. అవయవముల బలము తప్పెను.ఉండుచోట నుండవలసినటు లున్నది.అయ్యా నన్ను [illegible] ఎత్తి ఆప్రక్కన విడువుము అని పాము ప్రార్థించగా నలుడు దానిసెత్తి అగ్నిలేనిచోట విడిచెను. నీకు ఉపకారము చేసెదను నాలుగు అడుగులు పెట్టుమని పాము చెప్పగా నలుడు ఒకటి రెండని యెన్నుచు తొమ్మిది యడుగులు నడిచి పదియవయడుగు పెట్టగా ఆక్షణ

చెను.ఉపకారమునకు మారుగ అపకారము సేయనగునా యని తలపకుము.నిన్ను రెల్ల వారును గుర్తించిన చింతింపుదురని యిటుల వికారముగ పోవునటుల చేసితిని. ఒకటి రెండని అడుగులను యెన్నుమనిన దెందున కనగా నీకు పదియవనాడు మేలు కలుగును. ఋతుపర్ణునియొద్దకు పోయి బాగుగ సారథ్యము చేయుదునని చెప్పుము. వానికి అందు ప్రియము. జీతమిచ్చును. మంచికాలము వచ్చువరకు అచ్చట నుండుము. మంచికాలము వచ్చి నిరూపము కావలయునని తోచినపుడు నన్ను తలంపుము. నేను వస్త్రము నిచ్చెదను. దానిని ధరించిన నిరూపము వచ్చును అనిచెప్పి కర్కోటక సర్పము వస్త్రము నిచ్చి అంతర్ధాన మొందెను. నలుడు ఋతుపర్ణు నింటికి పోయి సారథ్యము చేసెద ననిన గౌరవముగ నుండునా. సర్పము రూపమును మార్చెను. దుష్టుడైనను మంచిచేసినయెడల మేలు చేయును. నలుడు శ్రమపడుచు పదియవదినమున ఋతుపర్ణమహారాజునొద్ద చేరెను. ఎవరని ఋతుపర్ణు డడుగగా సారథ్యము సేయుదును.పదివేల యోజనములైనను ఒక గంటలోపల తోలుదునని నలుడనెను. అచట ఉద్యోగమున నుండెను. నలమహారాజుకు సారథ్యముసేయు వార్ష్ణేయుడు మునుపే అచ్చట చేరియుండెను కదా.నలునికి అతని దెలియును. అతనికి నలుని తెలియదు. నలదమయంతులు ఊరువిడిచి పోయిరను సంగతి దమయంతి తండ్రియగు భీమమహారాజుకు తెలిసి యెచ్చట నున్నారోఅని చింతించుచు వెదకుటకై ఉద్యోగస్తులగు బ్రాహ్మణులను పంపెను. బ్రాహ్మణులు భిక్షార్థముపోయి నయెడల యింటివారు వారిని లోపలికి పోనిత్తురు. అటుల బ్రాహ్మణులు అన్నిదిక్కులకును పోయిరి. సుదేవుడను బ్రాహ్మణుడు చేదిదేశమునకు పోయి రాజగృహముచేరెను. లోపలపోయి దమయంతిని చూచి భగవంతుడే యీమెను యిచటికి తెచ్చెనని తలచి ఓర్తా యిటు రమ్ము. నేనెవరు ఎరుంగుదువా. మీయన్నతోడ నుండలేదా. సుదేవుడను బ్రాహ్మణుడనుకానా అనెను. ఔను. తండ్రి క్షేమముగ నున్నాడా యని దమయంతి అడిగెను. భోజనమునకు వచ్చిన బ్రాహ్మణునితో మాటలాడుచున్నది. ఎంతలజ్జతో నున్నది అని రాజుతల్లి తలచి బ్రాహ్మణుని పిలిచి అదియేమి రహస్యమని యడిగెను. ఈమె విదర్భదేశాధిపతియగు భీమరాజుయొక్క కూతురు. నలునిభార్య. భగవత్సంకల్పముచేత జూదమాడి చెడ్డి అడవికి పోయిరి. అదృష్టవశమున యీమె యిచట చేరెను. చూచితిని. అనిచెప్పి బ్రాహ్మణుడు యేడ్చెను. ఈమె నలునిభార్యయు భీముని కూతురా. మాకు యెటుల తెలియుచున్నదని తల్లి అడుగగా ఈమెయొక్క భ్రూమధ్యమున స్వర్ణవర్ణము గలిగి యెఱ్రగనుండు చుక్కయున్నది. అందువలననే యింత అదృష్టము. కాలవశమున నిటు లున్నది. మన్నుపడి ఆచుక్క తెలియకున్నది అని సుదేవుడు చెప్పెను. దమయంతికి చుక్కయున్నదని వినియుంటిమి ఇపుడు ఉన్నదనుచున్నారని రాజుతల్లి జలముతెచ్చి తుడిచి చూచి దమయంతిని కౌగలించుకొనెను. దశార్ణదేశరాజుకు మీతల్లియును నేనును యిద్దరము కూతుండ్రము. నీవు నాకు కూతురివి

అని తల్లిచెప్పగా దుఃఖించిరి. ఏకేమి కావలయునని ఆమె అడుగగా ఊరుచేరినయెడల భర్తను వెదకింతునని దమయంతి చెప్పెను. ఆమె దమయంతిని బండిలోపంపగా తల్లి గారిల్లు చేరెను. అమ్మా బ్రతికి వచ్చితివాయని తల్లి అనగా నేను వచ్చియేమి నన్ను చూచి దుఃఖింపవలసినదేకదా. నాభర్తను వెదకినకదాయని దమయంతి అనెను. ఇటుల దుఃఖించుచుండు కూతురు బ్రతికియేమియని రాజు నలుని వెదకించుటకై బ్రాహ్మణులను పిలిపించెను. అయ్యా నాభర్తయెటులున్నాడో నేనుచెప్పునట్టి యీమాటకు చెప్పుడు బదులుచెప్పిన గుర్తింపవచ్చును. ఏమి అన్యాయము అడవిలో వస్త్రమును కోసికొని అర్ధవస్త్రముతో పోవచ్చునా అనుడు బదులుచెప్పువాడు నాపతియని దమయంతి చెప్పగా బ్రాహ్మణులు అందందు అవిధముగ చెప్పిరి. ఏమో చెప్పుకొనుచున్నారని అందరును ఊరకుండిరి. ఋతుపర్ణునింట అటులనగా నలుడు బదులుచెప్పెను. పర్ణాదుడు అను బ్రాహ్మణుడు తెలిసి శీఘ్రముగవచ్చి అమ్మా యెవరును బదులు చెప్పలేదు. ఋతుపర్ణునింట వికారగమనుండగు సారథి యొకడుండెను. వాడు బదులుచెప్పెననగా యేమి చెప్పెనని దమయంతి అడిగెను. స్వామీ మీరుచెప్పినది సరియేను. భర్త సరిగానుండునపుడు వదలిపెట్టినయెడల నేరమెంచవచ్చును. కష్టస్థితిలోనుండి వదలినయెడల కోపించవచ్చునా. రాజ్యమంతయు పోయి కట్టువస్త్రమును పక్షి తన్నుకొనిపోగా అల్లాడుచుండగా కోపించవచ్చునా. పురుషుడు మంచియో చెడుగో చేసినయెడల దానిని యెన్ననగునా అనెనని బ్రాహ్మణుడు చెప్పెను. ఇతడే నలుడని తలచి దమయంతి సుదేవుని ఋతుపర్ణునింటికి బంపెను. రేపు దమయంతికి ద్వితీయవివాహమని సుదేవుడు ఋతుపర్ణునికి తెలిపెను. బాహుకా విదర్భదేశము యిచటికి వేయి యోజనము లున్నది. ఎంత దూరమైనను ఒక గంటలో తోలుదునంటివే పోవలెనాయని ఋతుపర్ణు డడుగగా అహా పోయెదను. అచట విశేషమేమని బాహుకు డనెను. నలుడు దమయంతిని పెండ్లాడియుండెను. దమయంతి నిసుల రూపసతి. భగవత్సంకల్పముచేసి అతడు దేశముమీద పోయెను. దమయంతికి రెండవ వివాహమట యని ఋతుపర్ణుడు చెప్పెను. ఇచటికి బ్రాహ్మణుడు వచ్చియుండెను కదా. నేనతనికి బదులుచెప్పితిని. నేను బాగుగ సారథ్యము చేయుదునని తెలియును గావున రమ్మనెను. నన్ను పిలిపించుటకే యీప్రయత్నమని నలుడు అనుకొనెను. వీనియాకారము జూడ రథమును శీఘ్రముగ నడుపగలడాయని సందేహ మగుచున్నదని ఋతుపర్ణుడు వార్ష్ణేయునిసహా పిలుచుకొని పోయెను. గుఱ్ఱములు పరుగెత్తుచుండెను. ఋతుపర్ణుని ఉత్తరీయము జారి క్రిందపడగా రథమును నిలుపుమనెను. ఒకయోజనము దాటెను. వల్లకాదని బాహుకుడనగా యేమి అంతసామర్థ్యమాయని ఋతుపర్ణు డనెను. చూచుచున్నారే తెలియలేదా యని బాహుకు డనెను. ఇటుల పోవుచుండగా నొకచోట పెద్ద విభీతకవృక్షము (తాండ్రచెట్టు) ఉండెను. బాహుకా యీవృక్షములోగల ఫలములు పర్ణములు యిన్నియని చెప్పగల

ను. నీవు చెప్పగలవాఁడని ఋతుపర్ణుఁ డడుగఁగా నేను చెప్పలేనని బాహుకుఁ డనెను. ఋతుపర్ణుఁడు చెప్పఁగా బాహుకుఁడు యెంచెను. సరిగా నుండెను. ఇది అక్షహృదయ విద్య. పాచికలోనుండు ఆత్మమనసును నే నెఱుఁగుదును అని ఋతుపర్ణుఁడనఁగా నాకు చెప్పుమని బాహుకుఁడు కోరెను. ఋతుపర్ణుఁడు చెప్పెను. నలుఁడు యీవిద్యను నేర్చుకొనెను. ఇక వీనివొద్ద నుండరాదని కలి యతని విడిచి తనయపరాధమును మన్నింపుమని వేఁడి నిన్ను జయించుటకు యెవరికిని కాదనెను. నలుఁడు కలిని పొమ్మనఁగా యెచ్చట నుందు ననెను. నలుఁడు విభీతక వృక్షమును జూపెను. కలి యావృక్షము నాశ్రయించెను. దానికి కలివృక్షమని పేరు. నలునితో మాటలాడుచుండు కలిని యెవరును చూడలేరు. కలిబాధ వీడెను. వాఁడు వృక్షములో నుండెను. సాయంత్రమునకు కుండినపురము చేరిరి. ఆపురము శృంగారింపబడలేదు. వాద్యములు లేవు. ఏమియును విశేషములు లేవని ఋతుపర్ణుఁడు యోచించుచుండెను. ఋతుపర్ణునికి లేఖ వ్రాయలేదు. ఏల వచ్చెనని భీమరాజు యోచించెను. ఋతుపర్ణుఁడు సంగతి చెప్పలెదు. అడుదాని పనిగనున్నది. దీనిని చెప్పరాదని తలఁచి సంగతి మనసున నుంచుకొని ఒక కార్యార్థమై సమీపమున వచ్చితిని. పెద్దలని జూడవచ్చితి ననెను. భీమమహారాజు మిగులసంతోషమున విడిది యేర్పరచెను. నలుఁడు గుఱ్ఱములను అశ్వశాలలోఁ గట్టి పడుండెను. దమయంతి పైమిద్దెమీఁదికిపోయి అశ్వశాలలోనుండు నలుని జూచి రూపము మారియున్నది. అశ్వములు శీఘ్రముగ వచ్చెను. అతఁడే నిజము ఐనను కొన్ని కారణములచే తెలిసికొనెదను అని తలఁచి కేశిని యను సేవకురాలిని పిలిచి బాగుగ తెలిసికొమ్మని పంపెను. బాగుగ సారథ్యము సేయుదు వాయని దాసి యడిగెను. నలుని జూచితిరా యని బాహుకు డడిగెను. చూచితిని. సజీవుడై యున్నాఁడు భార్యను విడిచి పోవునా యని దాసి యనెను. కారణము వచ్చిన నేమి సేయవచ్చునని బాహుకు డనెను. దాసి యీ మాటలను దమయంతికి చెప్పఁగా ఆమె తన కొడుకును కూతురిని బంపెను. నలుఁడు బిడ్డలు రాఁగనే దుఃఖము పొర్లఁగా నేడ్చి వారిని కౌఁగలించుకొనెను. వంటచేయునప్పుడు పరీక్షింపుమని దమయంతి చెప్పెను. ఆయన వంటచేయునప్పుడు జలమునకై పాత్ర లుంచుడు. జలము నీయకుడు. అగ్నిని యీయకుడని దమయంతి చెప్పఁగా అటులే చేసిరి. ప్రొద్దాయెను. నగరునుండి వంటకు సామగ్రులు వచ్చెను. జలము నీయరా యని నలుఁడు పాత్రలను చూడఁగా వరముచేత పాత్రలలో జలము నిండెను. తృణముష్టి నెత్తి సూర్యా యనఁగా భగ్గుమని మండెను. నలుఁడు పుష్పములను నలుపఁగా వానికి మిక్కిలి వాసన యెక్కెను. దమయంతి యీ గుర్తెరిఁగి యితఁడే తన ప్రాణనాథుఁడని తెలిసి దాసీ యిక నీవు పొమ్ము. నీకార్యమాయెనని పంపి, తల్లితో చెప్పి అమ్మా నన్ను విడువుము. లేకున్న ఆయనను రప్పింపుము. అని చెప్పెను. అటులే రప్పించిరి. కారణములచేత నలుఁడని తెలిసెనుగాని రూపము తెలియకుండెను నలునికి దమయంతిని తెలియుచుండుటచేత, ప్రాణేశ్వరీ నామీఁద

కోపించకుము. కలిప్రేరణచేత గాకున్న నన్ను విడుతునా. నిన్ను విడిచి అల్లాడుదునా అని హర్షశోకములలో నుండెను. దమయంతి తలిదండ్రులకు సంగతి చెప్పెను. ఋతుపర్ణుడు యిదేమని యుండెను. రాజును రాణియును నీవెవరని అడుగగా నలుడు సంగతిచెప్పి యిది నాభార్యయే అనగా అంగీకరింపు మనిరి. అడవిలో యెవరును లేక తిరిగినది. రూపవతి. సరిగానున్నదని యెటుల తలతును అని నలుడనెను. కాయేన మనసా వాచా నేను చెడలేను మీపాదసాక్షి ముప్పదిమూడుకోట్ల దేవతలకు భగవంతునికి సూర్యునికి యమునికి తెలియుదా. మిమ్ము రప్పించుటకై యిటులచేసితిని. ఇంతకాగనే సందేహమా అని దమయంతి దుఃఖించగా నలమహారాజా! యీమె పతివ్రతాశిరోమణి సందేహించరాదు అని అశరీరవాణి పలికెను. నలుడు ఆనందించుచుండగా పుష్పవృష్టి కురిసెను. మిమ్ము గురుతు తెలియకున్నది. వికారముగ నున్నావేయని దమయంతి అనగా మునుపటివలె చూడవలయునా యని కర్కోటకుని దలచి వస్త్రమును కట్టుకొనగా నిజరూపమువచ్చి ప్రకాశించెను. ఋతుపర్ణుడు సంగతివిని మిగుల బుద్ధిశాలి. రప్పించెనని సంతోషించి మాకందరికిని రాజుగ యజమానస్థానమున నుండదగిన వాడవు. నీయొద్ద పనిచేయించుకొంటిని అని ఉపచారముచెప్పి ఊరికి పోవలయును, నీవు మహారాజు వార్ష్ణేయుడు నీసారథి. కావున అశ్వవిద్య చెప్పుమనగా నలుడు చెప్పెను. నలుడు అత్తగారియింట ఒకనెలదినములుండి భార్యాబిడ్డలతోడ రాజ్యమునకు పోయి, ఓరీ, జూదమునకు వచ్చెదవా యనగా పుష్కరుడు భగవత్సంకల్పముచేత అంగీకరించెను. వాడు చమత్కారముగ ఆడెను. నలుడు విద్యగ్రహించి ఆడి తన రాజ్యమును వాని రాజ్యమును సహా గ్రహించెను. ఓరీ నేను ఓడిపోయినపుడు ఒకయిల్లు యిచ్చియుండెదవా. నేను అటులచేయను. ఓరీ నీరాజ్యము అని యిచ్చి వాని పంపి మునుపటివలెనే రాజ్యమేలుచుండెను. కర్కోటకుని దమయంతిని నలుని ఋతుపర్ణుని మనసునందు తలచిన సకలపాపములు పోవును. కలినాశమగును అని బృహదశ్వుడు ధర్మపుత్రునికి చెప్పి, ధర్మపుత్రా వాడనుభవించినది గొప్పయగునా నీది గొప్పయగునా నీకు భార్యయున్నది. వానికి ఉండెనా. వారు ఏకాకులై కష్టపడిరి. భ్రాతృసహితులు కూడియుండిన అడవియైననేమి భవనమైననేమి. ఇక కష్ట మనకుము అని బృహదశ్వుడనెను. జూదమాడుటకు బాగుగ తెలిసిన బాగుగనుండునని ధర్మరాజనగా ధర్మపుత్రా ఋతుపర్ణుడు నలునకు చెప్పినటుల నేను నీకు అక్షహృదయము చెప్పెదను. పాశుపతాస్త్రమున్నది యుద్ధము చేసినను జూదమాడినను జయమగునని చెప్పి ఆమహర్షి పాండవులను దీవించి పోయెను.

## (34) హరిశ్చంద్రోపాఖ్యానము.

---

ధర్మరాజు మావంటివా రున్నారా యనగా బృహదశ్వుడు నలచరిత్రము చెప్పెను. అటులా? అటుల కష్టపడినరాజు ఉండెనా అని ధర్మరా జనగా, ఒకడా, మరియును వినుమని బృహదశ్వుడు హరిశ్చంద్రచరిత్రమును చెప్పెను. సూర్యుని పుత్రుడు వైవస్వత మనువు. అతనిపుత్రుడు ఇక్ష్వాకు. ఇక్ష్వాకువంశము రాజులలో గొప్పవాడు త్రిశంకుడు. త్రిశంకుని పుత్రుడు హరిశ్చంద్రుడు. అతనిపుత్రుడు లోహితాస్యుడు. హరిశ్చంద్రుని గూర్చి వసిష్ఠ విశ్వామిత్రులకు వివాదము కలిగెను. దేవాధిపతియగు ఇంద్రుడు పాలించు అమరావతికి పోవలయునేని వేదమంత్రములతో యజ్ఞము లాచరించవలయును. అట్టివారికది స్థానము. భగవద్గీత 9 అధ్యా 19 శ్లో కామ్యకర్మముచేత ఇంద్రుని ఆరాధించి ఆస్థానమునకు పోవలయునని చెప్పబడెను. అచట రంభాసంభోగాదులు లభించును. విషయసుఖము గొప్పగ భావించువారికి అది హెచ్చైనది. ఇటులని వేదము చెప్పుచున్నది. ఆపట్టణమును పాలించుచు దేవర్షులు బ్రహ్మర్షులు సకలదేవతలు మొదలగువారితో నిండియుండిన సుధర్మయను సభలో దేవేంద్రుడు సింహాసనాసీనుడై యుండి చింతించుచుండెను. ఇంద్రా భగవంతు డిచ్చిన యీభోగములు చాలవా చింతయేల యని యడుగుచు నారదుడు వచ్చెను. అందరును కుశలప్రశ్న చేసికొనిన పిమ్మట ఇంద్రుడు నారదుని జూచి త్రిలోకసంచారివగు నారదా స్వధర్మనిరతుడు సత్యవ్రతుడు అగువా డెవడైన నున్నాడా యని యడిగెను. నారదు డట్టివాడు బ్రహ్మసృష్టియం దొక్కడున్నాడు. ఎరుంగుదు వని చెప్పి అతడెవరోయని యోచించుచుండు సభ్యులముందతడు హరిశ్చంద్రుడను నామము గలవాడనియు మహాపదయందైనను అబద్ధమాడడనియు చెప్పి స్తోత్రము చేసెను. ఇదియంతయును విని పరమానందభరితుడై వసిష్ఠుడు వీడు నాశిష్యుడే యనెను. పుత్రుని శిష్యుని ప్రశంసించిన తండ్రికి గురునికి ఆనందమగును. ఏవురు తండ్రులలో గురుకడు డగుటచేత వసిష్ఠుడు తనశిష్యు డింత గొప్పసభలో నారదునియంతట్టివాని ప్రశంసింపబడుటకు సంతోషించుట గని యోర్వలేక విశ్వామిత్రుడు కన్నులెఱ్ఱచేసి యొడలు వడకగ వసిష్ఠునిపై మహాగ్రహముతో నీశిష్యునియోగ్యత తెలిపెదనని పలికెను. నిర్హేతుకముగ కోపించు విశ్వామిత్రుని వసిష్ఠుడుగాంచి నారదుడు చెప్పినది చాలదని యెంచెదను. ఆ హరిశ్చంద్రునియటుల యెవడుఉండును. అతని కతడే సముడు. నాభాగ్యమున నట్టివాని శిష్యునిగ బడసితి నని పలికెను. విశ్వామిత్రుడు మరింత నాగ్రహుడై నేను వాని సత్యహీనుని చేసెదనని పలికెను. ఇంద్రుడు శాంతింపుడని చెప్పగా విశ్వామిత్రు డందులకు నీవుఊరక సాక్షివై యుండుమని పలికెను. హరిశ్చంద్రుడు అసత్యమాడెనేని వానినిమిత్తము చేసియుండిన తపమును ధారపోసెదనని వసిష్ఠుడు సభలో పలుకగా, విశ్వామిత్రుడు తనుపవా తవతపము ధారపోసెదనని నారదునితో చెప్పెను.

నీతపసు వసిష్ఠునితో సమమైనదికాదు. కాని వేరేదియైన శపథము గావింపుమని నారదుడనెను. విశ్వామిత్రుడు తన తపము ధారపోసి తన మహర్షియను పేరును త్యజించి ముందీ ఇంద్రసభకు వచ్చుట మానెదనని ఇంద్రునకు మొదలగువారిముందు ప్రతిన బట్టెను. పిమ్మట నారదుడు హరిశ్చంద్రునియొద్ద కేగి జరిగిన సంగతిచెప్పి జాగరూకుడవై యుండుమని తెలిపి తనదారిం జనెను. ఘనుడగు విశ్వామిత్రుడు తనశిష్యుని నెట్టి పాటుల బెట్టునోయనియు అతడసత్యమాడిన తనతపసు పోవుననియు సత్యసంకల్పుని సంకల్పమెటులున్నదో యనియూ చింతించి కాపాడుమని వసిష్ఠుడు భగవంతుని బ్రార్థించుచుండెను. అసత్యమాడింపదలచి విశ్వామిత్రుడు తనరాకను శిష్యునిద్వారా హరిశ్చంద్రుని కెరిగింపగా రాజు యెదురేగి నమస్కరించి అర్ఘ్యపాద్యాదులచే పూజించి నాభాగ్యము తమపాదధూళి మాయింట బడెనని కొనియాడెను. (పెద్దల పాదధూళి పడినదే భవనము. లేకున్న వనమే యగును. పెరియాళ్వారు లటుల దెలిపిరి. పెద్దలు స్వల్పధనమున కెంతదూరమైన పోవుదురు. వారిరాక హెచ్చేమి యనగా వారికి తోచవలయును. ఇంటివానికి యింటిలోగల రాయి యిసుక సున్నమునకు అదృష్టముండవలయును. రాయి మొదలగునవి కొన్ని ప్రాప్తానుసారముగ తిరువారాధన గృహమునకు మరికొన్ని మరియొకచోటికి ఉపయోగించుచుండలేదా.) ఏనుగుమీద నొకమనిషి నిలిచి రాయి ఎగరవేసిన నెంతయెత్తుము ఎగురునో అంతధనము యాగార్థమై ఋషి యాచింపగా రాజు తనభాగ్యమని సంతోషించి భగవద్గీత 17 అధ్యా 20 శ్లోకమువలె సాత్వికదానము చేసెను. కొంచె కొంచెముగ తీసికొని పోవునటుల చెప్పి విశ్వామిత్రుడు పోయెను. విశ్వామిత్రు నాజ్ఞచేత సింహవ్యాఘ్రములు అయోధ్యను నాశము గావించుచుండగా రాజు వేటాడబోయి మృగబాధతీర్చి తెలియక గర్భిణియైన జింకను సహా చంపెను. ఆజింక విశ్వామిత్రుని కూతురిచెలి గారాబముతో పెంచబడునదగుటచేత నామె దుఃఖించి అవివేకుడగు యీరాజును తగునటుల దండింపుమని తండ్రితో చెప్పెను. విశ్వామిత్రునిచే సృష్టింపబడిన చండాలస్త్రీలు రాజుకు తమ యాటపాటల నేర్పు జూపి అందుకు పారితోషికముగ రాజుయొక్క అంగసంగము కోరగా రాజు కోపించి మంత్రిచేత వారిని వెడలనడిపించెను. వారిసంగతి విశ్వామిత్రుని కెరిగింప నతడు మహాగ్రహమున నాస్త్రీలతోడ రాజుసమీపమునకు వచ్చి నేను పంపినవారయ్యును వీరినేల పెండ్లాడవని యడిగెను. వారు జాతిహీనులని రాజు తెలుపగా, నుత్తమ వసిష్ఠునిచే శపింపబడి చండాలుడైన త్రిశంకునిపుత్రుడవు. నీవు జాతిహీనుడవు. వీరిని వివాహమాడిన తప్పుగాదాయని విశ్వామిత్రు డడిగెను. రాజు నారదునివచనమును స్మరించి యిది పరీక్షయేయని యెంచి బ్రాహ్మీకముని! నేపరనారీసోదరుడను. వివాహమాడిననే వీరిని అంగీకరింపవలయును. వీరిందుకు అర్హులుకారు. నారాజ్యము రథ గజ తురగ పదాతులు నీయమునిన నిచ్చెదనుగాక సత్యము తప్పను వీరిని పెండ్లాడ నొల్లను. (నీవే ధిల్లజాలంద

వనుటచేతనే గాన విశ్వామిత్రుడు ధార్మికముని.) ఇట్టుల విని ఋషి ఓరీ క్షత్రియాధముడగ లంకను జంపియు మహాపాతకయుతుల మాటలాడెదవని నిందింప రాజు లంకను జంపినందుకై అగ్నిప్రవేశము చేసెదననియు ఉపవాసాదులు చేసెదననియు అసాధ్యవ్రతము లాచరించెదననియు భూమి నిచ్చెదననియు చెప్పెను. విశ్వామిత్రుడు రాజ్య మిమ్మని యడిగెను. మహాభారతమున నశ్వమేధసహస్ర మొకప్రక్కను సత్యమొక ప్రక్కను నుంచి తూచినయెడల సత్యమే హెచ్చుగ తూగునని చెప్పిన వాక్యమును యోచించి రాజు తన సర్వస్వమును (అనగా నాల్గుసముద్రములకు లోబడిన పట్టణములు దుర్గములు అగ్రహారములు ఆశ్రమములు గ్రామములు మొదలగువాని) లంకను జంపిన ఋషియాజ్ఞమీరిన పాపపరిహారార్థము విశ్వామిత్రునికి దానమొసగి యతని యాజ్ఞచేత తనభార్యయగు తారామతి సుతార లేక చంద్రమతితోడను పుత్రుడగు లోహితాస్యునితోడను బయలుదేరి పోగా ప్రజలందరు హాయని యేడ్చిరి. వారు కొంతదూరము పోగా వారిని పిలిచి విశ్వామిత్రుడు వారు ధరించుకొనియుండిన వస్త్రాభరణముల గైకొని నారవస్త్రము లిచ్చి పంపెను. విశ్వామిత్రుడింతటితో తృప్తిచెందక రాజును మరల పిలిచి యాగార్థమై తాను దాచియుంచుకొనిన ధన మిమ్మని యడుగగా హరిశ్చంద్రుడు ఒకటిన్నర నెలలోపల ధనము నిచ్చుటకు గడు వడిగెను. విశ్వామిత్రుడు ఒకమాసమే గడ విచ్చెను. సాధనము నెట్లు చేయుదువో చెప్పుమని ఋషి యడుగగా రాజు బిచ్చమెత్తియో భార్యా బిడ్డలను అమ్మియో యిత్తునని చెప్పి కాశీయాత్రకు పోయెను. అతిసుకుమారుడైనబిడ్డ ముల్లుగ్రుచ్చుకొని నడువలేక అల్లాడుచుండగా తల్లి వాని నెత్తుకొని పోయెను. వారు సత్యమే గొప్పయని భావించి సత్యసంకల్పుడగు భగవంతుని ధ్యానించుచు పోయిరి. నవరత్నఖచితమైన పల్లకిలో బోదగిన హరిశ్చంద్రాదులు కాలి నడకతో కాశీయాత్ర పోగా పురజనులు దుఃఖించి, తపముగావించి వేదము నెరిగి బ్రహ్మర్షియై యుండియు విశ్వామిత్రునికిట్టి దుర్బుద్ధిపుట్టెనని నిందించిరి. విశ్వామిత్రుడు శుక్రుని దలచి రప్పించి బ్రాహ్మణరూపముతో హరిశ్చంద్రాదులవెంట బోయి వారిని పలుకష్టముల బెట్టుమనియు ధనము సంపాదించుటకై వారిని అవసరపరచుచుండుమనియు చెప్పి పంపెను. నక్షత్రకుడై వచ్చిన శుక్రుడు విశ్వామిత్రుని యాజ్ఞచేత తాను వచ్చినసంగతి హరిశ్చంద్రున కెరిగించి వారితోడ పోవుటకు ఆరంభించి దారిలో వారు నడుచునపుడు తాను నడువజాలననియు వారు నడువలేనపుడు తాను అతిశీఘ్రముగ నడచియు ఆకలిదప్పు లనియు వారిచ్చు పదార్థములు బాగుగ లేవనియు తనను మోసుకొని పొమ్మనియు వారిచేత కాళ్ళు పట్టించుకొనియు ఇకను చెప్పవలవికాని కష్టముల బెట్టెను. అప్పుడొక్క పిశాచము విశ్వామిత్రునాజ్ఞచే వచ్చి బ్రాహ్మణుని పట్టుకొనెను. రాజు బ్రాహ్మణుని వదలి తన్నైనను లేక తమ్మైనను తినుమని అనేకవిధముల ప్రార్థించినను ఆహారార్థపిశాచము బ్రాహ్మణునే కోరుటను చూచి ఒక్క బాణమును వేసెను.

రాజుయొక్క సత్యమును బ్రాహ్మణభక్తిని బలమును జూచి పిశాచము పారిపోయెను. హరిశ్చంద్రాదులు కాశీపట్టణము చేరి అందొకతోటలో విశ్వామిత్రునాజ్ఞచేత వచ్చిన కార్చిచ్చు తమ్మెదురుపడుట చూచి భయపడిరి. నాకపుడే ధనమిచ్చియుండిన నేను ప్రాణములతో పోయియుందునే మీరు యెట్టులైన నాకేమి కావలయునని బ్రాహ్మణుడు దుఃఖించెను. చంద్రమతి అపుడు, తక్కినవారిని తన వెనుకరండనిచెప్పి, అగ్నినుద్దేశించి నేపతివ్రతనైతినేని మేము విశ్వామిత్రుని దూషింపక అతనిమేలు కోరుచుంటిమేని నాభర్త సత్యవ్రతుడయ్యెనేని అగ్ని ఆరిపోవునని చెప్పెను. అనాదియైన భగవంతుని ఆచార్యుడగు వసిష్ఠుని కృపయుండెనేని రాజుయొక్క సత్యవ్రతము సత్యముగ నడిచెనేని రాజుకు నే నేకపత్నినైతినేని యీయగ్ని మార్గము నిచ్చునని పలుకగా ఆయగ్ని త్రోవనిచ్చెను. ఇట్టిభార్యను కష్టపెట్టవలసివచ్చినందుకై రాజు చింతించెను. వారు గంగాస్నానమాచరించి విశ్వేశ్వరుని దర్శించుచుండగా బ్రాహ్మణుడు మీరు ధనార్జనోపాయముల జూడకున్నారని నిష్ఠురము లాడెను. హరిశ్చంద్రుడు భార్యను అమ్మదలచి భార్యతోడ కాశీవీధిని ప్రవేశించి నాభార్యనమ్మెద కొనువారున్నారా యని కేకవేయగా ప్రజలు ఆమెను జూచి ప్రదక్షిణనమస్కారముల చేసి పోవుచుండిరి. కాని ఒకరైనను కొనకుండిరి ఇట్లు తిరుగుచుండియు నెవ్వరును నొకరైన అడుగనందుకు రాజు చింతించెను. రాజు యిట్లు అమ్మినపుడు దేవతలు ఋషులు తమ దేహలలో అగ్నిజ్వాలశిఖలు దూరసీమల తల్లడిల్లిరి. కొనువారెవ్వరును లేకుండుటను విశ్వామిత్రుడు జ్ఞానదృష్టిచేత తెలిసికొని అగ్నిని పిలిచి చంద్రమతిని కొని అనేక కష్టముల బెట్టుమని చెప్పిపంపెను. అగ్నిదేవుడు కాలకౌశికుడను వృద్ధబ్రాహ్మణుని రూపములో వచ్చి వీరిముందు నిలిచి అమ్మానిలువుము. పుణ్యస్త్రీవగు నిన్ను నీభర్త అమ్ముచున్నాడా. నీతండ్రియుండిన యిందుకు సహించునా. నీవైన నడుగరాదా. ఓవనాధవా. నీకై యడుగువారులేరా. నీచేయిపట్టినవాడు చక్రవర్తియై యుండవలసియుండ నిట్లేటుల దరిద్రుడాయెను. పుణ్యనిధియే నీకరగస్పర్శచేసి నిన్ను పెండ్లాడి యుండవలయును. నీయూరేది నీముఖము చంద్రునిబోలియున్నది మాగృహము పాపమునకు స్థానమై యున్నది. ఇట్టిస్థలమునకు పనికత్తెవగుటకు నీవిష్టపడుచున్నావు. నీభర్తయు సమ్మతించుచున్నాడు. అనగా చంద్రమతి అందుకు బ్రాహ్మణోత్తమా సత్యమే ప్రధానము. నన్నొకక్రయమిచ్చి కొనుము. మీయింటికార్యము లెల్ల జేసెదను అనిపలికెను. రాజు అతనియొద్ద ధనము గైకొని భార్యనిచ్చితినని చెప్పి బ్రాహ్మణునియింట కార్యముల చేయుచుండుమని భార్యకాజ్ఞాపించెను. హరిశ్చంద్రుడు భగవద్గీత 6 అధ్యా 34 శ్లోకమటుల చలించు మనసును నిలిపి భార్యను విక్రయించెను. బాలుడు అమ్మాయని యేడ్వగా చంద్రమతి బాలకా నిన్ను విక్రయించలేదు. నీవు మీతండ్రియొద్ద నుండుమని పలికెను. బ్రాహ్మణుడు మరికొంత ధనమిచ్చి బాలునిసహా కొనెను. బాలుడు తల్లి కావలయుననియు మరల తండ్రికావలయు

పనియు సేద్య నారంభించెను. భార్యాభర్తలు మిగుల దుఃఖించిరి. రాజు విశ్వామిత్రుని పై నాగ్రహముంచక భగవంతుని పరీక్షయని తలచి బాలునికై లభించిన ధనముపహా బ్రాహ్మణునికి యిచ్చెను. అనేకులచేత పూజింపబడినయామె, సత్యమునకై బ్రాహ్మణుని యింటి కార్యములెల్ల వారి యాజ్ఞానుసారముగ చేయుచుండెను. ఆమె చేయు చుండిన మితిలేని పనులం దొక్కపని పచ్చికసవుకోసి ఆమోపు తెచ్చుట. చంద్రమతి ఆక ట్టను తలమీద నుంచుకొని వచ్చునపుడు చంద్రుడామెయెదుట నిలువలేక మబ్బులో దాగును. ఇట్టిపతివ్రత నిట్టియిక్కట్లపాలు బెట్టినా విశ్వామిత్రుని క్రౌర్య మెట్టిది. కాలకౌశిక చంద్రమతి రాజస్త్రీ యనుమాటే మరచి సూర్యోదయాదాది పునస్సూర్యోదయ పర్యం తము కూర్చుండనీయక గోవుల కడిగించుచు మేపించుచు పిడకలు తట్టించుచు యింత ధనమిచ్చి కొంటినని యెత్తిపొడుచుచు నానావిధముల కష్టపెట్టుచుండెను. చంద్రమతి తన పాటునకై భర్తను నిందింపక విశ్వామిత్రుని దూరక భగవంతుడా యికను నెట్టి కష్టములైన బెట్టుము. సత్యమును మాత్రము తప్పింపకుమని వేడుచుండెను. పిమ్మట బ్రాహ్మణుడు తనశ్రమకై పారితోషిక మేమైన నిమ్మని యడుగగ హరిశ్చంద్రుడు తన్నే అమ్ముకొనుటకు గోరి సేవకుడు కావలయునా యని వీధులలో కూతవేయుచు ధనికులను లక్షించుచు పోయెను. కాని రాజగు యీతని నెవరును కొనగోరలేదు. ఇది తెలిసి విశ్వామిత్రుడా యముని బంపగా నతడు శ్మశానాధిపుడగు వీరబాహుడను నామముతో వచ్చి హరిశ్చంద్రుని సేవకునిగా కొనుటకై కోరి రాజు కోరిన ధనమిచ్చి యాతని తన వశము చేసికొనెను. హరిశ్చంద్రుడు వీరబాహుడిచ్చిన ధనమును బ్రాహ్మ ణున కిచ్చి పంపి వీరబాహునియొద్ద సకలకార్యముల సేయుటకు సమ్మతించి, కాలని శవములను సరిగా త్రిప్పుచు వాని గడ్డలను దీయుచు కాటిమాడ వసూలు చేయుచు యితరకాలములలో వీరబాహుని భార్యకు పరిచర్యలు సేయుచు కాలము గడుపుచుం డెను. హరిశ్చంద్రుడు సల్పునట్టి యీ కార్యమును తాము చేయజాలమని బ్రహ్మాదు లనిరి. (అనగా నిట్టిస్థితి ప్రాప్తించినపుడు సహా సత్యమును పాటింపజాలమని భావము) లోహితాస్యుడు సమిధలు తెచ్చుటకై కాలకౌశికునిచే పంపబడి యూరిబాలురతోడ వన మునకుపోవుట దెలిసి విశ్వామిత్రుడు సుబ్రహ్మణ్యుని బంపగా నతడు సర్పమై వచ్చి బాలు నగరిచెను. ఇతరబాలురు భయపడి పరుగులెత్తుచుపోయి చంద్రమతి కీసంగతి దెలుప నామె దైవమా కష్టము లిక చాలునే యని దుఃఖించి వాని దహనసంస్కారమునకై పోవుటకు యజమానుని యాజ్ఞ కోరగా నాతడు భార్యననుగుమని యానతిచ్చెను. చంద్రమతి యజమానురాలి కీసంగతి దెలిపి ఆమెచెప్పిన కార్యము లన్నియు చేసి యేడ్చుచు అడవికి పోయి వస్త్రాంధకారములందు వెదకి కాలికి దగిలిన తన బాలునెత్తి యొడిలోనుంచుకొని యనేకవిధముల దుఃఖించి మరల యజమానులకై భీతిజెంది భగవం తుని నాయంధకారమున దలచి శ్మశానమునకేగి దహనముచేయ నారంభించెను. అచట

కావలియుండు హరిశ్చంద్రుడు సేవకునితోడ వచ్చి నీవీయర్ధరాత్రమున శ్మశానమున దహనము చేయుట తగదని చంద్రమతితో చెప్పి అగ్నిని కాలితోతన్ని నీరుపోయించి కాటిమాడ తెమ్మనెను. చంద్రమతి యపుడు తాను శిబిచక్రవర్తి పుత్రికనై రాజభార్యనై అన్నికష్టములు పడి పుత్రుని గోల్పోయి వాని గాల్చుటకులేక యల్లాడుట ఆవిశ్వామిత్రుని కింకను తృప్తికాలేదా యని దుఃఖించెను. రాజు ఆమె తనభార్యయని యెరిగియు సత్యమును పాటించి శవమును కాల్చగాదని చెప్పగా, చంద్రమతి తనయజమానులయొద్దకేగి యడిగి వారొక్కకాసైన నీయనందున మరల నామె శ్మశానమున కేగుచుండెను. విశ్వామిత్రప్రేరణచేత దయ్యములు కాశీరాజకుమారుని మెడను నులిమి చంద్రమతి కాలబడవేయగా నామె తనపుత్రుడేయని యెత్తుకొని పోవుచుండెను. రాజభటులు ఆమెయే ఆకార్యమొనర్చెనని యెంచి ఆమెను కట్టి కొట్టి కాశీరాజుముందు నిలిపిరి. ఆమె యానేరమొనగనని చెప్పినను ప్రత్యక్షమునుబట్టి రాజామె శిరచ్ఛేదము చేయుట కాజ్ఞాపించెను. వీరబాహుడీసంగతి హరిశ్చంద్రునికి తెలుప నతడు స్వామియాజ్ఞ చెల్లింప సిద్ధుడై యుండెను. ఆసమయమున విశ్వామిత్రుడేతెంచి యట్టియన్యాయము పాపము సేయఁజనదనియు ఒక్కయసత్యము బలికిన కష్టము తొలగుననియు నుపదేశింప రాజు అన్నికష్టము లనుభవించి యీరాయెననియు నిక నెటు వచ్చిన రానిమ్మనియు సత్యమునకై భార్యను అమ్మినను పేరుతోడ చంపెదను చేసునకాక రానిమ్మనియు చెప్పి, రెండవపర్యాయము ఖడ్గమును వేయగా నది పూలమాలయై పడెను. రాజందుకు చింతించి కత్తికి పదునుబెట్టి యీపర్యాయము మెటులైన సంహారము కావలయునని వేయపోగా మోసమగునని యెంచి సపరివారముగ త్రిమూర్తులు ముక్కోటిదేవతలు వారి స్త్రీలతోడ వచ్చిరి. అటుల వచ్చి నీవాచరించిన వ్రతము మాకలవికానిదని రాజును ప్రశంసించిరి. త్రిమూర్తులు వసిష్ఠ విశ్వామిత్రులను బిలిచి యితడుకాబట్టి యిట్టికష్టముల కోర్చి వ్రతము నిర్వహించెను. ఇతరు లిటుల చేయజాలరు. ఇకముందెవ్వరి నిటుల అల్లాడ పెట్టకుడు ఇతడు ఉదార ధైర్యవీర్యవంతుడు అనిచెప్పి ఋషులకు స్నేహము కల్పించిరి. త్రిమూర్తుల యాజ్ఞచేత వసిష్ఠ విశ్వామిత్రులు తమతపము ధారపోసి మృతబాలుర బ్రతికించిరి. పిమ్మట త్రిమూర్తులు ముక్కోటిదేవతలు విశ్వామిత్ర వసిష్ఠాదులు కాశీరాజు మొదలగువారు అయోధ్యకుపోయి శుభలగ్నమున, గ్రహణము విడచిన చంద్రునివలెనుండు హరిశ్చంద్రుని సింహాసనమున గూర్చుండబెట్టి ఆశీర్వదించి పట్టాభిషేకము గావించిరి.

## (35) శశిరేఖా పరిణయము, లేక, వత్సలాహరణము.

బృహదశ్వుడూ ధర్మరాజుకు నలచరిత్రము హరిశ్చంద్ర చరిత్రము చెప్పి ధర్మపుత్రా పరమసాధ్వి ద్రౌపది ప్రక్కన నున్నది. ఒకసారి జూచిన సకలదుఃఖ పరిహార మగును. తమ్ములును నున్నారు. నల హరిశ్చంద్రులు ఏకాకులుగ అల్లాడిరి. నలునికి హరిశ్చంద్రునికి కష్టమురాగా భగవద్గీత 18 అధ్యా 61 శ్లో మనసుననున్న స్వామిని తలచిరి. ఆస్వామి కాపాడెను. స్వామి వారమునకు రెండుపర్యాయములు వచ్చి మీ యొక్క యోగక్షేమములను విచారించుచుండును. మీకేమి తక్కువ యనెను. బృహదశ్వుడు చెప్పినటుల ఆస్వామియే మీ యోగక్షేమములను వహించెను. వహించి యేమిచేసెననగా, వత్సల లేక శశిరేఖ యనునామె బలరామచక్రవర్తి కూతురు సుభద్ర కృష్ణుని చెలియలు. సుభద్రకు అభిమన్యుడు పుట్టెను. సుభద్ర అర్జునుని భార్య. అభిమన్యుడు శుక్లపక్షచంద్రునియటుల వృద్ధిపొందుచు వచ్చెను. దేవకి వసుదేవులకు చూడవలయునని తోచి సుభద్రను ద్వారకకు పిలుచుకొని పోయిరి. సుభద్ర బిడ్డనెత్తుకొని తల్లిగారింటికి పోయెను. కృష్ణమూర్తికి చెలియలిమీద పరమప్రీతి. ఆమెతో మాటలాడవలయునని ఆశ. తీరికయుండదు. 16108మిది భార్య లగుటచేత సదా మట్టియుందురు. బిడ్డ అత్తగారింటినుండి వచ్చినయెడల సుఖదుఃఖములు చెప్పుకొనును. అడు బిడ్డకు యేమి యిచ్చునో యని వానిభార్య కనిపెట్టియుండును. స్వామిభార్యలు అటు లుండిరి. స్వామి సాయంసమ యమున బయలుదేరి సుభద్రా నేను బండిలో పూదోటకు పోయెదను. నీవును మరియొక బండిలో బిడ్డను పిలుచుకొని రమ్మ అని చెప్పెను. వత్సలకు స్వామిమీద మిగుల ప్రీతి. సర్వేశ్వరుడు. పినతండ్రి. సర్వదా లాలించువాడు కావున ఆబిడ్డకు యీయనమీద ప్రీతి. స్వామి ఆబిడ్డను పిలుచుకొని పోయెను. సుభద్రయు పోయెను. వారు పూదోటలో ఆసనములలో గూర్చుండిరి. దివ్యవనము. వీరు బిడ్డలను విడిచిపెట్టి మాటలాడుచుండిరి. ఈబిడ్డలు ఆడుచుండిరి. సమీపించి కౌగిలించుకొనుచు తాకుచు ముద్దుపెట్టుకొనుచు ఆటలాడుచుండిరి. సుభద్రా నీకోడలిని చూచితివా యని స్వామి అనెను. ఇదేమి మాట. నాపెండ్లిలి జరిగినపుడును నాథగతః సన్యాసమిచ్చి యేమియేమియో చేసి పెండ్లి చేసితివి. పెద్దన్నకు తృప్తిలేక చేసితివి. దుర్యోధనుని బిడ్డ లక్ష్మణునికి వత్సలను యీయవలయునని పెద్దన్న తలచియున్నాడు. ఇదేమిమాట. నాకోడలుకాదు నేను చూడను అని సుభద్ర అనెను. ఏమి! నేనెవరు. సత్యకాముడు సత్యసంకల్పుడు అని వేదములలో చెప్పుదురే. అట్టివాడను కదా. నేనుచెప్పిన తప్పునా యని కృష్ణు డనెను. ఆమాట మాత్రము జ్ఞాపకముంచుమని సుభద్ర అనెను. తప్పిపోవునా యని స్వామి అనెను. అను గ్రహము. జ్ఞాపకముంచుమని కొంతప్రొద్దుండ యింటికి పోయిరి. సుభద్ర కొంతకాలము పుట్టినింట నుండి ఊరికి పోయెను. అటు పిమ్మట జ్యోతి మేర్పడెను. పాండవులు

వనమునకు పోయిరి. హరిద్వారక్షేత్రమున విదురు డుండెను. ఆయన యింట అభిమన్యుని ఉంచుకొని సుభద్ర యుండెను. సుభద్రను స్వామి ద్వారకకు పిలుచుకొని పోయెనని యిదివరలో తెలుపబడెను. ఇపుడు హరిద్వారములో విదురునింట నుండెనని చెప్పబడెను. ఏది నిజము అనగా రెండును నిజమేను. స్వామికి సుభద్రమీగద మిగుల ప్రీతి. చెల్లెలని కాదు. అర్జునిభార్య యని. బలరామునికి యీమెను చూచిన సరిపడదు. ఈమెను దుర్యోధనుని కీయ దలచెను. తనరేర్పాటు జరుగ లేదని. అందునుబట్టి స్వామి ఆమెను విదురునింట నుంచెను. తల్లిగారింట కొంతమర్యాద తక్కువగ నుండెనేని మరి యొక స్థలమున నుండవలయునని స్వామి యిటుల చేసిరి.

పాండవులు పోగా దుర్యోధన చక్రవర్తి రాజ్యపాలనను చేయుచుండెను. దుర్యోధనుడు ఒకదినము సింహాసనమునగూర్చుండి పాండవులు యిక ఐదారు సంవత్సరములలో వత్తురు. వీడు (కృష్ణుడు) వారితో చేరునే వీడు చేరకున్న వారిని ఒక తృణముగ నైనను భావింపనే అని ఆహారములేక చింతించుచుండెను. ధృతరాష్ట్రుడును గాంధారియును సమాధానము చెప్పిరి. వినలేదు. వానికి తగిన మామ ఉన్నాడు కదా. శకుని వచ్చెను. దుర్యోధనుడు వాని ఆసనమున గూర్చుండ బెట్టెను. దుర్యోధనుడు— మామా నాకేమియు తోచకున్నది. పాండవులు వత్తురు. శ—వచ్చిననేమి. దు—వీడొకడున్నాడు వారితో చేరునే. మామా కొంచెము యోచింపవలయును, నిరపాయమైన యొక మంచియుపాయమును చెప్పవలయును. పాండవులు అచ్చటనే చావవలయుననియు రాకూడదనియు కోరలేను. పాండవులు రావలయును. అన్నమునకులేక అల్లాడవలయును. నేను చక్రవర్తిగ నుండవలయును. వారు నన్ను చూచి అల్లాడవలయును. శకుని— అటులే యగును. దు— మామా మరియొకటి. వీడుపోయి అచ్చట చేరునే. వీనికి అచ్చటి సంబంధము లేకుండ చేయవలయును. శ—(పరమపాపి యగుటచేత ఆదెటుల జరుగునసక) దుర్యోధనా కృష్ణుడు అచట చేరిన వారు వృద్ధికి వత్తురు. లేకున్న మంచిదికదా. అటుల ఉపాయము చేసితిని. దు— ఏమి మామా. శ— వినది. కృష్ణుడు వచ్చిచేరనని ప్రచురింపవచ్చును. దు— (తనలోతాను సంతోషించెను.) శ— దుర్యోధనా. నే నుండునపుడు నీ కేమిరా కొరతయుండును. ఇంతకంటె నెంత పెద్ద కార్యములు చేయలేదు. కృష్ణుడు వారిని విడిచి వచ్చునది యొక కార్యమా. కృష్ణునికి మంచికాలము కలిగెను. దు— ఏమి మామా. శ— పాండవులు నాప్రాణములని నాతో నే చెప్పెనే. దు— సంగతి యేమి. చెప్పినయెడల నిది సాధ్యము ఇది అసాధ్యము అని యోచించుకొనెదను. శ— వేరొకటియును లేదు. మనము అధికముగ ప్రయాసపడవలసిన పనిలేదు. ప్రాణములే, వారిని విడిచి రాడని తలపపనిలేదు. ఒక యుపాయమున్నది. వత్సలను మన లక్ష్మణునికి తీసికొనినయెడల చక్కపడును. దు— వివాహమైన వాడేల వచ్చును. శ— ఓనీ నీపినతండ్రిని పిలుచుకొని రమ్ము. లేకున్న బాధింతుమన్న పిలుచుకొని

వచ్చెను. దు– సరి వివాహమైనయెడల వెనుక చూచుకొందము. మును సుభద్రను
అటుల చేసెను. ఇపుడును యుక్తిచేయునే. పెండ్లిమాత్రము చేయింపుము. పిమ్మట
కుమారునితో చెప్పి బాధింపు మనెదను. శ– పెండ్లి అగును వాడు భార్యను బాధిం
చునో బాధింపడో దాని యోచించుకొమ్ము. దు– మామా వివాహమైనయెడల పుత్రుని
తో చెప్పి సరిపరచెదను. శ– పెండ్లికి ప్రయత్నించెదను. దు– మామా పెండ్లికై యేమిచేయ
మన్నను చేసెదను అని యిటుల దుర్యోధనుడు చెప్పగా శకుని సకల రాజవైభవములతో
ద్వారకకు వచ్చి చేరెను. బలరాముడు మర్యాదచేసి యేమి మామా అనెను. శ– ధనికు
డైనను దరిద్రుడైనను కష్టమే. బ– ఏమి మామా. శ– దరిద్రునికి పెండ్లికాదు. దుర్యో
ధనునికి ఏకఛత్రాధిపత్యమా. పాండవులు పరదేశులైరి కదా. తెల్లవారిన నెందరు అడు
గుదురు. ఎన్ని బాధలు. బ– మామా యేమిచేసితిరి. శ– అర్ధరాజ్యముతోడ కన్యనిచ్చెద
మనెదరు. మనకుండు రాజ్యమునే చూచుకొనుటకు లేదు. అందముండిన చాలునని తలచి
కన్యల పటముల పంపుడని కోరితిమి. బ– మంచియోచన మామా. శ– అందునను
కష్టము కలిగెను. వారువారు ఊరిలోనుండు మంచిపిల్లను వ్రాసి పంపుదురు. పెండ్లి
వాడు తెలియదుకదా. కొంచెము చీకటిగ నుండునా. పాదాది కేశపర్యంతము ఆభర
ణముల బెట్టుదురుకదా. కాబట్టి ఆమోసమును గ్రహించితిని. యేబదియారు దేశముల
కన్యలను నేను స్వయముగ చూచి పటముల వ్రాయించి తెచ్చితిని. బ– చూపుడు. శ– ఇది
అంగదేశరాజపుత్రి. బ– బాగుగ నున్నదే. శ– వెరివానికా మంచిచెడుగులు తెలియలేదే.
కన్నుజూడుము (శకుని దాని కన్నుజూడుము దీని యెడమకాలు చూడుము. ముఖము
జూడుము. కళలేదు అని చూపెను.) ఇటులచెప్పగా వత్సల అంతఅంద
కత్తెకాను. మధ్యరకముగ నుండును. నేనే ప్రయత్నము చేయవలయునని యుంటి
ని. ఇతడు వచ్చెను. సుభద్రను పెండ్లిచేసి సంబంధము చేయవలయునని యుండగా
కృష్ణుడు తప్పించెను అని తలచి బలరాముడు మామా యేమిచేసితిరి. మనయింటను కన్య
యున్నది ఈయవలయునని ఆశయు నున్నది. ఇంతటి యందకత్తెలనే యిటు లనుచు
న్నావు. మాబిడ్డ అంత యందము కాదు అనెను. ఉండనిమ్ము పిలుచుకొని రమ్మని
శకుని అనెను. రేవతి సమీపమున నుండియే భర్త యేమనునో యని చూచుచుండెను.
బిడ్డను పిలుచుకొని రమ్మని బలరాము డనగా రేవతి వత్సలకు పాదాదికేశపర్యంతము
ఆభరణములు ధరింపచేసి పిలుచుకొని వచ్చెను. అప్పుపెట్టిన తండ్రియును వ్యభిచారిణియైన
తల్లియు మగుపరూపవతియైన భార్యయు అపండితుడైన పుత్రుడును శత్రులు. కావున
సంసారము చేయుటకు యెంత అందముగ నుండవలయును అని శకుని అనగా మామా
సమ్మతమేనా అని బలరాము డనెను. ఇంతమాత్రము చాలును. శుభలేఖ వ్రాయిం
పుము [illegible] తామసింపకుము. శుభస్య శీఘ్రం అని శకుని అనెను. కృష్ణునికి తెలిసిన [illegible]
[illegible] రమ్మనిరి. స్వామి లోపలికట్టులో నున్నా డనుకొనిరి. మనకుతో

న్నున్నాడని రొంరుంగరు. ముహూర్తపత్రికను వ్రాయించుకొని సకల స్తోమములతోడ ఊరికి వచ్చిచేరెను. ఏబదియారు దేశముల కన్యలమాట అబద్ధము. శకునియే యేబదియారు మాయకన్యలను గూర్చుండబెట్టి పటములు వ్రాసి తెచ్చియుండెను. వాడు ఊరుచేరి దుర్యోధనునితో తానుచేసిన మోసములు చెప్పి యీసంగతి కృష్ణునికి తెలియరాదనెను. ఎల్లుండికి వృషభలగ్నము బాగుగ నున్నది. మీబిడ్డను లక్ష్మణునికి యేర్పాటుచేసితి. కరలోపమని దుర్యోధనుడు బలరామునికి వ్రాసెను. బ్రహ్మసృష్టిలో యిటులొకరా జుండునా యని బలరామునికి తోచవలయుననియు, కృష్ణునికి తెలియక పెండిలిచేయవలె యునని తోచవలయు ననియు దుర్యోధనుడు హస్తినాపురమునుండి ద్వారకవరకు రొంచ టచూచినను దీపావళు లుంచెను. నూర్గురి భార్యలును వారి వస్త్రములు ఆభరణములును తదితర స్త్రీలును అష్టాదశవాద్యములును దీపములప్రభయు పగలువంటి ఆభరణముల ప్రకాశమును రాత్రియందు ఆభరణములు దీపములు చేరిన ప్రకాశమును అటుల మధ్య మధ్య వాద్యములును తనకుగల సకల వైభవములతో దుర్యోధనుడు బయలుదేరెను. ఆహా! ఏమిసంబంధి యని తోచుటకు అటుల వెడలెను. అనేక దాసదాసీజనులును రథ గజ తురగ పదాతులును తోడనడిచెను. దుర్యోధనుని కుమారునికి పాదాది కేశపర్యంతము అలంకరించి ఒకరథములో గూర్చుండబెట్టిరి. వానిస్నేహితులు కూడ వచ్చిరి. ఓరీ అది నీకు తగును. నీవు దానికి తగుదువురా యని వారు పరిహాసము చేసిరి. కృష్ణుడు సుభద్రతో వత్సల నీకోడ లనెనే ఈశ్వరుడను నేనున్నా ననెనే ఇపుడు అంతయును తిరిగిపోయెనే ఈసంగతి సుభద్ర విని అల్లాడవలయును అని తలచి దుర్యోధనుడు సుభద్రకు యిటుల జాబు వ్రాసెను. వారిద్వారములో పిదుపుసంట నున్నదే అర్జునునిభార్య దాసి కిమ్మని సేవకునిచేత పంపెను. దుర్యోధనచక్రవర్తి సుభద్రకు తెలుపుట యేమనగా అఖండ భూమండలమునకు తిలకమువలెనుండు వాడను. నీవు నీ పెద్దన్న యిష్టము ప్రకారము నన్ను పెండ్లాడియుండిన యెంతసుఖపడి యుందువు. నాపట్టరాణి భానుమతివలె నుందువుకదా. దానికి దాసానుదాసుడనై యున్నాను కదా. నీకును అటులుండును కదా. కృష్ణుని యిష్టప్రకారము వాని పెండ్లాడి అల్లాడుచున్నావు కదా అని తెలిపెను. భానుమతి వైభవ మెటులున్నదనగా దివ్యమైన వనములో యాగదినుండి అగదికి స్నానార్థము పోవునపుడు చూచుటకై అనేకదేశ రాణులు వచ్చి వేచియుందురు. సేవకై లంచము లిచ్చి వేచియుండగా అమ్మా అంగదేశరాజుభార్య యని దాసీజనులు అందురు అది అటులా అనును వారునమస్కరింపగా వారి శిరమునందు సూర్యచంద్రుల రొుక్క రత్నముల ప్రకాశమును దాని పాదసరములరత్నముల ప్రకాశమును చేరి పాదములలో ప్రకాశము కలుగును. పాదసరముల ధ్వనియును పాదములలో పక్షినవారు తొ పాడుడనిచెప్పు ధ్వనియును హంసపక్షివలె ధ్వనించి పాటవలె నున్నది. అదటను హంసపక్షులు ఆమె పాదధ్వని విని బ్రహ్మదేవుని వాహనమగు హంసలో భానుమతి

యొక్క పాదధ్వనిని అణచుమని చెప్పుకొనెను. అహంకము బ్రహ్మతో చెప్పెను. అందుకు ఉపాయమేమియును తోచలేదు. చింతాక్రాంతుండెను. కన్నతల్లియగు మహాలక్ష్మి కీసంగతి యెరిగెను. అమ్మా వారు అపరాధము చేయలేదు. వారికి హింసకలిగించక పాద ధ్వనిమాత్రము నిలుపవలయును. నడకయొక్క అందమును తగ్గించవలయును అని బ్రహ్మ చెప్పెను. లక్ష్మీదేవి అటులా యని చెప్పి బాగుగ చూచెను. ఐశ్వర్యము హెచ్చాయెను. అందుచేత బంగారుపల్లకిలో వచ్చుచుండును. అపుడు ధ్వని తగ్గెను. అట్టి దాని పాదములయొద్ద కూర్చుండి సేవచేయుచున్నాను. నీవు నన్ను పెండ్లాడియుండిన నీ పాదసేవ చేయనా. అని తెలిపెను.

తెలుపుట యేమన ఇచట మాకు క్షేమము. మేము యుద్ధమునకు పోవలసినది లేదు. మా ఆజ్ఞాచక్రమునకు బద్ధులై నానాదేశములరాజులు శరణము శరణమని పాదముల బడుదురు. అట్టి మాకు క్షేమము. పాండవులయొక్క నీయొక్క క్షేమమును తెలుపవలయును. అయ్యో పాండవులు యిటులైరే. వారిపాటులను తలచిన మహాసంకటము కలుగుచున్నది. (దుర్యోధనుని మాటలు పైకి ప్రీతిగనుండునటులను లోపల విష తుల్యములుగను నుండెను.) అయ్యో నిండిననభలో ద్రౌపదిని ఆసమయమున దాయాది మత్సరమున దుశ్శాసనుడు యీడ్చుకొనిరాగా ఒకభర్తయైనను కాపాడెనా. ఏవురును ఉండిరే. అయ్యో అపుడది యేమి అల్లాడెను. అది తలచిన సెంతదుఃఖ మగుచున్నది. పోనిమ్ము. ఊరిలోనైన నుండరాదా. ఓడి అడవులకు పోయిరే. కుంతి మిగుల శ్రమపడి పెద్దప్రభువుల రప్పించి కనిన బిడ్డలే (వ్యభిచరించి పుట్టిరని.) కొంతకాలము పాండు రాజు ఉండరాదా. (విధవచేత కాపాడబడిరని.) అయ్యో పాండవులను తలచిననే మనసు కరగును. పోనిమ్ము నిన్ను దలచిన సెటులున్నది. నీయొక్క దురదృష్టముచేత మధ్యముని పెండ్లాడి అల్లాడుచున్నావే నాభార్యవలె కలదు. పిండమునకును లేక పరపిండముతినుచున్నావే. వీడు (అభిమన్యుడు) నాకు పుట్టియుండిన సెటులుండును. తండ్రిలేనిబిడ్డవలె నున్నాడు. నిన్ను నాకు యిచ్చి పెండ్లిచేయవలయునని బలరాముడు అనుకొనగా వాసుదేవుడు అర్జునునికి యిచ్చెను. భార్యాత్వమను నరకమున బడద్రోసెను. కృష్ణుడు మిగుల దుష్టుడు. అటుల నిన్ను చెరిచిన కృష్ణుడు వాని (బలరాముని) కూతురిని నీకోడలు చేయ దలచెను. అది అదృష్టశాలిగావున మాయింటికి యేర్పడెను. వారింటిపడుచు మాయింట అనుభవించరాదా అని కోపమును కొందువయును ఉండెను. ఆకోపమును ఉంచరాదు పరుల వారింట యొకపడుచు పుట్టి నాకుకోడలు పుట్టియుండగా పోనిమ్ము అదినైనను అనుభవించ నిమ్మనుకొంటిని. సుభద్రా అన్న చెప్పెనే యీ పెండ్లి అగుటా యనుకొనెదవా అచట బలరామచక్రవర్తియును యిచట దుర్యోధనచక్రవర్తియును చేరి పెండ్లి యేర్పరుపగా అయనామధేయు డేమిచేయును. కృష్ణుడు నోరుమూసుకొని యుండునా అనుకొనెదవా, వాని లోపలికి పిలిచినక దా. నీకు చేసినదానను వత్సలా